సంపుటి 2, సంచిక 5

సెప్టెంబర్ 1-15, 2021

ఉచిత పంపిణీ కోసం

# న్యూ ఇండియా సమాచార్




## అందరి ప్రయత్నం

### నవ భారత నిర్మాణ సంకల్పం

ప్రతి భారతీయుడూ ప్రజాసేవ ప్రారంభించి ప్రపంచ సంక్షేమానికి కృషి చేయడానికి ప్రోత్సాహం. ఈ కృషి ఉద్యమంగా మారడానికి

"ఇది సరైన సమయం, భారత్ కు విలువైన కాలం!"



# అభివృద్ధి అమృత గాథ

**కోవిడ్ మహమ్మారి నేపథ్యంలో 75వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఎర్రకోటపై త్రివర్ణ పతకాన్ని ఎగరవేశారు. ఇలాగే అభివృద్ధి పథంలో మనం ముందుకు సాగాలని దేశ ప్రజలకు పిలుపునిచ్చారు.**

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకను పూర్తిగా తిలకించాలనుకుంటే ఈ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి..

న్యూ ఇండియా

# సమాచార్

సంపుటి 2, సంచిక 5 సెప్టెంబర్ 1-15, 2021

**సంపాదకుడు**
జైదీప్ భట్నాగర్,
ప్రిన్సిపల్ డైరెక్టర్ జనరల్,
పత్రికా సమాచార కార్యాలయం,
న్యూఢిల్లీ

**కన్సల్టింగ్ ఎడిటర్**
సంతోష్ కుమార్

**టీమ్**
విభోర్ శర్మ
చందన్ కుమార్ చౌదరి
సుమిత్ కుమార్ (ఇంగ్లీష్), అనిల్ పటేల్ (గుజరాతి)
కొటేరు శ్రావణి (తెలుగు), నదీమ్ అహ్మద్ (ఉర్దూ),
సోనిత్ కుమార్ గోస్వామి (అస్సామీ), వినయ పి.
ఎస్ (మలయాళం)

**డిజైనర్ టీమ్**
శ్యామ్ శంకర్ తివారి
రవీంద్ర కుమార్ శర్మ
దివ్యా తల్వార్
అభయ్ గుప్తా

**ప్రచురణ, ముద్రణ**
సత్యేంద్ర ప్రకాష్, ప్రిన్సిపల్ డైరెక్టర్ జనరల్, బిఒసి
బ్యూరో ఆఫ్ ఔట్ రీచ్ & కమ్యూనికేషన్ తరపున

**ముద్రణ**
ఇన్ఫినిటీ అడ్వర్టైజింగ్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్,
ఎఫ్‌బీడీ–వన్ కార్పొరేట్ పార్క్, 10వ ఫ్లోర్,
న్యూఢిల్లీ–ఫరీదాబాద్ బోర్డర్, ఎన్‌హెచ్–1,
ఫరీదాబాద్–121003.

**కమ్యూనికేషన్ చిరునామా, ఈ–మెయిల్ :**
రూమ్ నెంబర్ –278, బ్యూరో ఆఫ్ ఔట్ రీచ్
& కమ్యూనికేషన్, 2వ ఫ్లోర్, సూచనా భవన్,
న్యూఢిల్లీ-110003

response-nis@pib.gov.in

ఆర్ఎన్ఐ దరఖాస్తు నంబర్ : DELTEL/2020/78829


## లోపలి పేజీల్లో

### నవభారత ఆవిర్భావానికి సంకేతం ఈ అమృత కాలం..



**పతాక శీర్షిక** నవ భారత ఆవిర్భావానికి సంకేతంగా ఈ అమృత కాలాన్ని రూపొందించాలని 75వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎర్రకోట బురుజుల పైనుంచి ప్రధాని మోదీ పిలుపునిచ్చారు. పేజీలు 14–27



**స్ఫూర్తిదాయకమైన గురువు** పేజీ 6

**దీన్‌దయాళ్ అంత్యోదయ యోజన : గ్రామీణ భారతంలో నూతన విప్లవం**



ఈ పథక మహిళా లబ్ధిదారులతో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సమావేశం
పేజీలు 10–11


సంక్షిప్త వార్తలు **పేజీలు 4–5**

ఇ–రూపీ : డిజిటల్ చెల్లింపులలో విప్లవాత్మకమైన ముందడుగు **పేజీలు 7-9**

రాష్ట్రపతి కోవింద్ : సవాళ్ళను అధిగమిస్తూ ముందుకు సాగుతున్నాం **పేజీలు 12-13**

గౌరవప్రదమైన ఆహార భద్రతను అందిస్తోన్న అన్నయోజన **పేజీలు 28-30**

కేబినెట్ నిర్ణయాలు : ప్రభుత్వ ప్రాధాన్యతలు - మహిళలకు గౌరవం, విద్య **పేజీ 31**

పోషణ్ పథకం : ప్రజా ఉద్యమంగా పోషకాహార ప్రచారం **పేజీలు 32-34**

అందరితో కలిసి, అందరి వికాసానికీ.. కొత్త కోణం **పేజీ 35**

ప్రధాని మోదీ అధ్యక్షతన యూఎన్ఎస్‌సీ సమావేశం **పేజీలు 36-38**

భారత ప్రేక్షకులతో విడదీయరాని బంధాన్ని ఏర్పరుచుకున్న దూరదర్శన్ **పేజీ 39**

ఆత్మనిర్భర్ భారత్‌తో బ్రాండ్ ఇండియా పటిష్ఠం **పేజీలు 40-41**

నీలి విప్లవం : ఆక్వాకల్చర్‌కు పునరుజ్జీవం **పేజీలు 42-44**

ఎం విశ్వేశ్వరయ్య : కర్ణాటక భగీరథ **పేజీ 45**

కోవిడ్–19పై పోరాటం **పేజీలు 51-52**




**సత్యాగ్రహం**
మన ఆజాదీ కా అమృత్ మహోత్సవాల్లో భాగంగా, ప్రముఖ స్వాతంత్ర్య యోధులు – వినోబా భావే, దాదాభాయ్ నౌరోజి, గోవింద్ వల్లభ్ పంత్, టికె మాధవన్‌ల ప్రత్యేక కథనాలు
**పేజీలు 46-50**

# సంపాదకీయం

సాదర నమస్కారం,

ఉత్తేజకరమైన ఏ ప్రజాస్వామ్యానికి అయిన ప్రజల భాగస్వామ్యమే ఒక ప్రమాణ చిహ్నం. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య అత్యంత శక్తివంతమైన కమ్యూనికేషన్ సాధనం ఇది. ప్రజల భాగస్వామ్యం ద్వారానే భారతీయ, ప్రపంచ సంక్షేమం అనేది కేంద్ర ప్రభుత్వ పాలసీల్లో ఒక ముఖ్యమైన మూలస్తంభంలాగా మారింది. గత ఏడేళ్లలో ఈ మంత్రమే ప్రభుత్వ ప్రణాళికలు, విధానాల రూపకల్పనలో ప్రజల భాగస్వామ్యాన్ని ఒక బలమైన శక్తిగా మార్చింది.

వచ్చే 25 ఏళ్లలో అభివృద్ధి చెందిన దేశంగా మారాలనే ఆకాంక్షను నెరవేర్చుకునేందుకు, భారత్ అభివృద్ధి పథంలో శరవేగంగా ముందుకు వెళ్తోంది. తన 75వ స్వాతంత్ర్యంలో, ఈ లక్ష్యాన్ని చేరుకోవడానికి దేశం వేగంగా సాగుతోంది. వరుసగా ఎనిమిదోసారి ఎర్రకోట బురుజులపై నుంచి ప్రసంగించిన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మాటల్లో 'నవ భారతం' నిర్మించాలనే కర్తవ్యం, కృతనిశ్చయం స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఈ లక్ష్యంతో, ప్రజల భాగస్వామ్యంతో నవ భారతాన్ని రూపొందించేందుకు 'సబ్‌కా సాథ్, సబ్‌కా వికాస్, సబ్‌కా విశ్వాస్' అనే ప్రభుత్వ కార్యక్రమానికి 'సబ్‌కా ప్రయాస్'ను కూడా జోడించారు. ఎర్రకోట బురుజుల పై నుంచి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఉద్ఘాటించిన అభివృద్ధి ప్రణాళికనే ఈ సంచికలో పతాక శీర్షిక.

ఆగస్టు 1న నెలపాటు ఐక్యరాజ్య సమితి భద్రతా మండలి అధ్యక్ష బాధ్యతలను భారత్ స్వీకరించడంతో, ఈ ఏడాది అమృత్ మహోత్సవ్ ప్రత్యేక ప్రాధాన్యత సంతరించుకుంది. ఐక్యరాజ్యసమితి ఈ ఉన్నత స్థాయి సమావేశానికి అధ్యక్ష బాధ్యతలు స్వీకరించిన తొలి భారత ప్రధానిగా నరేంద్ర మోదీ అవతరించారు. ఈ సంచికలో దీనిపై ప్రత్యేక నివేదికను అందజేశాం. రైతులతో, పేద, మధ్యతరగతి ప్రజలతో, మహిళలతో, యువతతో, సమాజంలో అణగారిన వర్గాలతో సంక్షేమ పథకాలపై నేరుగా జరిపిన చర్చలు, అమృత్ మహోత్సవ్‌లో భాగంగా ప్రజలకు ఇప్పటికీ స్ఫూర్తినిస్తోన్న 'సత్యాగ్రహం'పై అందించిన కథనం.. ఈ సంచికలో ప్రధాన ఆకర్షణ. ఉపాధ్యాయుల దినోత్సవం పురస్కరించుకుని ఈ సంచికలో, భారత ప్రముఖ విద్యావేత్త డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్‌పై కథనం అందించాం. సెప్టెంబర్ 15న జరిపే ఇంజనీర్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని మోక్షగుండ విశ్వేశ్వరయ్యకి ప్రత్యేక వ్యాసంతో మేము ఘన నివాళి అర్పిస్తున్నాం.

భారత్ తన అభివృద్ధి పయనంలో సరికొత్త మైలురాయిలను తాకుతుందనడంలో ఎలాంటి సందేహం లేదు. భారత్ 2047లో శతాబ్ది స్వాతంత్ర్య ఉత్సవాలను జరుపుకోనున్న సమయం నాటికి, ప్రతి భారతీయుడు నవ భారత నిర్మాణంలో తమ వంతు పాలుపంచుకుంటూ ఆ కాలాన్ని 'అమృత కాలంగా' తీర్చిదిద్దనున్నారు.

కోవిడ్ నియమావళిని పాటిస్తూ సురక్షితంగా ఉండండి, మీ సలహాలను మాకెప్పుడూ తెలియజేయండి.

2వ అంతస్తు, సూచనా భవన్, న్యూఢిల్లీ –110003

ఈమెయిల్ : response-nis@pib.gov.in

(జైదీప్ భట్నాగర్)

# మెయిల్ బాక్స్




భారత 75వ స్వాతంత్ర్య దినోత్సవానికి హృదయపూర్వక శుభాకాంక్షలు. ఈ సందర్భంగా, నేను గురుదేవ్ రవీంద్రనాథ్ ఠాగూర్ జీ ప్రసిద్ధ పంక్తులను గుర్తు చేయాలనుకుంటున్నాను: ఎక్కడ మనసు నిర్భయంగా ఉంటుందో, ఎక్కడ మనుషులు తలెత్తి తిరుగుతారో... ఆ స్వేచ్ఛాస్వర్గానికి, తండ్రీ, నా దేశాన్నిమేల్కొలుపు.

**జె.కె మిట్టల్**

**Jkumarmittal@outlook.com**

న్యూ ఇండియా సమాచార్ మంచి సమాచారయుక్తమైన పత్రిక. ఈ పత్రికను పంచాయతీ స్థాయి లైబ్రరీలలో కూడా తప్పనిసరిగా అందుబాటులో ఉంచాలి. నేను ఈ పత్రికను సబ్స్క్రయిబ్ చేసుకోవాలనుకుంటున్నాను. పోస్టు ద్వారా ఈ పత్రికను నాకు పంపగలరా? ఈ వంతు సహకారాన్ని నేను కోరుతున్నాను.

**dashprafullakumar5@gmail.com**

భారత 75వ స్వాతంత్ర్య దినోత్సవానికి నేను శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. న్యూ ఇండియా సమాచార్ ప్రత్యేక సంచికను నేను పొందడం చాలా సంతోషంగా ఉంది. ఈ పత్రికలోని సమాచారం, నాణ్యత నన్నెంతో ఆకట్టుకున్నాయి.

**kuruganti@hotmail.com**

ఏదేనీ పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థులకు ఈ పత్రిక ఉపయోగకరంగా ఉంటోంది. ఇది ఎంతో ఆకట్టుకునే పత్రిక. మేథో సంపత్తిని పెంచడంలో ఇది చాలా సాయంగా ఉంటోంది. ఇది ఎంతో పారదర్శకరమైన పత్రిక.

**vinitjain19.731@gmail.com**

నేను పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్నాను. న్యూ సమాచార్ మొదటి సంచిక నుండి నేను క్రమం తప్పకుండా అనుసరిస్తున్నాను. ఇందులోని ప్రతి అంశం ఎంతో ఆసక్తికరంగా ఉంటోంది. ఈ పత్రిక డిజిటల్ రూపంలో, మాతృభాషలో లభిస్తుండడం నాలాగే పోటీపరీక్షలకు సిద్ధమయ్యే ఎంతోమంది అభ్యర్థులకు ఉపయోగకరం. క్రమం తప్పకుండా ఎల్లప్పుడూ ఈ సంచికను విడుదల చేయాలని ఆశిస్తున్నాను.

**bramhasagar2@gmail.com**

## మీ సలహాలను పంపించే

**కమ్యూనికేషన్ చిరునామా,**

**ఈ-మెయిల్:**

రూమ్ నెం-278, బ్యూరో ఆఫ్ అవుట్‌రీచ్ అండ్ కమ్యూనికేషన్,
రెండవ ఫ్లోర్, సూచనా భవన్,
న్యూఢిల్లీ – 110003

**response-nis@pib.gov.in**

# ఏడేళ్లలో నాలుగింతలకు పైగా పెరిగిన భారత రక్షణ ఉత్పత్తుల ఎగుమతులు

భారత్ ఒకానొక సమయంలో తన రక్షణ అవసరాల కోసం విదేశాలపై ఆధారపడేది. కానీ ప్రస్తుతం రక్షణ రంగంలో స్వావలంబనను, దేశీకరణను కేంద్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తుండటంతో, రక్షణ ఉత్పత్తుల ఎగుమతులు పెరిగాయి. గత ఏడేళ్లలో భారత రక్షణ ఉత్పత్తుల ఎగుమతులు రూ.38,500 కోట్లను అధిగమించాయి. పార్లమెంటు వర్షాకాల సమావేశాలలో భాగంగా లోక్‌సభలో సమర్పించిన సమాచారం ప్రకారం, 2014-15లో రూ.1,940 కోట్లుగా ఉన్న భారత రక్షణ ఉత్పత్తుల ఎగుమతులు, 2020-21లో రూ.8,434 కోట్లకు పైగా పెరిగాయి. క్రమంగా పెరుగుతోన్న ఎగుమతులతో ఈ విలువ గత ఏడేళ్లలో రూ.38,500 కోట్లను అధిగమించింది. రక్షణ ఎగుమతులలో ముఖ్యంగా మిలటరీ హార్డ్‌వేర్, సిస్టమ్స్ ఉన్నాయి. ఈ ఏడేళ్లలో ఎక్కువగా ఎగుమతి చేసిన ఉత్పత్తులలో, సాయుధ దళాల భద్రతా వాహనాలు, ఆయుధాల గుర్తింపు రాడార్లు, తేలికపాటి టార్పెడోలు, తీరప్రాంత రాడార్ వ్యవస్థలు, అలారం మానిటరింగ్, కంట్రోల్ నైట్ విజన్ మోనోక్యులర్స్, అగ్నిమాపక వ్యవస్థలు, టియర్ గ్యాస్ లాంచర్లు వంటివి ఉన్నాయి. ప్రస్తుతం భారత్ ప్రపంచంలోని 75 దేశాలకు తన రక్షణ ఉత్పత్తులను ఎగుమతి చేస్తోంది.




# ట్విట్టర్ లో అత్యధిక సంఖ్యలో ప్రజలు అనుసరించే నేతగా ప్రధాని మోదీ




మైక్రో-బ్లాగింగ్ సైట్ ట్విట్టర్ లో ప్రపంచంలో అత్యంత ఎక్కువమంది అనుసరించే క్రియాశీలకమైన రాజకీయ నేతగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నిలిచారు. ప్రధాన మంత్రి మోదీ ట్విట్టర్ అకౌంట్ 7 కోట్ల ఫాలోవర్స్ మైలురాయిని అధిగమించింది. ఈ ఘనతతో, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మాజీ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను అధిగమించి, ట్విట్టర్ లో అత్యంత ఎక్కువమంది అనుసరించే క్రియాశీలకమైన రాజకీయ నేతల జాబితాలో అగ్రస్థానంలో నిలిచారు. పీఎం మోదీ గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో అంటే 2009లో ఈ మైక్రో బ్లాగింగ్ సైట్ ట్విట్టర్ లో అకౌంట్ తెరిచారు. ఆయన ట్విట్టర్ లో చేరిన ఏడాది వ్యవధిలోనే, మోదీని అనుసరించే వారి సంఖ్య లక్షల మార్కును దాటింది. జూలై 2020లో, పీఎం మోదీని అనుసరించే వారి సంఖ్య 6 కోట్లకు చేరుకుంది. ఏడాది తర్వాత అంటే ఈ జూలై 2021లో మోదీని అనుసరించే వారి సంఖ్య మరో కోటికి పైగా పెరిగారు. దీంతో మొత్తంగా 7 కోట్లకు పైగా ఫాలోవర్స్ ను మోదీ తన సొంతం చేసుకున్నారు.

## 19,300 అడుగుల ఎత్తులో ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన రహదారి నిర్మించి చరిత్ర సృష్టించిన బి.ఆర్.ఒ

తూర్పు లద్దాఖ్‌లో ఉమ్లింగాల పాస్‌కి సమీపంలో 19,300 అడుగులకు పైగా ఎత్తులో రహదారిని నిర్మించి సరిహద్దు రహదారుల సంస్థ(బి.ఆర్.ఒ) సరికొత్త ప్రపంచ రికార్డును సాధించింది.ఉమ్లింగాల పాస్ ద్వారా వెళ్లే ఈ 52 కి.మీ పొడవైన రహదారి.. బొలివియాలోని ఎత్తయిన రహదారి రికార్డును అధిగమించింది. అగ్నిపర్వతం ఉతురుంకును ఆ దేశంతో అనుసంధానిస్తూ 18,935 అడుగుల ఎత్తులో బొలివియా ఒక రహదారిని నిర్మించింది. తూర్పు లద్దాఖ్‌లోని ఈ రహదారి నిర్మాణంతో, ఈ ప్రాంతానికి చెందిన చుమార్ సెక్టార్లో ఉన్న ముఖ్యమైన పట్టణాలను ఇది అనుసంధానిస్తోంది. శీతాకాల కాలంలో, ఇక్కడ ఉష్ణోగ్రతలు మైనస్ 40 డిగ్రీలకు పడిపోతాయి. ఈ ఎత్తులో ఆక్సీజన్ స్థాయి కూడా సాధారణ ఎత్తులతో పోలిస్తే 50 శాతమే ఉంటుంది. ఎవరెస్టు పర్వతం బేస్ క్యాంపుల కంటే ఎత్తులో ఈ రహదారిని నిర్మించారు. టిబెట్‌లో ఈశాన్య బేసు 16,900 ఎత్తులో ఉంటుంది. అదేవిధంగా నేపాల్‌లోని దక్షిణ బేస్ క్యాంపు 17,598 ఎత్తులో ఉంది. మౌంట్ ఎవరెస్టు శిఖరం యొక్క ఎత్తు 29,000 అడుగుల కంటే కాస్త ఎక్కువగా ఉంటుంది. సియాచిన్ గ్లేసియర్ కంటే కాస్త ఎక్కువ ఎత్తులోనే ఈ రహదారిని నిర్మించారు. సియాచిన్ గ్లేసియర్ ఎత్తు 17,700 అడుగులుగా ఉంది.

## ఆగస్టు 14న విభజన ఘోరాల స్మారక దినం

75 ఏళ్ల తర్వాత, స్వతంత్ర భారత చరిత్రలో మొట్టమొదటిసారి, దేశ విభజన సమయంలో బాధితులైన వారి గాయాలను మాన్పేందుకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చర్యలు తీసుకున్నారు. విభజన సమయంలో ఘోరాలను తలుచుకుంటూ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ విభజన సమయంలో ప్రజలు పడిన వేదనను గుర్తు చేసుకున్నారు. "దేశ విభజన సమయంలో పడ్డ వేదనను ఎప్పటికీ మర్చిపోలేం. విద్వేషం, హింస కారణంగా లక్షలాది మంది మన సోదరీ, సోదరీమణులు నిర్వాసితులై, ప్రాణాలు కోల్పోయారు. వీరి త్యాగాలను, పోరాటాలను గుర్తు చేసుకుంటూ, ఆగస్టు 14న 'విభజన ఘోరాల స్మారక దినోత్సవం' జరపాలని నిర్ణయించాం'' అన్నారు. ఈ రోజు పక్షపాత ధోరణిని, ద్వేషాలను, దుర్మార్గాలను అరికట్టేలా మనల్ని ప్రేరేపించడమే కాకుండా, మనలో ఐక్యతా భావాన్ని, సామాజిక సామరస్యాన్ని, సున్నితత్వాన్ని బలపరుస్తుంది" అని అన్నారు. 75 ఏళ్ల క్రితం విభజన సమయంలో 20 లక్షల మంది ప్రజలు ప్రాణాలు కోల్పోగా, అంతే సంఖ్యలో ప్రజలు నిర్వాసితులైనట్టు అంచనా.

## ఇంఫాల్ - షిల్లాంగ్ మధ్యలో విమాన సేవలు



దేశంలో విమాన ప్రయాణాన్ని సులభతరం చేయాలనే లక్ష్యంతో ఉడాన్ పథకం మరో సౌకర్యాన్ని తీసుకొచ్చింది. ఈ పథకం కింద, మణిపూర్ రాజధాని ఇంఫాల్‌కి, మేఘాలయ రాజధాని షిల్లాంగ్‌కి మధ్యలో తొలిసారి ప్రత్యక్ష విమాన సేవలను ప్రారంభించింది. ఇప్పటివరకు ఈ మార్గాల మధ్యలో ప్రత్యక్షంగా ఎలాంటి రవాణా సేవలు అందుబాటులో లేవు, ఇంఫాల్ నుంచి షిల్లాంగ్‌కి చేరుకోవడానికి ప్రజలు రోడ్డు మార్గంలో 12 గంటల పాటు ప్రయాణించాల్సిందే, లేదంటే గౌహతి విమానాశ్రయానికి విమానంలో వెళ్లిన తర్వాత అక్కడి నుంచి కేవలం బస్సు సర్వీసు మాత్రమే అందుబాటులో ఉంటుంది. ఈ మార్గం మధ్యలో వారంలో నాలుగు విమానాలను నడుపుతారు. ఇప్పటి వరకు ఉడాన్ పథకం కింద 361 మార్గాలు, 59 విమానాశ్రయాలు( 5 హెలిపోర్టులు, 2 నీటి ఏరోడ్రోమ్స్ కలుపుకుని) ప్రారంభమయ్యాయి. దేశంలో ఉన్న అన్ని రాష్ట్రాల, కేంద్ర పాలిత ప్రాంతాల మధ్యలో ప్రాంతీయ అనుసంధానాన్ని పెంచడం కోసం 500కి.మీల వరకు విమాన ప్రయాణాన్ని కేవలం రూ.2500 ఛార్జీకే ప్రభుత్వం ఉడాన్ పథకం కింద అందిస్తోంది.

## భారత్‌లో 14 పులుల సంరక్షణ కేంద్రాల పరిరక్షణకు ప్రపంచ గుర్తింపు



దేశంలోని 51 పులుల సంరక్షణ కేంద్రాలలో, 14 సంరక్షణ కేంద్రాలకు సీఏటీ(కన్జర్వేషన్ అస్యూర్డ్ టైగర్ స్టాండర్డ్) గుర్తింపు లభించింది. పులుల సంరక్షణకు గాను ఇచ్చే ప్రపంచ స్థాయి ధృవీకరణ ఇది. పులుల మెరుగైన సంరక్షణ కోసం చేపట్టే అత్యున్నత ప్రమాణాలు, ఉత్తమమైన పద్ధతుల ఆధారంగా ఈ ధృవీకరణను ఇస్తారు. భారత్‌లో ఈ ధృవీకరణ పొందిన పులుల సంరక్షణ కేంద్రాలలో, మానస్, కాజీరంగా, ఒరాంగ్(అస్సాం) ; సుందర్బన్స్(బెంగాల్); పన్నా, కన్హా, సత్పుర, పెంచ్(మధ్యప్రదేశ్) ; వాల్మీకి(బిహార్) ; దుద్వా(ఉత్తరప్రదేశ్) ; అన్నామలై, ముదుమలై(తమిళనాడు), పరంబికులం(కేరళ), బందిపూర్( కర్నాటక) ఉన్నాయి. దేశంలో ఉన్న అన్ని 51 పులుల సంరక్షణ కేంద్రాలకు సీఏటీ ధృవీకరణ పొందేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నట్టు కేంద్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి భూపేంద్ర యాదవ్ తెలిపారు. ■

# స్ఫూర్తిదాయకమైన గురువు

**ఆదర్శవంతమైన రాజనీతిజ్ఞుడు, ముందు చూపు గల దౌత్యవేత్త, తాత్వికుడు, మానవతా వాది అయిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ తన ఆచరణాత్మక దృక్పథం, అంకిత భావంతో విదేశాల్లో భారతదేశం ప్రతిష్ఠను పెంచారు. బహుముఖీన వ్యక్తిత్వం గల వాడైనప్పటికీ ఆయన ఒక ఉపాధ్యాయుడుగానే గుర్తింపు పొందారు. ఆచార్యదేవో భవ - ఉపాధ్యాయుడు భగవంతునితో సమానం - అని మన ప్రాచీన గ్రంథాలు బోధిస్తున్నాయి. సెప్టెంబర్ 5వ తేదీన డాక్టర్ రాధాకృష్ణన్ జన్మదినోత్సవాన్ని ఉపాధ్యాయ దినోత్సవంగా పాటించడమే ఆయన ఉన్నత వ్యక్తిత్వానికి, దేశం పట్ల ఆయన అంకిత భావానికి నిదర్శనం.**

డాక్టర్ రాధాకృష్ణన్ ఎప్పుడూ ఒకటి చెబుతుండేవారు – "విద్యార్థుల మనస్సుల్లోకి వాస్తవాలను బలవంతంగా ఎక్కించేవారు ఉపాధ్యాయులు కారు, భవిష్యత్తులో వచ్చే సవాళ్లను ఎదుర్కొనేలా విద్యార్థులను తీర్చిదిద్దేవారు నిజమైన గురువులు" అని ఈ సిద్ధాంతాన్ని ఆయన తన జీవితాంతం పాటించారు. 34 ఏళ్ల తర్వాత ఆవిష్కరించిన నూతన జాతీయ విద్యా విధానంతో భారత్ ఇవాళ తన భవిష్యత్ పయనానికి సిద్ధమవుతోన్న తరుణంలో డాక్టర్ రాధాకృష్ణన్ చెప్పిన ఈ మాటలు ఈ సందర్భానికి మరింతగా అన్వయిస్తాయి. 1962లో, రాధాకృష్ణన్ భారత రాష్ట్రపతిగా ఉన్న సమయంలో ఆయన స్నేహితులు, విద్యార్థులు ఆయన 74వ పుట్టిన రోజు వేడుకను నిర్వహిస్తామని అడిగారు. దానికి ఆయన సమాధానంగా, ''నా పుట్టిన రోజును చేయడానికి బదులుగా, సెప్టెంబర్ 5ను ఉపాధ్యాయ దినోత్సవంగా జరిపితే నేను చాలా గర్వంగా భావిస్తాను" అని అన్నారు. ఆ ఏడాది నుంచి ప్రతేడాది సెప్టెంబర్ 5ను ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకుంటున్నాం.

తమిళనాడులోని తిరుత్తణి గ్రామంలో బ్రాహ్మణ కుటుంబంలో 1888 సెప్టెంబర్ 5న జన్మించిన రాధాకృష్ణన్ క్రిష్టియన్ మిషనరీ పాఠశాలలో చదువుకున్నారు. తన బంధువులలో ఒకరు ఇచ్చిన తత్త్వశాస్త్రం పుస్తకాన్ని చదివిన తర్వాత, రాధాకృష్ణన్‌కు ఆ సబ్జెక్ట్‌ను చదవాలనే ఆసక్తి కలిగింది. మద్రాసు కాలేజీలో, ప్రొఫెసర్ ఆల్ఫ్రెడ్ జార్జ్ హాగ్ రాధాకృష్ణన్‌కు పాశ్చాత్య తత్త్వశాస్త్రాన్ని పరిచయం చేశారు. 1909లో ఆయనకు 20 ఏళ్ల వయసున్నప్పుడు మద్రాసు విశ్వవిద్యాలయంలో, తత్త్వశాస్త్రం విభాగంలో ఉద్యోగం వచ్చింది. ఉపాధ్యాయుడిగా తొలి ఉద్యోగం ఇదే. 1929లో ఆయన ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయానికి చెందిన హారిస్ మాంచెస్టర్ కాలేజీకి ప్రధానోపాధ్యాయుడిగా వెళ్లారు. 1931లో భారత్‌కు తిరిగి వచ్చిన ఆయన, ఆంధ్ర విశ్వవిద్యాలయం ఉప కులపతిగా పనిచేశారు. 1936లో మరోసారి ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయానికి పాఠాలు చెప్పేందుకు వెళ్లారు. ఆ సమయంలో సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థులలో ఇందిరా గాంధీ కూడా ఒకరు. 1926 ఏడాదిలో, స్వామి వివేకానంద అమెరికా, యూరప్‌లు వచ్చి 33 ఏళ్లు అయిన సందర్భంగా, హార్వర్డ్ యూనివర్సిటీలో ఇంటర్నేషనల్ కాంగ్రెస్ ఫిలాసఫీని నిర్వహించారు. దానిలో రాధాకృష్ణన్ కూడా పాల్గొన్నారు.

రాధాకృష్ణన్ భారతీయ తత్త్వశాస్త్రాన్ని పాశ్చాత్య దేశాలకు తీసుకెళ్లారు. అక్కడ మన తత్త్వశాస్త్రానికి అనూహ్యమైన ఆదరణ దక్కింది. అక్కడ ఆయన చేసిన ప్రసంగం తదుపరి రోజు వార్తాపత్రికలలో ప్రధాన శీర్షికగా ప్రచురితమైంది. భారత్‌కు చెందిన ఈ తత్త్వవేత్తకు పాశ్చాత్య తత్త్వశాస్త్రంపై ఉన్న పట్టును చూసి చాలా మంది పాశ్చాత్య తత్త్వవేత్తలు ఆశ్చర్యపోయారు. బ్రిటీష్ అకాడమీకి ఎంపికైన తొలి భారతీయ ఫెలో రాధాకృష్ణన్‌నే కావడం విశేషం. 1948లో యునెస్కో ఛైర్మన్‌గా ఎంపికయ్యారు. డాక్టర్ రాధాకృష్ణన్ భారత రాజ్యాంగ పరిషత్‌కు కూడా ఎన్నికయ్యారు. భారత రాయబారిగా 1949లో సోవియట్ యూనియన్‌కు కూడా ఆయన పంపబడ్డారు. 1952లో దేశానికి తొలి ఉప రాష్ట్రపతిగా రాధాకృష్ణన్ పనిచేశారు. ఆ తర్వాత 1962లో డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ తర్వాత భారత రెండో రాష్ట్రపతిగా ఎంపికయ్యారు. ఈ కాలంలోనే భారత్ రెండు యుద్ధాలను ఎదుర్కొనడంతో పాటు, ఇద్దరు ప్రధానులను కోల్పోవడంతో ఆయన పదవీకాలం అత్యంత క్లిష్టంగా సాగింది. రాష్ట్రపతి అయిన తర్వాత, డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ మార్గంలో నడిచిన రాధాకృష్ణన్ స్వచ్ఛందంగా తన జీతాన్ని తగ్గించుకున్నారు. ముందస్తుగా ఎలాంటి అనుమతులు లేకుండా ఎవరైనా తనను వారంలో రెండుసార్లు కలవవచ్చని చెప్పారు. సమాజానికి ఆయన అందించిన ఎనలేని సేవకు గుర్తింపుగా, ఆయనను ఆర్డర్ ఆఫ్ మెరిట్, నైట్ బ్యాచిలర్, టెంపుల్టన్ పురస్కారాల చేత సత్కరించారు. బ్రిటీష్ ప్రభుత్వం చేత నైట్‌హుడ్ అనే గౌరవ ప్రదానమైన బిరుదునూ పొందారు. 1954లో భారత రత్న చేత కూడా సత్కరింపబడ్డారు. ■



**"**

**దేశ నిర్మాణంలో తమ వంతు సహకారం అందించేలా విద్యార్థులను తీర్చిదిద్దేందుకు కృషి చేస్తోన్న ఉపాధ్యాయులకు మేము కృతజ్ఞులం. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా, వారి ఎనలేని కృషికి మేము మా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం. డాక్టర్ ఎస్ రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళి అర్పిస్తున్నాం.**

**– నరేంద్ర మోదీ, ప్రధాన మంత్రి**




# డిజిటల్ చెల్లింపులలో విప్లవాత్మకమైన ముందడుగు

**ఇ–రూపీని ఆవిష్కరించడంతో డిజిటల్ పరిపాలనకు భారత్ సరికొత్త రూపురేఖలు తీసుకొచ్చింది. కట్టుదిట్టమైన, పారదర్శకమైన, విశ్వసనీయమైన ఈ ప్లాట్‌ఫామ్ దేశంలో డిజిటల్ లావాదేవీలను, డిబిటి(డైరెక్టు బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్)ని మరింత సమర్థవంతంగా చేపట్టడంలో కీలక పాత్ర పోషించనుంది. ఎస్ఎంఎస్ లేదా క్యూఆర్ కోడ్ ద్వారా ఇంటర్నెట్ బ్యాంకింగ్ యాక్సస్ లేదా డిజిటల్ చెల్లింపుల యాప్ లేదా కార్డు అవసరం లేకుండానే, ఈ చెల్లింపు విధానం ద్వారా యూజర్లు వోచర్‌ను రిడీమ్ చేసుకోవచ్చు. ఈ వినూత్న కార్యక్రమం భారత్‌ను డిజిటల్‌గా పయనించేందుకు మార్గం సుగుమం చేయనుంది.**

సమాజంలోని ప్రతి వర్గంలో కూడా టెక్నాలజీ ఆధారిత ప్లాట్‌ఫామ్‌లు ప్రజాదరణ పొందుతున్నాయి. డిజిటల్ ఇండియా కార్యక్రమాన్ని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సరికొత్త నగదు రహిత, కాంటాక్ట్‌లెస్ విధానం ఇ–రూపీని ఆగస్టు 2న ఆవిష్కరించారు. ఈ సరికొత్త చెల్లింపు విధానం డిబిటి కంటే సౌకర్యవంతమైనది. డిబిటిలో లబ్ధిదారుల ఖాతాల్లోకి నేరుగా నగదు బదిలీ అవుతుంది. ఆ మొత్తాన్ని లబ్ధిదారులు తమ సొంత అవసరాలకు వాడుకోవచ్చు. కానీ 'ఇ–రూపీ' విధానంలో ప్రభుత్వం లేదా సంస్థ ఏ అవసరం కోసమైతే నగదు మొత్తాన్ని లబ్ధిదారులకు ఇస్తుందో, ఆ ప్రత్యేక అవసరాలకు లేదా కార్యక్రమాలకు మాత్రమే ఈ మొత్తాన్ని వాడుకోవడానికి వీలుంటుంది. ఈ విధానం ద్వారా అవినీతికి తావుండదు. అవినీతికి పెద్ద ఎదురుదెబ్బలాగా ఇది పనిచేస్తుంది.

## భీమ్-యుపిఐ ఆధారిత సరికొత్త ప్లాట్ ఫామ్

ఇది భారత్‌లో అత్యంత ఎక్కువగా విజయవంతమైన చెల్లింపు విధానం భీమ్–యూపీఐ ఆధారితంగా పనిచేస్తుంది. ప్రీపెయిడ్ వోచర్ అయిన ఈ 'ఇ–రూపీ' వ్యవస్థను నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(ఎన్.పి.సి.ఐ), ఆర్థిక సేవల విభాగం, బ్యాంకుల సహకారంతో అభివృద్ధి చేసింది. దీనిని రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా ఆమోదించింది.

> "ఇ—రూపీ వోచర్ కూడా విజయంలో సరికొత్త అధ్యాయాలను లిఖిస్తుందని నేను నమ్ముతున్నాను. మన బ్యాంకులు, ఇతర చెల్లింపు గేట్‌వేలు కూడా దీనిలో ప్రముఖ పాత్ర పోషిస్తాయి. వందలాది మన ప్రైవేట్ ఆసుపత్రులు, కార్పొరేట్లు, పరిశ్రమ, సామాజిక సంస్థలు, ఇతర సంస్థలు కూడా దీనిపై ఆసక్తి చూపుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వాలు పథకాల యొక్క కచ్చితమైన, సంపూర్ణ ప్రయోజనాలను ప్రజలకు అందివ్వడానికి ఇ—రూపీని గరిష్టంగా ఉపయోగించుకోవాలని నేను కోరుతున్నాను. మనందరి అర్థవంతమైన భాగస్వామ్యం ఈ పారదర్శకమైన, విశ్వసనీయమైన ప్లాట్‌ఫామ్‌కు మరింత ప్రోత్సాహాన్ని ఇస్తుంది."
>
> – **నరేంద్ర మోదీ, ప్రధాన మంత్రి**












లబ్ధిదారుల ప్రత్యేక అవసరాల కోసం ఈ 'ఇ-రూపీ'ని జారీ చేస్తారు. ఈ వోచర్‌ను లబ్ధిదారుల మొబైల్ ఫోన్‌కు ఎస్ఎంఎస్, క్యూఆర్ కోడ్ రూపంలో పంపుతారు. ఈ కోడ్ ద్వారా సర్వీసు ప్రొవైడర్ ఖాతాలోకి నేరుగా నిధులు బదిలీ చేసుకోవచ్చు. ప్రభుత్వ సంస్థలు, కార్పొరేట్లు లేదా మరేదైనా సంస్థలు కూడా భాగస్వామ్య బ్యాంకుల సాయంతో 'ఇ-రూపీ' వోచర్లను పొందవచ్చు. లబ్ధిదారులు 'ఇ-రూపీ'ద్వారా సంబంధిత సేవా కేంద్రాల వద్ద తమ చెల్లింపులు చేసుకోవచ్చు. దీని కోసం, సంబంధిత సేవా కేంద్రం వోచర్ రూపంలో ఉన్న క్యూఆర్ కోడ్‌ను లేదా ఎస్ఎంఎస్‌ను స్కాన్ చేస్తుంది. ఆ తర్వాత లబ్ధిదారుల మొబైల్ నెంబర్‌కు ధృవీకరణ కోడ్ వెళ్తుంది. ధృవీకరణ తర్వాత, వెంటనే చెల్లింపు ప్రక్రియ పూర్తవుతుంది.

## పేద ప్రజల అందుబాటులో టెక్నాలజీ

టెక్నాలజీ అంటే దేశంలో ఒక ప్రత్యేక తరగతికి చెందిన వారికి మాత్రమే పరిమితమనే రోజులు ఒకప్పుడు ఉండేవి. పేద ప్రజలకు టెక్నాలజీ అవసరంపై ఎన్నో ప్రశ్నలు ఉత్పన్నమయ్యేవి. కానీ కేంద్ర ప్రభుత్వం టెక్నాలజీని ఒక ఉద్యమంలాగా తీసుకుంది. ఇదే టెక్నాలజీ ఇప్పుడుచిట్టచివరి వ్యక్తి కూడా సాధికారత పొందేలా సాయం చేస్తుంది. 'ఇ-రూపీ' ఆవిష్కరణ సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మాట్లాడుతూ, "ఇవాళ మన దేశం యొక్క విధానం చాలా భిన్నంగా ఉంది. నేడు మనం చూస్తున్నాం టెక్నాలజీ పేద ప్రజలకు, వారి పురోగతికి సాయం పడే పనిముట్టులాగా పనిచేస్తుంది. భారత్‌లో పారదర్శకతను, నిజాయితీని తీసుకురావడంలో టెక్నాలజీ ఎలా సహకరిస్తోందో నేడు ప్రపంచమంతా చూస్తోంది. "అని అన్నారు. జన్ ధన్-ఆధార్-మొబైల్(జె.ఎ.ఎం) ప్రాధాన్యతను ఆయన ప్రత్యేకంగా ప్రస్తావించారు. లాక్‌డౌన్ కాలంలో జె.ఎ.ఎం పేద ప్రజలకు పెద్ద మొత్తంలో సాయంగా నిలిచిందని, డిబిటి ద్వారా లబ్ధిదారుల ఖాతాల్లోకి నేరుగా రూ.17.5 లక్షల కోట్ల నగదును బదిలీ చేసినట్టు చెప్పారు. ''కేంద్ర ప్రభుత్వం డిబిటి ద్వారా 300కి పైగా పథకాల ప్రయోజనాలను ప్రజలకు అందజేస్తోంది. 90 శాతం మంది దేశ ప్రజలు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను పొందుతున్నారు. ''రేషన్, ఎల్పీజీ గ్యాస్,

## ఇ-రూపీ ప్రయోజనాలు




కేవలం ప్రభుత్వమే కాకుండా, ఏదైనా సంస్థ లేదా ఇన్‌స్టిట్యూషన్ ఎవరికైనా వైద్య చికిత్సలో, విద్యా పరంగా లేదా మరేదైనా అవసరం కోసం సాయం చేయాలనుకుంటే, నగదు రూపంలో కాకుండా ఇ-రూపీ రూపంలో సాయం చేయొచ్చు. దీంతో ఏ అవసరం కోసమైతే నగదు ఇవ్వాలనుకుంటున్నారో, దానికి ఆ మొత్తం చేరుకుంటుంది. తొలి దశలో, ఈ పథకాన్ని దేశంలో వైద్య రంగంలో అమలు పరుస్తున్నారు. ఏదైనా సంస్థ ఛారిటీ(దాతృత్వ) సేవలో భాగమై కేంద్ర ప్రభుత్వం కల్పిస్తోన్న ఉచిత టీకా పథక ప్రయోజనాలను పొందకుండా, ప్రైవేట్ ఆసుపత్రులకు టీకాల కొనుగోలులో సాయం చేయాలనుకుంటే 'ఇ-రూపీ' విధానాన్ని ఉపయోగించుకోవచ్చు. ఒకవేళ 100 కోట్ల మంది ప్రజలకు టీకా వేయాలనుకుంటే, ఆ సంస్థ 100 కోట్ల మందికి సరిపడా 'ఇ-రూపీ' వోచర్లను అందిస్తుంది. దీంతో ఈ 'ఇ-రూపీ' వోచర్ కేవలం టీకాకరణకు మాత్రమే వాడతారు. మరే ఇతర అవసరానికి వాడరు. ఎవరైనా ఇతరుల వైద్య చికిత్సలో సాయం చేయాలనుకుంటే లేదా టీబీ రోగులకు మందుల, ఆహారాల కొనుగోళ్లలో ఆర్థిక సాయం అందించాలనుకుంటే లేదా చిన్నపిల్లలకు లేదా గర్భిణీలకు పోషకాహారాన్ని అందించాలనుకుంటే.. ఇ-రూపీ అనేది వారికి ఎంతో సాయంగా నిలుస్తుంది. అంటే ఇ-రూపీ విషయంలో వ్యక్తి, అవసరం అనేది నిర్దిష్టమైనదిగా ఉండాలి. ఎవరైనా వృధాశ్రమానికి 20 పడకలను ఇవ్వాలనుకున్నా లేదా ఏదైనా ప్రాంతంలో 50 మంది పేద ప్రజలకు ఉచితంగా భోజన సౌకర్యం కల్పించాలన్నా లేదా గోశాలలో పశుగ్రాసం అందజేయాలన్నా ఈ 'ఇ-రూపీ'ని ఉపయోగించుకోవచ్చు. ఒకవేళ ప్రభుత్వం పుస్తకాలకు నగదు పంపించాలనుకుంటే, అప్పుడు పుస్తకాల కొనుగోలుకు మాత్రమే ఇ-రూపీ ఉపయోగపడేలా చూస్తుంది. ఒకవేళ యూనిఫామ్‌ల కోసం డబ్బు పంపితే, అప్పుడు కేవలం యూనిఫామ్‌లు మాత్రమే కొనుగోలు చేయాలి. ఎరువుల రాయితీకి ఇస్తే, వాటిని కేవలం ఎరువులకు మాత్రమే వాడాలి. ఇచ్చిన నగదును కేవలం గర్భిణీలకు పోషకాహార కొనుగోలుకు మాత్రమే వాడాలి.

ప్రధాన మంత్రి పూర్తి ప్రసంగాన్ని వినాలనుకుంటే ఈ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి

## ఈ ఫీచర్లతో ఇ-రూపీ సురక్షితం

ఈ వోచర్ నగదు రహితమైనది, కాంటాక్ట్‌లెస్, దీన్ని కేవలం ఒకసారి మాత్రమే వాడుకోగలగుతారు. డిబిటి తర్వాత, ఇది మరో సురక్షితమైన చెల్లింపు విధానం. ఏ అవసరం కోసమైతే నగదును ఇస్తారో, ఆ అవసరానికి మాత్రమే ఆ మొత్తాన్ని వెచ్చించేందుకు ఇది ఉపయోగపడుతుంది.

- ఇది పూర్తిగా సురక్షితం, విశ్వసనీయమైనది. ఇది ఒక వ్యక్తి, ప్రత్యేక అవసరానికి సంబంధించిన నిర్ధిష్టమైన డిజిటల్ చెల్లింపు విధానం.
- ఇది క్యూఆర్ కోడ్ లేదా ఎస్ఎంఎస్ ఆధారిత ఇ–వోచర్. లబ్ధిదారుల మొబైల్ ఫోన్లకు దీన్ని పంపిస్తారు. ఎలాంటి కార్డు లేదా పేమెంట్ యాప్ లేదా ఇంటర్నెట్ బ్యాంకింగ్ అవసరం లేకుండా యూజర్లు ఈ మొత్తాన్ని పొందవచ్చు.

### లబ్ధిదారుల వ్యక్తిగత సమాచార గోప్యతను ధృవీకరిస్తుంది

- ఇది పూర్తిగా సేవల నిర్దేశిత వ్యవస్థ.
- నిర్దేశించబడిన సేవకు మాత్రమే ఉపయోగపడుతుంది
- పంపిణీ వ్యవస్థను సరళీకరిస్తుంది
- తక్కువ పరిపాలన వ్యయాన్ని కలిగి ఉంటుంది

- ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం అందజేసే పలు పథకాల అమలుకు ఇ–రూపీని వాడవచ్చు. దీని ఉద్దేశ్యం నిర్దేషితమైనదిగా ఉండాలి.
- ఏదేనీ అవసరం కోసం ఏదైనా ప్రైవేట్ సంస్థ లేదా వ్యక్తి ఇ–రూపీని వాడవచ్చు.
- అవినీతికి తావు లేకుండా సంక్షేమ సేవలు ప్రజలకు చేరుకునేందుకు విప్లవాత్మకమైన కార్యక్రమంగా ఈ డిజిటల్ చెల్లింపు విధానం నిరూపితం కానుంది.



వైద్య చికిత్స, ఉపకార వేతనాలు, వేతనాలు, చౌక గృహాలను కట్టుకోవడం వంటి చాలా రకాల ప్రయోజనాలు డిబిటి ద్వారానే అందించబడుతున్నాయి. పీఎం కిసాన్ సమ్మాన్ నిధి కింద, రూ.1.35 లక్షల కోట్లను నేరుగా రైతుల బ్యాంకు ఖాతాల్లోకి బదిలీ చేశారు. ఈసారి రూ.85,000 కోట్ల విలువైన గోధుమలను రైతుల నుంచి సేకరించి, ఆ మొత్తాన్ని రైతుల ఖాతాల్లోకి ప్రత్యక్షంగా బదిలీ చేశారు. దీంతో మధ్యవర్తుల చేతుల్లోకి పోకుండా కేంద్ర ప్రభుత్వం 1.75 లక్షల కోట్ల రూపాయలను ఆదా చేయగలిగింది. ”అని ప్రదాన మంత్రి నరేంద్ర మోదీ తెలియజేశారు.

### పారదర్శకత, నిజాయితీ గల సంస్కృతిని ప్రోత్సహించడం

డిజిటల్ సదుపాయాలను, నగదు రహిత చెల్లింపు వ్యవస్థలను బలోపేతం చేయడంలో భారత్ చేస్తోన్న అద్భుతమైన కృషిని ఇవాళ ప్రపంచం కొనియాడుతోంది. పెద్ద నోట్ల రద్దు తర్వాత, కేంద్ర ప్రభుత్వం డిజిటల్ లావాదేవీల చెల్లింపుల కోసం భీమ్ యాప్‌ను తీసుకొచ్చింది. కరోనా కాలంలో జరిగిన రికార్డు డిజిటల్ లావాదేవీలు, సరికొత్త వ్యవస్థను తీసుకురావాలనే ఆకాంక్షకు ప్రాణం పోశాయి. జూలై నెలలో 300 కోట్లకు పైగా లావాదేవీలు జరిగాయి. రూపాయిల లెక్కన చూసుకుంటే, రూ.6 లక్షల కోట్లకు పైగా లావాదేవీలు డిజిటల్‌గానే నమోదయ్యాయి. టీ, జ్యూస్, పండ్లు, కూరగాయల వర్తకులు కూడా నేడు డిజిటల్ మాధ్యమాలను వాడుతున్నారు. దేశంలో చిన్న, పెద్ద నగరాల్లో ఉండే 23 లక్షలకు పైగా వీధి వర్తకులు పీఎం స్వనిధి యోజన ద్వారా ఈ డిజిటల్ మాధ్యమం యొక్క ప్రయోజనాలను పొందారు. కోవిడ్ సమయంలో వారికి రూ.2,300 కోట్లను ప్రభుత్వం అందించింది.

గత ఏడేళ్ల కాలంలో డిజిటల్ టెక్నాలజీ ద్వారా భారత్ సాధించిన పురోగతి ఒక విప్లవం కంటే తక్కువేమీ కాదు. భౌతిక లావాదేవీ జరుగకుండా టోల్ ప్లాజాల నుంచి కోట్ల కొద్ది వాహనాలు కదులుతాయని 8 నుంచి 10 ఏళ్ల క్రితం కనీసం ఎవరూ ఊహించి ఉండరు. ఫాస్టాగ్ ద్వారా ఇది సాధ్యమైంది. నేడు ఎక్కడో ఒక మారుమూల ప్రాంతంలో ఉండే ఒక హస్తకళాకారుడు ప్రభుత్వ ఈ–మార్కెట్‌ప్లేస్ పోర్టల్ జీఈఎం ద్వారా ఢిల్లీలో ఏదైనా ప్రభుత్వ కార్యాలయానికి నేరుగా తమ ఉత్పత్తులను విక్రయించగలుగుతున్నాడు. డిజిలాకర్ ద్వారా అన్ని సర్టిఫికేట్లను, డాక్యుమెంట్లను ప్రజలు ఎల్లప్పుడూ డిజిటల్‌గా తమ పాకెట్లలోనే పెట్టుకుని తిరగలుగుతున్నారు. కేవలం 59 నిమిషాల్లోనే లఘు,సూక్ష్మ, మధ్య తరహా సంస్థలకు రుణాలు జారీ అవుతున్నాయి. టీకాకరణను వేగవంతం చేయడంలో ఆరోగ్య సేతు, కో–విన్ యాప్‌లు ఎంతో సాయ పడుతున్నాయి. ఈ యాప్‌లను నేడు ఎన్నో దేశాలు ఉపయోగిస్తున్నాయి. ■






## దీన్‌దయాళ్ అంత్యోదయ యోజన

# గ్రామీణ భారతంలో నూతన విప్లవం

**గ్రామీణ పేదరికాన్ని రూపుమాపడంలో కీలకమైన కార్యక్రమంగా, 10 కోట్ల గ్రామీణ కుటుంబాల జీవనోపాధికి ప్రధాన వనరుగా జాతీయ గ్రామీణ జీవనోపాధి మిషన్ అవతరించింది. గ్రామీణ పేద ప్రజలకు సమర్ధవంతమైన, ప్రయోజనకరమైన సంస్థాగత వేదికలను అందించాలని ఈ మిషన్ లక్ష్యంగా పెట్టుకుంది. అంతేకాక సుస్థిరమైన జీవనోపాధిని కల్పించడం ద్వారా వారి కుటుంబాల ఆదాయం పెంచేందుకు ఇది దోహదం చేస్తోంది. ఆర్థిక సేవల అందుబాటును మెరుగుపరుస్తోంది. ప్రస్తుతం ఆత్మనిర్భర్ భారత్ కార్యక్రమానికి మరింత ప్రోత్సహమిచ్చే మహిళా శక్తికి సరికొత్త మార్గాన్ని, గుర్తింపును ఇది అందించింది. ఆగస్టు 12న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ వీరితో సంభాషించారు.**

"అంతకుముందు నాకు ఎలాంటి గుర్తింపు ఉండేది కాదు. ఇప్పుడు ప్రజలు నన్ను కృషి సఖిగా గుర్తిస్తున్నారు. సేంద్రీయ వ్యవసాయం కోసం వాడే ఎరువుల విషయంలో ప్రతి ఒక్కరూ నా సలహాలే తీసుకుంటున్నారు. ఇతర రాష్ట్రాలకు చెందిన వారు కూడా నాకు ఫోన్ చేస్తున్నారు. " అని మధ్య ప్రదేశ్‌కు చెందిన ఛంపా సింగ్ తెలిపారు. స్వయం సహాయక బృందాలతో భాగస్వామమైన ఆమె, తనకంటూ ఒక గుర్తింపు తెచ్చిన దీన్‌దయాళ్ అంత్యోదయ యోజన–జాతీయ గ్రామీణ జీవనోపాధి మిషన్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. జాతీయ గ్రామీణ జీవనోపాధి మిషన్ ద్వారా తన వార్షికాదాయం ఐదు నుంచి ఆరింతలు పెంచుకున్నారు. ఛంపా సింగ్‌కు 11 ఏళ్లు ఉన్నప్పుడే తన తండ్రి చనిపోయారు. చిన్న వయసులోనే పెళ్లి అయింది. కానీ కొద్ది రోజులకే తన భర్తను కూడా కోల్పోయారు. భవిష్యత్ అంధకారమైన దశలో తన సొంతూరుకి తిరిగి వచ్చారు. ఆదాయం వచ్చేందుకు ఎలాంటి మార్గం లేదు, బతకడానికి తనకు, తన తల్లికి ఎంతో కష్టమయ్యేది. కానీ జాతీయ గ్రామీణ జీవనోపాధి మిషన్ వారి జీవితాలలో వెలుగులు నిప్పింది. కృషి సఖిగా ఆమె శిక్షణ తీసుకున్నారు. నేడు కేవలం ఆమె సౌకర్యవంతమైన జీవనాన్ని గడపడమే కాకుండా, పలు రాష్ట్రాలలో 5,500 మంది మహిళా రైతులకు శిక్షణ కూడా ఇచ్చారు. ఆమెకు ఇవాళ ఒక సేంద్రీయ ఎరువుల దుకాణం ఉంది. సేంద్రీయ ఎరువుల ద్వారా పంటల ఉత్పత్తిని ఎలా పెంచుకోవచ్చో రైతులకు ఆమె సూచిస్తున్నారు. "అంతకుముందు నేను అతి కష్టం మీద ఏడాదికి రూ.40 వేల నుంచి రూ.50 వేలు సంపాదించేదాన్ని. కానీ సరియైన శిక్షణ, పుష్కలమైన అవకాశాలతో ఇప్పుడు నేను వార్షికంగా రూ.2.4 లక్షల నుంచి రూ.3 లక్షలను సంపాదిస్తున్నాను"అని తెలిపారు.

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తాజాగా నిర్వహించిన 'ఆత్మనిర్భర్ నారీశక్తి సే సంవాద్' కార్యక్రమంలో పాల్గొన్న ఆమె పూర్తి స్థాయిలో తన ఉత్సాహాన్ని కనబర్చారు. ప్రధాన మంత్రి కల ఆత్మనిర్భర్ భారత్‌ను నెరవేర్చడంలో తనకున్న ఆసక్తిని వ్యక్తం చేశారు. మహిళా శక్తికి ప్రతీకగా అజేయమైన స్ఫూర్తిని ప్రదర్శించే ఇలాంటి స్ఫూర్తిదాయకమైన కథనాలు మరెన్నో ఉన్నాయి. దేశంలో మహిళా శక్తి దృఢ నిశ్చయమైనదై ఉంటే కుటుంబంలో, సమాజంలో, దేశంలో ఇది ఎంతో మార్పును తీసుకువస్తుంది. ఇదే విషయాన్ని ఉద్ఘాటించిన ప్రధాని మోదీ, ''ఎప్పుడైతే మహిళలకు సాధికారత వస్తుందో, అప్పుడు కేవలం ఆ కుటుంబం లేదా ఆ వ్యక్తి మాత్రమే కాదు, సమాజం మొత్తం, దేశమంతా సాధికారత సాధిస్తుంది."అని తెలిపారు.

## దీన్‌దయాళ్ అంత్యోదయ యోజన | జాతీయ గ్రామీణ జీవనోపాధి మిషన్

NRLM

**10 కోట్ల గ్రామీణ పేద కుటుంబాల జీవనోపాధి, ఆదాయం మెరుగయ్యేందుకు సాయంగా నిలవాలని ఇది లక్ష్యంగా పెట్టుకుంది. దేశవ్యాప్తంగా 6,672 బ్లాక్‌లలో దీన్ని అమలు చేస్తున్నారు.**

| | |
|---|---|
| **7.66** కోట్లకు పైగా | మహిళలు 70 లక్షల ఎస్‌హెచ్‌జీలతో అనుసంధానమయ్యారు. |
| **3.3** లక్షలకు పైగా | కమ్యూనిటీ వర్కర్లు శిక్షణ పొందారు. |
| సుమారు **₹14,071** కోట్లు | కమ్యూనిటీ ఇన్వెస్ట్‌మెంట్ కింద అందించారు. |
| **1.62** లక్షలకు పైగా | వ్యవసాయేత రంగంలోని సంస్థలు ఈ మిషన్ కింద సాయం పొందాయి. |

- 2013–14 నుంచి ఎస్‌హెచ్‌జీలకు రూ.3.85 లక్షల కోట్లకు పైగా బ్యాంకు రుణాలను జారీ చేశారు.
- 30 వేలకు పైగా స్వయం సహాయక బృందాలను బీసీ సఖిలుగా(బిజినెస్ కరెస్పాండెంట్లుగా) నియమించారు.
- వ్యవసాయేతర రంగంలో, 1.62 లక్షలకు పైగా సంస్థలకు ఈ మిషన్ సాయం చేసింది.
- కృషి సఖి, పశు సఖి, బ్యాంకు సఖి, బీమా సఖి వంటి వాటి కింద 3 లక్షలకు పైగా కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్లను నియమించారు.
- సుమారు 1.19 కోట్ల మంది మహిళా రైతులు దీని కిందకు వచ్చారు. 60 లక్షలకు పైగా వ్యవసాయ పోషకాహార తోటలను పెంచేందుకు ఈ మిషన్ సాయం చేసింది.
- దీన్‌దయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ్ కౌశల్ యోజన, గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణా సంస్థ(ఆర్‌సీఈటీఐ)లు గ్రామీణ యువతకు, స్వయం సహాయక బృందాలకు నైపుణ్యాల శిక్షణ ఇస్తున్నాయి.

దీన్‌దయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ్ కౌశల్ యోజన కింద శిక్షణ తీసుకున్న 11 లక్షల మంది యువతలో 7 లక్షల మందికి పైగా యువతకు ఉపాధి లభించింది.

దేశవ్యాప్తంగా 589 గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణా సంస్థలు పనిచేస్తున్నాయి. సుమారు 38 లక్షల మంది యువత శిక్షణ పొందితే, వారిలో 27 లక్షల మందికి ఉపాధి దక్కింది.



“ 8 కోట్లకు పైగా ఎస్‌హెచ్‌జీ మహిళల సమష్టి కృషి అమృత్ మహోత్సవ్‌ను సరికొత్త ఉన్నతికి తీసుకెళ్తోంది. మహిళలు మరింత ముందుకు వెళ్లేందుకు అవకాశాలు పెరుగుతున్నాయి. దీన్‌దయాళ్ అంత్యోదయ యోజన గ్రామీణ భారతంలో సరికొత్త విప్లవంగా ఉదయించింది.

– నరేంద్ర మోదీ, ప్రధాన మంత్రి

ఈ కార్యక్రమంలో భాగంగా, దేశవ్యాప్తంగా ఉన్న స్వయం సహాయక బృందాలకు చెందిన మహిళల విజయ గాథల సంకలన గ్రంథాన్ని, వ్యవసాయ సంబంధిత జీవనోపాధికి సంబంధించిన పుస్తకాన్ని ప్రధాన మంత్రి విడుదల చేశారు.30 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలలోని 4.07 లక్షల స్వయం సహాయక బృందాలకు(ఎస్‌హెచ్‌జీలకు) రూ.1,625 కోట్ల మూలధనీకరణ అవసరాల నిధిని కూడా ప్రధాన మంత్రి విడుదల చేశారు. అదనంగా, పీఎంఎఫ్‌ఎంఇ(పీఎం ఫార్మలైజేషన్ ఆఫ్ మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్‌ప్రైజెస్) పథకంలో భాగంగా ఉన్న 7,500 ఎస్‌హెచ్‌జీ సభ్యులకు సీడ్ మనీ రూపంలో రూ.25 కోట్లను, 75 ఎఫ్‌పీఓలకు(రైతుల ఉత్పత్తి సంస్థలకు)రూ.4.13 కోట్లను కేటాయించారు.

### కోవిడ్ కాలంలో ముందంజ

కరోనా మహమ్మారితో ప్రపంచమంతా స్తంభించినప్పుడు, ఈ వైరస్‌కు వ్యతిరేకంగా పోరాడటంలో భారత్‌లో మహిళా శక్తి ఎంతో దృఢమైనదిగా నిలిచింది. కోవిడ్ ప్రవర్తనా నియమావళిపై 5.6 కోట్ల మంది స్వయం సహాయక బృందాలకు సుమారు నాలుగు లక్షల మంది కమ్యూనిటీ రిసోర్స్ వ్యక్తులు(సీఆర్‌పీలు) శిక్షణ ఇచ్చారు. స్వయం సహాయక బృందాలకు చెందిన 3 లక్షల మంది 23.7 కోట్ల ఫేస్ మాస్కులను, 4.79 లక్షల లీటర్ల శానిటైజర్లను, లక్షకు పైగా లీటర్ల హ్యాండ్ వాష్‌ను తయారు చేశారు. కమ్యూనిటీ కిచెన్ల ద్వారా 5.72 కోట్ల మందికి పైగా ప్రజలకు ఆహారాన్ని అందించారు. 25,502 మెట్రిక్ టన్నులకు పైగా పండ్లను, ఇతర వ్యవసాయ, పాల ఉత్పత్తులను ఉత్పత్తిదారుల సంస్థలు అందించాయి.

లోతట్టు ప్రాంతాలలో మహిళలు, పేద ప్రజల పురోగతికి స్వయం సహాయక బృందాలు అండగా నిలిచాయి. కొత్తగా గుర్తించిన అవకాశాలు కేవలం మహిళలలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడమే కాకుండా, సమష్టి కృషి ప్రాధాన్యతను తెలియజేస్తున్నాయి. స్వావలంబన మార్గంలో నడుస్తోన్న వీరిని కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్‌గా(సీఆర్‌పీ), పశు సఖిగా, కృషి సఖిగా పిలుస్తున్నారు. గ్రామీణ అంకుర సంస్థల వ్యవస్థాపకత కార్యక్రమం కేవలం మహిళలు కొత్త ప్రాంతంలో తమ వ్యాపారాలను ప్రారంభించుకునేందుకు సాయంగా నిలవడమే కాకుండా.. వారికి కలకు రెక్కలను ఇస్తోంది. ■



# సవాళ్లను అధిగమిస్తూ ముందుకు సాగుతున్నాం

**75వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా, రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నవ భారతావని నిర్మాణానికి సాగవలసిన మార్గాన్ని సూచించారు. భారత దేశపు గొప్ప చరిత్రను ప్రస్తావిస్తూనే, నవ భారతావని నిర్మాణం దిశగా ప్రస్తుత భారత్ నడుస్తుందని అన్నారు. మౌలిక సదుపాయాల అభివృద్ధి, ఆర్థిక ప్రగతి, సమాజంలో ప్రతి వర్గానికి ప్రాధాన్యత ఇవ్వడం, సులభతర జీవనాన్ని మెరుగుపర్చడం ద్వారా భారత్ తనకు తానుగా రూపాంతరం చెందుతుందన్నారు. రక్షణ, వైద్య, విమానయాన, విద్యుత్, వ్యవసాయం వంటి పలు రంగాల్లో మనం అద్భుతమైన ప్రగతిని సాధిస్తున్నామని చెప్పారు. కోవిడ్ మహమ్మారి సమయంలో కూడా ఈ వైరస్‌కు వ్యతిరేకంగా ఎంతో సంకల్ప బలంతో మనం పోరాడినట్టు తెలిపారు. రాష్ట్రపతి ప్రసంగంలోని ముఖ్యాంశాలు...**

## ఇది మహత్తరమైన సందర్భం

భారత్ తన 75 ఏళ్ల స్వాతంత్ర్య దినోత్సవాన్ని 'ఆజాదీ కా అమృత్ మహోత్సవం'గా జరుపుకుంటున్న తరుణంలో ఈ రోజుకు ఎంతో ప్రత్యేకత ఉంది. ఎంతో మంది స్వాతంత్ర్యోద్యమ సమర యోధుల వల్ల ఇది సాధ్యమైంది. వీరిలో కొందరు గుర్తింపుకు నోచుకున్నారు, చాలా మంది గుర్తింపుకు నోచుకోలేదు. వారు ఎంతో ఉన్నతమైన త్యాగాలు చేశారు. ఈనాడు, నేను, మీరూ స్వేచ్ఛా గాలిని పీల్చుకుంటున్నాం అంటే అందుకు వారి వీరోచిత కార్యాలే కారణం. వారి ఈ సాహస కార్యాలకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నా. నేడు మనం మన 75 ఏళ్ల గణతంత్ర పయనాన్ని వెనక్కి తిరిగి చూసుకుంటే, మనం ప్రయాణించిన దూరంలో గర్వించదగ్గ కారణాలు ఎన్నో ఉన్నాయి.

## ప్రపంచానికి మార్గం చూపించాం

75 ఏళ్ల క్రితం భారత్ స్వాతంత్ర్యం సంపాదించుకున్న సమయంలో, చాలా మంది సంశయవాదులు భారత్‌లో ప్రజాస్వామ్యం నిలవదని ఎగతాళి చేశారు. ప్రాచీన కాలంలోనే మన ఈ భూమిలో ప్రజాస్వామ్యం వేళ్లూనుకుందని వారికెంత మాత్రం తెలియదు. ఆధునిక కాలంలో కూడా భారతదేశం అనేక పాశ్చాత్య దేశాల కంటే ముందుండి ఎటువంటి వ్యత్యాసాలు లేకుండా పెద్దలందరికీ అధీకృత భాగస్వామ్యం కల్పిస్తున్నది. మనం పార్లమెంటు ప్రజాస్వామ్య వ్యవస్థను ఆమోదించుకున్నాం. కాబట్టి పార్లమెంటే మన ప్రజాస్వామ్య దేవాలయం. మన పార్లమెంట్ త్వరలోనే కొత్త భవనంలో కొలువుదీరబోతుండటం భారతీయులమైన మనందరికీ గర్వకారణం.

> **ఈ ప్రత్యేకమైన ఏడాదిని మరింత చిరస్మరణీయంగా మార్చేందుకు ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలను చేపట్టింది. వీటన్నింటిలో ఆసక్తికరమైనది, గగన్‌యాన్ మిషన్. మానవ సహిత అంతరిక్ష యాత్ర చేపట్టనున్న నాలుగవ దేశంగా భారత్ అవతరిస్తుంది.**

## పర్యావరణ పరిరక్షణలో మన అంకితభావం

ఆధునిక పారిశ్రామిక నాగరికత సమాజం మానవుల ముందు ఎన్నో క్లిష్టమైన సవాళ్లను ఉంచింది. సముద్రాలు ఉప్పొంగడం, హిమాని నదులు ద్రవీభవించడం, ఉష్ణోగ్రతలు పెరగడం వంటి వాటితో పర్యావరణ మార్పులు మన జీవితంలో భాగస్వామ్యమయ్యాయి. పారిస్ పర్యావరణ ఒప్పందానికి కట్టుబడి ఉండటమే కాకుండా, పర్యావరణాన్ని కాపాడేందుకు దేశం కట్టుబడి ఉన్నదాని కంటే ఎక్కువగా కృషి చేస్తున్నందున్న భారత్ సగర్వంగా భావిస్తుంది.

**అంతర్జాతీయ సమాజంలో భారత్ హోదా పెరుగుతోంది. ఇందుకు నిదర్శనం కీలకమైన పలు బహుళపక్ష వేదికల్లో మనం పాలుపంచుకోవడమే. పలు దేశాలతో ద్వైపాక్షిక సంబంధాలు కూడా బలపడుతున్నాయి.**

## ఒలింపిక్స్ లో మనం చరిత్ర సృష్టించాం

ఒలింపిక్స్ లో పాల్గొన్న 121 ఏళ్ల చరిత్రలో తొలిసారి భారత్ అత్యధిక సంఖ్యలో పతకాలను గెలుచుకుంది. ఎన్నో అడ్డంకులను, సవాళ్లను ఎదుర్కొని వచ్చిన మన పుత్రికలు క్రీడా మైదానాల్లో ప్రపంచ స్థాయి ప్రతిభను కనబర్చారు.

## అభివృద్ధిలో మహిళలకు సమాన అవకాశాలు

క్రీడలతో పాటు అన్ని రంగాలలో మహిళలు విజయం సాధించేందుకు, గతంలో ఎన్నడూ లేని స్థాయిలో మార్పులు వస్తున్నాయి. ఉన్నత విద్యా సంస్థల నుంచి సాయుధ దళాల వరకు, లేబోరేటరీల నుంచి క్రీడా మైదానాల వరకు మన పుత్రికలు తమదైన ముద్ర వేస్తున్నారు. ఇటువంటి ప్రతిభావంతులైన ఆడబిడ్డల కుటుంబాలను ప్రతి తల్లిదండ్రులు స్ఫూర్తిగా తీసుకుని తమ కుమార్తెలు కొత్త శిఖరాలను అధిరోహించేందుకు అవకాశం కల్పించాలి.

## భయానకమైన కోవిడ్ మహమ్మారి రెండో దశను ఎదుర్కొన్నాం

స్వల్ప వ్యవధిలోనే టీకాలను తయారు చేసి మన శాస్త్రవేత్తలు విజయం సాధించారు. కొత్త వేరియంట్లు, ఊహించని ఇతర అంశాలతో మనం భయానకమైన రెండో దశ ఉధృతిని ఎదుర్కొన్నాం. ఈ అసాధారణమైన దేశ సంక్షోభంలో అనేక మందిని కాపాడుకోలేకపోయినందుకు, మరెంతో మంది తీవ్రంగా దెబ్బతిన్నందుకు నేను ఎంతో కలత చెందుతున్నాను.

## ముందు వరుస ఉద్యోగులకు వందనం..

పోయిన ప్రాణాల కంటే కాపాడుకున్న ప్రాణాలు ఎక్కువగా ఉన్నందున్న మనం కొంత సాంత్వన పొందవచ్చు. మరోసారి, మన కరోనా యోధులు, వైద్యులు, నర్సులు, ఆరోగ్య కార్యకర్తలు, అధికారులు, ఇతరులు రెండవ ఉధృతి ప్రభావాన్ని అరికట్టడంలో శాయశక్తులా తమ ప్రాణాలకు తెగించి పోరాడారు.

## టీకా తీసుకునేందుకు ఇతరులకు స్ఫూర్తి

ప్రపంచంలో అతిపెద్ద టీకాకరణ కార్యక్రమం కొనసాగుతోంది. ఇప్పటి వరకు 50 కోట్ల మందికి పైగా ప్రజలు టీకాను తీసుకున్నారు. ఇంకా టీకా వేయించుకోని అర్హులైన పౌరులందరూ టీకా వేయించుకోవాలని, ఇతరులను కూడా ప్రోత్సహించాలని నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

## సమాజంలో ప్రతి వర్గాన్ని ప్రభుత్వం రక్షించడం

ఈ మహమ్మారి ఆరోగ్యంపై ఎంత విధ్వంసకర ప్రభావాన్ని చూపిందో, అంతే ప్రభావాన్ని ఆర్థిక వ్యవస్థపై కూడా చూపింది. ప్రభుత్వం దిగువ మధ్య తరగతుల పట్ల, పేదల పట్ల ఎంత ఆందోళన కనబరుస్తుందో, అంతే ఆందోళనను చిన్న, మధ్య తరహా పరిశ్రమల పట్ల కూడా చూపింది. లాక్‌డౌన్, రవాణా నిషేధాజ్ఞల వల్ల ఇబ్బందులు ఎదుర్కొన్న కార్మికులు, యజమానుల అవసరాలను గుర్తించిన ప్రభుత్వం పలు సహాయక చర్యలు తీసుకుంది. వారి అవసరాల కోసం ప్రభుత్వం గత ఏడాది పలు ఉపశమన చర్యలు ప్రకటించింది. ఈ సంవత్సరం కూడా ప్రభుత్వం మే, జూన్ నెలల్లో దాదాపు 80 కోట్ల మంది ప్రజలకు ఆహార ధాన్యాలను పంపిణీ చేసింది. ఈ ప్రయోజనాన్ని దీపావళి వరకు పొడిగించింది. కోవిడ్ ప్రభావిత రంగాల బలోపేతానికి 6 లక్షల 28 వేల కోట్ల రూపాయల విలువైన నూతన, ఉత్తేజిత ప్యాకేజీని ప్రకటించింది. ముఖ్యంగా వైద్య సదుపాయాల విస్తరణ కోసం ఏడాదిగా 23 వేల 220 కోట్ల రూపాయలను ఖర్చు చేస్తుండటం సంతోషం కలిగిస్తుంది.

గ్రామీణ భారతావని ముఖ్యంగా, వ్యవసాయ రంగం అన్ని అడ్డంకులను అధిగమిస్తూ వృద్ధి చెందుతుండటం పట్ల ఆనందంగా ఉంది. ఇటీవల నేను ఖాన్‌పూర్ దేహత్ జిల్లాలోని మా పూర్వీకుల స్వగ్రామం పరౌంఖ్‌ను సందర్శించగా, ఆ గ్రామీణ ప్రాంతంలోని ప్రజల మెరుగైన జీవనం కోసం ఉత్తమ మౌలిక సదుపాయాల అభివృద్ధి చేస్తుండటం పట్ల నాకెంతో సంతోషం కలిగింది. స్వయం సమృద్ధ భారత్, ఆత్మనిర్భర్ భారత్ దార్శనీయతతో ఈ కృషి సాగుతోంది.

## సరళతరవాణిజ్యం నుంచి సులభతర జీవనాన్ని పొందడం

మన ఆర్థిక వ్యవస్థలోని స్వాభావిక సామర్థ్యం పట్ల అంచెలంచెల విశ్వాసంతో ఉన్న ప్రభుత్వం రక్షణ, ఆరోగ్యం, పౌర విమానయానం, విద్యుచ్ఛక్తి, తదితర రంగాలను మరింతగా సరళీకరించింది. పర్యావరణ అనుకూలమైన పునరుత్పత్తి చేయదగ్గ ఇంధన వనరులు ముఖ్యంగా సౌరశక్తి ప్రపంచవ్యాప్తంగా కొనియాడబడ్డాయి. సరళతర వాణిజ్యంలో మెరుగుదల ఉంటే, అందరి సరళతర జీవనంపై సానుకూల ప్రభావం ఉంటుంది.

**ముఖ్యంగా గత ఏడాది కాలంగా వైద్య సదుపాయాలను విస్తరించేందుకు 23 వేల 220 కోట్ల రూపాయలను వెచ్చిస్తుండటం సంతోషం కలిగిస్తుంది.**

## ప్రజా సంక్షేమంపై ప్రత్యేక శ్రద్ధ

దీనికి అదనంగా, ప్రజా సంక్షేమంపై ప్రత్యేక శ్రద్ధ కొనసాగుతోంది. ఉదాహరణకు, ఒకరికి సొంతింటి కల నెరవేరుతుండటం. రూ.70 వేల కోట్ల రుణ అనుసంధాన సబ్సిడీ పథకానికి ధన్యవాదాలు. వ్యవసాయ మార్కెటింగ్ సంస్కరణలు మన అన్నదాతలను సాధికారులను చేసి, వారి ఉత్పత్తులకు సరియైన ధర పొందేందుకు దోహద చేస్తాయి.

## త్యాగాలకు వందనం

అవసరమైనప్పుడు దేశ స్వేచ్ఛా, స్వాతంత్ర్యాల పరిరక్షణకు ఎంతో ఉన్నతమైన త్యాగం చేసిన సాయుధ దళాలకు నేను శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. విదేశాల్లో భారత దేశానికి ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రవాస భారతీయులకు కూడా నేను శుభాకాంక్షలు తెలుపుతున్నాను. ■

రాష్ట్రపతి పూర్తి ప్రసంగాన్ని వినేందుకు ఈ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి..



# "అందరి ప్రయత్నం"

## నవ భారత ఆవిర్భావానికి సంకేతం ఈ అమృత కాలం..

**భారత 75వ స్వాతంత్ర్య దినోత్సవంలోకి అడుగుపెట్టిన వేళ వరుసగా ఎనిమిదో సారి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఎర్ర కోట బురుజుల పైనుంచి ప్రసంగించారు. ప్రగతి సాధనలో ఉన్న అడ్డంకులను తొలగించుకుంటూ సామాన్య ప్రజల జీవనాన్ని సులభతరం చేసే నవ భారత నిర్మాణం జరగాలని ఆయన ఉద్ఘాటించారు. ప్రగతి సాధనలో రానున్న 25 సంవత్సరాలనూ అమృత కాలంగా అభివర్ణిస్తూ, దేశం అభివృద్ధిలో కొత్త శిఖరాలకు చేరుతుందని అన్నారు. ఇందుకోసం అందరూ ప్రయత్నం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. నూతన అభివృద్ధి బాటలో పయనానికి "ఇదే సరైన సమయం" అని ఆయన అన్నారు..**

**నూతన అభివృద్ధి పయనానికి "ఇదే సమయం, సరియైన సమయం.." అని కూడా ఆయన చెప్పారు.**

ప్రధాన మంత్రి పూర్తి ప్రసంగాన్ని వినేందుకు ఈ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి..



“

**భారత దేశ అభివృద్ధిని సరికొత్త శిఖరాలకు చేర్చడమే అమృత కాలం లక్ష్యం.**

**సౌకర్యాల రీత్యా గ్రామాల- పట్టణాల మధ్య అంతరం లేని భారత దేశాన్ని సృష్టించడమే ‘అమృత కాలం’ పరమోద్దేశం.**

ఎర్రకోట బురుజులపై నుంచి జాతినుద్దేశించి వరుసగా ఎనిమిదోసారి ప్రసంగించిన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, సరికొత్త తీర్మానాలతో ముందుకు సాగుతూ లక్ష్యాలను పున:నిర్వచించుకోవాల్సి ఉందన్నారు. ఈ లక్ష్యాలను సాధించే పయనం ఇప్పటికే ప్రారంభమైంది. ఎందుకంటే నవ భారతం చాలా సమర్థమైనది, బలమైనదని మోదీ తెలిపారు. భారత్‌కే తొలి ప్రాధాన్యమనే స్ఫూర్తి, భారత్‌ను ఎల్లప్పుడూ ముందంజలో నిలిపి శతాబ్ది స్వాతంత్ర్య ఉత్సవాల దిశగా నడిపిస్తుంది. ‘సంకల్పంతో సాధించాలి’ అనే మంత్రంతో నూతన భారత అద్భుతమైన ప్రయాణంలో సరికొత్త ఆగమనం మొదలైంది.

ఎర్రకోట బురుజులపై నుంచి చేసిన ప్రకటనలు లేదా పాలసీ నిర్ణయాలు వేటిని తీసుకున్నా అన్ని వాగ్దానాలను కేంద్ర ప్రభుత్వం నెరవేరుస్తోంది. కోవిడ్ మహమ్మారిని ఎదుర్కొనేందుకు కేంద్ర ప్రభుత్వం పలు సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకుంది. ప్రపంచంలోనే అతిపెద్ద టీకాకరణ కార్యక్రమాన్ని ఆవిష్కరించింది. ఉచితంగా రేషన్ అందించడం, పేద ప్రజలకు ఉపాధి సౌకర్యాలు కల్పించడం, కనెక్టివిటీని పెంచుతూ మౌలిక సదుపాయాలకు ప్రోత్సహమివ్వడం వంటి పలు కీలక చర్యలను కూడా చేపట్టింది. గ్రామీణ భారతాన్ని మార్చే ప్రయత్నాలతో పాటు, సమాజంలో ఉన్న అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం కల్పించేందుకు రైతులకు, మహిళలకు, యువతకు, మధ్యతరగతి ప్రజలకు సాధికారత కల్పించడం కేంద్ర ప్రభుత్వ ప్రధాన కర్తవ్యంగా ఉంది. అదేవిధంగా ప్రభుత్వం చేపట్టిన వైమానిక దాడులతో భారత వ్యతిరేక శక్తులకు గట్టి సమాధానమే ఇచ్చింది. జమ్ము, కశ్మీర్‌లో ఆర్టికల్ 370 రద్దుతో ఆ ప్రాంతాల ప్రజలను ప్రధాన ఆర్థిక స్రవంతిలోకి తీసుకొచ్చింది. ‘వోకల్ ఫర్ లోకల్’ అనే సంకల్పంతో దేశ ఆర్థిక వ్యవస్థ ప్రతిధ్వనిస్తోంది. 21వ శతాబ్దంలో భారత్‌ను ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లేందుకు దేశ సామర్థ్యాలను వినియోగించుకోవాలని ఇది లక్ష్యంగా పెట్టుకుంది. అమృత్ మహోత్సవ్ నేపథ్యంలో ఎర్రకోట బురుజుల పైనుంచి జాతినుద్దేశించి ప్రసంగించిన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, ‘సబ్‌కా సాథ్, సబ్‌కా వికాస్, సబ్‌కా విశ్వాస్(అందరి తోడ్పాటుతో, అందరి ప్రగతి, అందరి విశ్వాసం) అనుసరణకు ‘సబ్‌కా ప్రయాస్(అందరి ప్రయత్నం)’ను కూడా చేర్చారు. నవ భారత కలను సాకారం చేసుకునే ప్రణాళికను ఎర్రకోట బురుజులపై నుంచి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ విడుదల చేశారు.



## మారుతున్న కాలంతో పాటు మనం ముందడుగు వేయాలి.

**భారత స్వాతంత్ర్యానికి 75 ఏళ్లు పూర్తవుతున్న ఈ సందర్భాన్ని కేవలం ఒక వేడుకగా మాత్రమే పరిమితం చేయకూడదు. సరికొత్త సంకల్పాలను తీసుకుంటూ వాటిని క్షేత్ర స్థాయిలో అమలు చేసేందుకు అవసరమైన కార్యాచరణతో ముందుకు పోవాలి.**

- ఇవాళ్టి నుంచి మొదలుకొని రాబోయే 25 సంవత్సరాలు అంటే భారత దేశం స్వాతంత్ర్య శతాబ్దిని జరుపుకునే నాటి వరకు జరిగే ప్రయాణం నవ భారత నిర్మాణానికి 'అమృత కాలం'గా నిలిచిపోతుంది. ఈ అమృత కాలంలో మనం సంకల్పించుకునే లక్ష్యాలు నెరవేరినప్పుడే స్వాతంత్ర్య శతాబ్ది ఉత్సవాలకు మనల్ని గర్వంతో నడిపిస్తాయి.
- భారత దేశంతో పాటు ప్రజల ప్రగతిని సరికొత్త శిఖరాలకు చేర్చడమే అమృత కాలం లక్ష్యం. సౌకర్యాల రీత్యా గ్రామాల-పట్టణాల మధ్య అంతరం లేని భారత దేశాన్ని సృష్టించడమే 'అమృత కాలం' పరమోద్దేశం.
- ప్రజల జీవితాల్లో ప్రభుత్వ అనవసర జోక్యం తగ్గిస్తూ భారత దేశాన్ని నిర్మించడం ఈ అమృత కాల లక్ష్యం. ప్రపంచంలోని ఆధునిక మౌలిక వసతులను అందించేలా భారతదేశాన్ని నిర్మించడమే ఈ అమృత కాల ధ్యేయం.
- ఈ అమృత కాలం 25 ఏళ్ల పాటు ఉంటుంది. కానీ మన లక్ష్యాల సాధనకు అంత సమయం మనం వేచి ఉండనక్కర్లేదు. ఆ కృషిని మనం ఇప్పుడే మొదలుపెట్టాలి. ఒక్క క్షణం కూడా వృథా చేయరాదు.
- ఇదే సరియైన సమయం. మన దేశం మారాలంటే మొదట పౌరులుగా మనల్ని మనం మార్చుకోవాలి. మారుతున్న కాలంతో పాటు మనం ముందడుగు వేయాలి.



"

**21వ శతాబ్దంలో భారత ఆకాంక్షలను, కలలను నెరవేర్చుకునేందుకు ఎలాంటి అడ్డంకులు మనల్ని ఆపలేవు.**

**ఎల్లప్పుడూ దేశానికే తొలి ప్రాధాన్యం అనే స్ఫూర్తి మన సంకల్పం... విజయం దిశగా పయనించేందుకు ఇదే సరియైన సమయం.**



# చిన్న రైతులే దేశానికి గర్వకారణం

- మన దేశంలో 80 శాతానికి పైగా రైతులకు రెండు హెక్టార్ల కన్నా తక్కువ భూమి ఉంది. మన దేశంలో 100లో 80 మందికి రెండు హెక్టార్ల కంటే తక్కువ భూమి ఉన్నట్టు చూస్తే.. దేశంలోని చాలా మంది రైతులు చిన్న రైతులనే అర్థం. కానీ దురదృష్టవశాత్తూ గతంలో ప్రభుత్వాలు తీసుకున్న విధానపర నిర్ణయాల కారణంగా ఈ రంగానికి సరైన మద్దతు లభించలేదు. వారికి సరియైన ప్రాధాన్యత లభించలేదు. కానీ ప్రస్తుతం చిన్న, సన్నకారు రైతులను దృష్టిలో ఉంచుకుని వారి శ్రేయస్సు కోసం కీలక నిర్ణయాలను తీసుకుంటున్నాం, వ్యవసాయ సంస్కరణలను చేపడుతున్నాం.
- వ్యవసాయ రంగంలో పంట బీమా పథకాన్ని అమలు చేయడం, కనీస మద్దతు ధర(ఎంఎస్‌పీ)ని ఒకటిన్నర రెట్లు పెంచడం, కిసాన్ క్రెడిట్ కార్డుల ద్వారా తక్కువ ధరకే రైతులకు రుణాలను అందించడం, సౌర విద్యుత్ సంబంధిత పథకాలను రైతులకు వర్తింపజేయడం, రైతు ఉత్పత్తిదారుల సంస్థలు నెలకొల్పడం వంటి ఎన్నో సంస్కరణలను తీసుకొచ్చాం. ఈ పథకాల ద్వారా చిన్న రైతుల శక్తి పెరుగుతుంది. రానున్న రోజుల్లో బ్లాక్ స్థాయిలో గోదాము సదుపాయాన్ని కూడా రైతులకు అందించే పథకాన్ని తీసుకురాబోతున్నాం.
- చిన్న రైతుల ఖర్చులను దృష్టిలో పెట్టుకుని పీఎం కిసాన్ సమ్మాన్ నిధి యోజనను ప్రారంభించాం. దీని ద్వారా పది కోట్లకు పైగా చిన్న రైతుల బ్యాంకు అకౌంట్లలోకి 1.5 లక్షల కోట్ల రూపాయలకు పైగా నేరుగా జమ చేశాం. చిన్న రైతుల సంక్షేమం ఇప్పుడు మా ప్రధాన అంశాల్లో ఒకటి. చిన్న రైతులు దేశానికి గర్వకారణం... ఇదే మా స్వప్నం. రానున్న రోజుల్లో, చిన్న రైతుల సంయుక్త శక్తి సామర్థ్యాలను పెంచేందుకు మరిన్ని సౌకర్యాలను అందజేయనున్నాం.
- నేడు దేశవ్యాప్తంగా 70కి పైగా రైలు మార్గాలలో 'కిసాన్ రైళ్లు' నడుస్తున్నాయి. ఈ కిసాన్ రైళ్లు చిన్న రైతులు తమ ఉత్పత్తులను తక్కువ ధరకే సదూర ప్రాంతాలకు చేరవేసేందుకు సాయపడుతున్నాయి. కమలం, షాహి లిచీ, భుట్ జో లోకియా చిల్లీస్, నల్ల బియ్యం, పసుపు వంటి ఉత్పత్తులను ప్రపంచంలోని వివిధ దేశాలకు ఎగుమతి చేస్తున్నాం. మన దేశంలో పండిన పంట ఉత్పత్తులను వేరే దేశాలకు ఎగుమతి అవుతుంటే ఆ ఆనందమే వేరు. ప్రపంచం మన కూరగాయలు, ఆహార ధాన్యాల రుచిని ఆస్వాదిస్తోంది.

"

**గతంలో దేశంలో తీసుకున్న విధానాలలో చిన్న రైతులకు ఇవ్వాల్సిన ప్రాధాన్యతను ఇవ్వలేదు.**

**ఈ చిన్న రైతులను దృష్టిలో పెట్టుకున్న ప్రభుత్వం, వ్యవసాయ సంస్కరణలను తీసుకొస్తోంది, పలు కీలక నిర్ణయాలను తీసుకుంటోంది.**



## క్రీడలు, యువత, మహిళా సాధికారత

- క్రీడలను అదనపు బోధనా ప్రణాళికగా కాకుండా, ప్రధాన విద్యా స్రవంతిలో భాగం చేసేందుకు నూతన జాతీయ విద్యా విధానంలో మరో ప్రత్యేక ఫీచర్‌ను ప్రభుత్వం ప్రవేశపెట్టింది. జీవన పయనంలో క్రీడలనేవి అత్యంత ముఖ్యమైన సాధనాల్లో ఒకటిగా ఉన్నాయి. జీవితంలో పరిపూర్ణత సాధించడానికి క్రీడలు మన జీవితంలో భాగమై ఉండటం అత్యంత అవసరం. క్రీడలకు ఒకానొక సమయంలో అసలు ప్రాధాన్యత ఇచ్చే వారు కాదు. తల్లిదండ్రులు కూడా క్రీడల్లో పాల్గొనడమంటే జీవితంలో ఒక వృథాగా భావించేవారు. కానీ ఇప్పుడిప్పుడే శారీరక దృఢత్వం, క్రీడలపై అవగాహన వస్తోంది. ఒలింపిక్స్ లో మనం ఈ మార్పును చూశాం. ఈ మార్పు మనలో గొప్ప మలుపును తీసుకురాబోతుంది. అందుకే మనం క్రీడల్లో నిపుణతను, టెక్నాలజీని, ప్రతిభను జోడించే ప్రచారాన్ని దేశవ్యాప్తంగా మరింత వేగవంతం చేసి, విస్తరించాలి.
- విద్యా, క్రీడలు, బోర్డు పరీక్షల ఫలితాలు లేదా ఒలింపిక్స్ ఇలా ఏదైనా కావొచ్చు.. మన కుమార్తెలు దేశానికి గర్వకారణంగా నిలుస్తున్నారు. తమ స్థానాలను పొందేందుకు ప్రయత్నిస్తున్నారు. వృత్తి పరంగా, పని ప్రదేశాల్లో మహిళలకు సమాన భాగస్వామ్యాన్ని మనం అందించాల్సి ఉంది. పని స్థలాలకు లేదా ఏదైనా ప్రాంతాలకు వెళ్లే సమయంలో రహదారులపై ప్రయాణించడం సురక్షితమైనదిగా మహిళలు భావించేలా మనం భరోసా కల్పించాలి. వారి పట్ల గౌరవంగా ఉండాలి, దీని కోసం ప్రభుత్వం, పరిపాలన విభాగాలు, పోలీసు, న్యాయ వ్యవస్థలు తమ వంతు కర్తవ్యాలను నిర్వర్తించాలి. ఈ సంకల్పాన్ని మనం 75 ఏళ్ల స్వాతంత్ర్య దినోత్సవ సంకల్పంగా మార్చాలి.
- నేడు నేను మీతో ఒక శుభవార్తని పంచుకోవాలనుకుంటున్నాను. సైనిక పాఠశాలలో చదువుకుంటామని మన పుత్రికల నుంచి నాకు లక్షల సంఖ్యలో సందేశాలు వస్తున్నాయి. సైనిక పాఠశాలలో అమ్మాయిలకు కూడా చోటు కల్పిస్తూ మేము నిర్ణయం తీసుకున్నాం. మిజోరాం సైనిక పాఠశాలలో అమ్మాయిలకు చోటు కల్పిస్తూ గత రెండున్నర ఏళ్ల క్రితమే మేము ప్రయోగాత్మకంగా ఒక ప్రాజెక్టు చేపట్టాం. ఇక ఇప్పుడు అన్ని సైనిక పాఠశాలలో అమ్మాయిలను చేర్చుకునేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దేశంలో అన్ని సైనిక పాఠశాలలో బాలికలు చదువుకోవచ్చు.



**పేదరికాన్ని రూపుమాపడానికి మాతృభాష కూడా ఒక ప్రాతిపదిక. నూతన జాతీయ విద్యా విధానంలో మాతృభాషను సంరక్షించే బాధ్యతను చేపట్టాం**

**దేశంలో ఉన్న అన్ని సైనిక పాఠశాలలో అమ్మాయిలు కూడా చేరేలా కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.**



# పర్యావరణ భద్రతకు కట్టుబడి ఉన్న భారత్



**జాతి భద్రత మాదిరి పర్యావరణ భద్రతకు కూడా ప్రపంచంలో సమాన ప్రాధాన్యత లభిస్తోంది. జీవ వైవిధ్యం కావచ్చు లేదా భూ తటస్థత, వాతావరణ మార్పు లేదా నీటి రీ సైక్లింగ్, సేంద్రియ వ్యవసాయం లేదా బయోగ్యాస్, ఇంధన పరిరక్షణ లేదా పరిశుభ్రమైన ఇంధన దిశగా మారడం వంటివి ఏవైనా కావొచ్చు.. భారత్ పర్యావరణ భద్రతా విషయాల్లో తన స్వరాన్ని గట్టిగా వినిపిస్తోంది. పర్యావరణ పరిరక్షణ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్యల ఫలితాలు నేడు మనకు కనిపిస్తున్నాయి. అటవీ విస్తరణ, జాతీయ ఉద్యానవనాల సంఖ్య పెరగడం, పులులు, ఆసియా సింహాల సంఖ్య పెరగడం, దేశానికి ఆనందించదగ్గ పరిణామం.**

- ఇన్ని విజయాలలో మనం ఒకటి గుర్తుంచుకోవాలి. భారత దేశం ఇంధన ఉత్పత్తిలో ఇంకా స్వతంత్రత సాధించలేదు. ఇంధన దిగుమతుల కోసం భారత్ ప్రతి ఏడాది రూ.12 లక్షల కోట్లకు పైగా ఖర్చు చేస్తుంది. భారత్ ప్రగతికి, స్వావలంబన సాధించడానికి, ఇంధన ఉత్పత్తిలో స్వతంత్రత సాధించాల్సి ఉంది! అంతేకాక శతాబ్ది స్వాతంత్య ఉత్సవాల కంటే ముందే మనం ఇంధన ఉత్పత్తిలో స్వతంత్రత సాధించాలనే సంకల్పాన్ని పూనుకున్నాం, ఈ దిశగా మన ప్రణాళిక చాలా స్పష్టంగా ఉంది.
- గ్యాస్ ఆధారిత ఆర్థిక వ్యవస్థగా భారత్ ఉండాలి. దేశవ్యాప్తంగా సీఎన్‌జీ, పీఎన్‌జీ నెట్‌వర్క్ విస్తరించాలి. పెట్రోల్‌లో 20 శాతం ఇథనాల్‌ను కలిపే లక్ష్యాన్ని నిర్దేశించుకున్నాం. ఈ లక్ష్యాల దిశగా భారత్ పయనిస్తోంది. ఎలక్ట్రిక్ మొబిలిటీ, రైల్వేలో 100 శాతం విద్యుద్దీకరణ దిశగా భారత్ చాలా వేగంగా సాగుతోంది. 2030 నాటికి జీరో కర్బన్ ఉద్గారాల స్థాయికి చేరుకోవాలని భారత రైల్వే లక్ష్యంగా పెట్టుకుంది. ఈ ప్రయత్నాలను మాత్రమే కాక, 'మిషన్ సర్క్యులర్ ఎకానమీ' పై కూడా దేశం పనిచేస్తుంది. వాహనాల తుక్కు విధానం దీనికి గొప్ప ఉదాహరణ. పర్యావరణ పరిరక్షణ లక్ష్యాలను వేగంగా చేరుకోవడానికి కృషి చేస్తోన్న జీ-20 దేశాలలో ఏకైక దేశం భారత్ మాత్రమే.
- ఈ దశాబ్దం ముగిసే నాటికి అంటే 2030 నాటికి భారత్ 450 గిగావాట్ల పునరుత్పాదకత ఇంధనాన్ని చేరుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది. దీనిలో 100 గిగావాట్ల లక్ష్యాన్ని నిర్దేశిత సమయం కంటే ముందుగానే భారత్ చేరుకుంది. మన ఈ ప్రయత్నాలే అంతర్జాతీయంగా మన దేశంపై విశ్వాసాన్ని పెంచుతున్నాయి. అంతర్జాతీయ సోలార్ కూటమి ఏర్పాటు కూడా దీనికి గొప్ప ఉదాహరణ.

“

**పర్యావరణ రంగంలో గ్రీన్ హైడ్రోజన్ అనేది అతిపెద్ద మార్పు. అమృత కాలంలో గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తిలో, ఎగుమతులలో మనం భారత్‌ను ప్రపంచ కేంద్రంగా మార్చాలి.**

**అటవీ విస్తీర్ణం, జాతీయ ఉద్యానవనాలు పెరగడం, పులులు, ఆసియా సింహాల సంఖ్య పెరగడం ఆనందించదగ్గ పరిణామం.**



# దేశంలో జరుగుతున్న ఉత్పత్తే భారత్ ను బలోపేతం చేస్తోంది

**అభివృద్ధి పథంలో పయనించేందుకు భారత దేశం తయారీ రంగంలో పురోగతి సాధించడంతో పాటు ఎగుమతులను పెంచుకోవాల్సినవసరం ఉంది. కొద్ది రోజుల క్రితం జరిగిన పరిణామాలను మీరు గమనించే ఉంటారు. పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించిన ఎయిర్‌క్రాఫ్ట్ క్యారియర్ ఐఎన్ఎస్ విక్రాంత్‌ను సముద్ర జలాల్లో ప్రయోగాత్మకంగా పరిశీలించారు. ఇవాళ భారత దేశం పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో యుద్ధ విమానాలను, సొంత సాంకేతికతతో సబ్ మరైన్‌లను తయారు చేసుకుంటోంది. అంతరిక్షంలో త్రివర్ణ పతకాన్ని ఎగురవేసేందుకు గగన్‌యాన్ కార్యక్రమం ప్రారంభించబోతుంది. ఇవన్నీ భారత దేశంలో అంతర్లీనంగా ఉన్న సామర్థ్యానికి మచ్చుతునకలు మాత్రమే.**

- కరోనా కారణంగా తలెత్తిన పరిస్థితుల కారణంగా మేకిన్ ఇండియా కార్యక్రమానికి ఊతమిచ్చే దిశగా కేంద్ర ప్రభుత్వం ఉత్పత్తి ఆధారిత ప్రోత్సహకాలను ఇవ్వనున్నట్టు ప్రకటించింది. ఈ పథకం ద్వారా దేశ పురోగతికి ఎలక్ట్రానిక్ తయారీ రంగం ఓ చక్కటి ఉదాహరణగా నిలిచింది. ఏడేళ్ల క్రితం మనం దిగుమతి చేసుకున్న ఫోన్ల విలువ 8 బిలియన్ డాలర్లుగా ఉండేది. కానీ ఇప్పుడు, ఆ దిగుమతులు గణనీయంగా తగ్గిపోయాయి. దీంతో పాటుగా మనమే ఇప్పుడు 3 బిలియన్ డాలర్ల విలువైన మొబైల్ ఫోన్లను ఎగుమతి చేస్తున్నాం.

- నేడు మన తయారీ రంగం వేగవంతమైన పురోగతి సాధిస్తున్న సమయంలో.. మనం గుర్తుంచుకోవాల్సిన ముఖ్యమైన అంశం ఏమిటంటే మన దేశంలో తయారయ్యే ఏ వస్తువైనా అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా, ఆ నాణ్యతా ప్రమాణాలను సంతృప్తి పరిచేలా ఉండాలి. లేదా మనమే ఒక అడుగు ముందుకేసి, ప్రపంచ మార్కెట్ అవసరాలకు అనుగుణంగా సరికొత్త ప్రమాణాలను నిర్ణయించే స్థాయికి చేరుకుందాం. ఈ లక్ష్యంతో మనం ముందుకెళ్తే ఎన్నో అద్భుతాను సృష్టించగలం. అందుకే దేశంలో ఉన్న తయారీ దారులందరికీ నేను ఈ సందర్భంగా ఒక విషయాన్ని చెప్పాలనుకుంటున్నా. మీరు ఉత్పత్తి చేసి విదేశాలకు ఎగుమతి చేసే వస్తువులు కేవలం మీ కంపెనీకి మాత్రమే సంబంధించినవి కావు. అవి భారత దేశ గుర్తింపు, మన గౌరవ మర్యాదలను, మన పౌరుల అస్తిత్వాన్ని ప్రపంచానికి తెలియజేస్తున్నాయనే విషయాన్ని గుర్తు పెట్టుకోవాలి.

- నేడు, దేశంలో వివిధ రంగాలలో పలు రకాల కొత్త అంకుర సంస్థలు ఏర్పాటయ్యాయి. దేశంలోని టైర్ 2, టైర్ 3 వంటి చిన్న పట్టణాలలో కూడా ఇవి ఏర్పడ్డాయి. అంతరాష్ట్ర మార్కెట్‌లోకి భారతీయ ఉత్పత్తులను తీసుకెళ్లేందుకు ఈ కంపెనీలు కీలక పాత్ర పోషిస్తున్నాయి. ఈ అంకుర సంస్థలు, వాటి సామర్థ్యాల విషయంలో ప్రభుత్వం వాటికి అండగా నిలుస్తోంది.



**"అంతరిక్షంలో త్రివర్ణ పతకాన్ని రెపరెపలాడించేందుకు గగన్‌యాన్ సిద్ధమవుతోంది. స్వదేశీ తయారీలో మనకున్న సామర్థ్యాలను ఇది ఎలుగెత్తి చాటనుంది.**

**అంకుర సంస్థలు సరికొత్త సంపద సృష్టికర్తలుగా మారాయి. అంకుర సంస్థలు, వాటి ఎకో వ్యవస్థలు ఈ దశాబ్దంలో ఉన్నతంగా ఉండాలి.**



# అందరితో కలిసి, అందరి వికాసం కోసం, అందరి ప్రయత్నంతో వెనుకబడిన వర్గాలలో సాధికారత



**‘సబ్‌కా సాథ్, సబ్‌కా వికాస్, సబ్‌కా విశ్వాస్’ అనే స్ఫూర్తితో మేం ప్రభుత్వాన్ని నడుపుతున్నాం. కానీ నేడు మనం సంకల్పించుకునే లక్ష్యాలను చేరుకునేందుకు ‘సబ్‌కా సాథ్, సబ్‌కా వికాస్, సబ్‌కా విశ్వాస్’తో పాటు ‘సబ్‌కా ప్రయాస్’ స్ఫూర్తి కూడా అత్యంత ముఖ్యమైనదని ఎర్రకోట బురుజులపై నుంచి నేను చెబుతున్నా. గత ఏడేళ్లలో తీసుకున్న పథకాల ద్వారా కోట్ల మంది ప్రజలు లబ్ధి పొందుతున్నారు. భారతదేశంలోని ప్రతి పేద వ్యక్తికి ఉజ్వల పథకం నుంచి ఆయుష్మాన్ భారత్ వరకున్న పథకాల ప్రాధాన్యత తెలుసు. ఇవాళ ప్రభుత్వ సంక్షేమ పథకాల చేరవేత మరింత వేగవంతమవుతోంది. ఈ పథకాలన్నీ లక్ష్యాలకు మరింత చేరువవుతున్నాయి. గతంలో కంటే చాలా వేగంగా పథకాల అమలు జరుగుతోంది. కానీ దీనితోనే సంతృప్తి చెందాలనుకోవడం లేదు. ఒక స్థిరమైన, ఉన్నతమైన లక్ష్యాన్ని చేరుకునేందుకు విశ్రమించకూడదు. ప్రతి గ్రామానికి రోడ్డు ఉండాలి. ప్రతి కుటుంబానికి కనీసం ఒక బ్యాంకు అకౌంటైనా ఉండాలి. లబ్ధిదారులందరికీ ఆయుష్మాన్ భారత్ కార్డులుండాలి. అర్హులైన ప్రతి ఒక్కరూ ఉజ్వల యోజన పథకం ప్రయోజనాలు పొందాలి. గ్యాస్ కనెక్షన్ కలిగి ఉండాలి. ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ బీమా, పింఛను, ఇల్లు పథకాలు చేరాలి. వందశాతం లక్ష్యాలను చేరుకునే దిశగా మన కార్యాచరణ సాగాలి. నేటి వరకు రోడ్లు, ఫుట్‌పాత్‌లపైన వస్తువుల అమ్ముకునే మన వీధి వ్యాపారుల కోసం సరైన ఆలోచన ఏదీ జరుగలేదు. ఇలాంటి మిత్రులందరికీ బ్యాంకు అకౌంట్లు ఇచ్చి.. వాటిని స్వనిధి పథకానికి అనుసంధానం చేయాల్సి ఉంది.**

- ఇటీవలే భారతదేశంలో ప్రతి కుటుంబానికి విద్యుత్‌నందించే కార్యక్రమం 100 శాతం పూర్తయింది. దాదాపుగా అందరికీ మరుగుదొడ్లు నిర్మించి ఇచ్చే కార్యక్రమం కూడా పూర్తయింది. అలాగే పథకాల లక్ష్యాలను సాధించే దిశగా మనం పయనించాలి. ఇందుకోసం తుది గడువు లాంటివి ఏమీ పెట్టుకోకుండా.. వీలైనంత త్వరగా వచ్చే కొద్ది సంవత్సరాల్లోనే అనుకున్న లక్ష్యాలను పూర్తి చేయాలి.
- ఇవాళ హర్ ఘర్ జల్ మిషన్‌తో ప్రతి ఇంటికీ తాగునీరందించేందుకు వేగంగా ముందుకెళ్తోంది. కేవలం రెండేళ్లలోనే జల్ జీవన్ మిషన్ కార్యక్రమం ద్వారా నాలుగున్నర కోట్ల కుటుంబాలకు కుళాయిల ద్వారా తాగునీరును అందిస్తున్నాం. వారందరికీ పైపుల ద్వారా నీళ్లను అందిస్తున్నాం. కోట్ల మంది తల్లులు, సోదరీమణుల ఆశీర్వాద బలమే మన ప్రధాన పెట్టుబడి. అందుకే ప్రతి ఒక్క అర్హుడూ కూడా ప్రభుత్వ పథకాలు అందుకోవాలన్నది మా లక్ష్యం. ఈ ప్రయత్నంలో భాగంగా అవినీతికి, వివక్షకు ఎక్కడా తావుండకూడదు. సమాజంలోని చిట్టచివరి వ్యక్తి వరకు సంక్షేమ పథకాలు అంది తీరాల్సిందే.

“

**ప్రణాళికలను పూర్తి చేసే లక్ష్యంతో ఇప్పుడు మనం ముందుకు సాగాలి. తుది గడువు మరీ దూరంగా పెట్టుకోకుండా వీలైనంత త్వరగా వచ్చే కొద్ది సంవత్సరాల్లోనే అనుకున్న లక్ష్యాలను పూర్తి చేయాలి.**

**సమాజంలో అత్యంత దీన స్థితిలో ఉన్న వ్యక్తి వరకు మా సంక్షేమ పథకాలు అందివ్వడమే మా లక్ష్యం.**



# అభివృద్ధికి ప్రోత్సాహమిచ్చే నేషనల్ మాస్టర్ ప్లాన్

**ఆధునిక మౌలిక వసతులను సమకూర్చుకోవడంతో పాటు, మౌలిక వసతుల నిర్మాణంలో సమగ్రమైన, సంపూర్ణ విధానాలను స్వీకరించాల్సి ఉంది. అందుకోసం రానున్న రోజుల్లో, కోట్లాది మంది భారతీయుల స్వప్నాలను నెరవేర్చేందుకు ప్రధాన మంత్రి 'గతి శక్తి' పథకం మాస్టర్ ప్లాన్‌ను ఆవిష్కరించనున్నాం. 100 లక్షల కోట్ల రూపాయల విలువైన ఈ ప్రాజెక్టు ద్వారా లక్షల మంది నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పన జరుగుతుంది.**

- మన దేశ ఆర్థిక వ్యవస్థను పరిపూర్ణాత్మకంగా ముందుకు తీసుకెళ్లేందుకు, అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ఈ గతి శక్తి పథకం 'జాతీయ మౌలిక వసతుల కల్పన మాస్టర్ ప్లాన్'గా ఉండబోతుంది. ప్రస్తుతానికి మన దగ్గరున్న వివిధ రకాల రవాణా మార్గాలకు సరైన అనుసంధానత లేదు.
- కానీ గతి శక్తి పథకం ఈ అడ్డంకులను తొలగిస్తూ సరికొత్త మార్గాలకు బాటలు వేయనుంది. ఇది సామాన్య భారతీయుడి ప్రయాణ సమయాన్ని భారీగా తగ్గించడంతో పాటు ఉత్పత్తి మరింతగా పెరిగేందుకు దోహద పడుతుంది.
- మన స్థానిక ఉత్పత్తులకు అంతర్జాతీయ మార్కెట్‌ను కల్పించడంలో ఈ గతి శక్తి పథకం చాలా ఉపయుక్తంగా ఉంటుంది. తద్వారా సరికొత్త ఆర్థిక మండళ్ల ఏర్పాటుకు అవకాశాలు మెరుగవుతాయి. ఈ దశాబ్దంలో, ఇలాంటి వేగవంతమైన వ్యవస్థ ద్వారానే భారతదేశం సంపూర్ణమైన మార్పునకు కారణభూతమవుతుంది.
- ప్రతి రంగంలో దేశం అసాధారణమైన ప్రగతిని కనబరుస్తోంది. సరికొత్త జలమార్గాలు, సరికొత్త ప్రాంతాలు సీ ప్లేన్ ద్వారా అనుసంధానమవుతున్నాయి. దీనికి సంబంధించిన పనులు శరవేగంగా జరుగుతున్నాయి.
- ఉడాన్ పథకం ద్వారా దేశంలోని ప్రతి మారుమూల ప్రాంతాన్ని అనుసంధానం చేసేందుకు విమానాశ్రయాల నిర్మాణం కూడా వేగవంతంగా, అసాధారణ పద్ధతిలో కొనసాగుతోంది. ప్రజల కలలను సాకారం చేసేందుకు వాయు అనుసంధానత ఎలా ఉపయుక్తమవుతుందో మనం చూస్తున్నాం.



"100 లక్షల కోట్ల రూపాయల విలువైన గతి శక్తి పథకం ద్వారా లక్షల మంది నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పన జరుగుతుంది.

అమృతోత్సవాల 75వ వారంలో 75 వందే మాతరం రైళ్లు దేశ వివిధ ప్రాంతాలను అనుసంధానం చేస్తాయి.



# సాకారమవుతున్న 'అందరికీ ఆరోగ్యం' లక్ష్యం



**నేడు, దేశంలో పేద ప్రజలందరికీ సరైన వైద్య వసతులు కల్పించాలనే మా లక్ష్యాన్ని వేగవంతంగా అమలు చేస్తున్నాం. ఇందుకు తగినట్లుగా వైద్య విద్యలో చాలా సంస్కరణలను తీసుకొచ్చాం. వ్యాధులు వచ్చాక తీసుకునే చికిత్స కంటే నివారణకు సంబంధించిన అంశాలపైనే ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నాం. దీంతో పాటుగా వైద్యవిద్యకు సంబంధించిన సీట్ల సంఖ్యను కూడా గణనీయంగా పెంచాం. ఆయుష్మాన్ భారత్ పథకంలో భాగంగా దేశంలోని ప్రతి గ్రామంలో నాణ్యమైన వైద్య వసతులను అందిస్తున్నాం. జన్ ఔషధి కేంద్రాల ద్వారా పేదలు, మధ్య తరగతి ప్రజలకు తక్కువ ధరకే ఔషధాలను అందిస్తున్నాం. తదనుగుణంగా దేశవ్యాప్తంగా 75 వేల ఆరోగ్య, సంక్షేమ కేంద్రాలను ఏర్పాటు చేశాం. బ్లాక్ స్థాయిలో కూడా ఆధునిక వసతులు కలిగిన ఆసుపత్రులు, మెడికల్ ల్యాబ్‌లను అందుబాటులోకి తీసుకొస్తున్నాం. వీలైనంత తక్కువ సమయంలోనే దేశంలోని వేల సంఖ్యలో ఆసుపత్రులు తమ సొంత ఆక్సిజన్ ప్లాంట్లను ప్రారంభించుకోబోతున్నాయి.**

- ప్రపంచ మహమ్మారి కరోనాపై పోరాటంలో మన వైద్యులు, నర్సులు, వైద్య సహాయ సిబ్బంది, పారిశుధ్య కార్మికులు, శాస్త్రవేత్తలతో పాటు, సేవాభావంతో తమ వంతు తోడ్పాటునిస్తూ స్ఫూర్తిని చాటుకున్న లక్షలాది మంది దేశవాసులు కూడా మన గౌరవ వందనాలకు అర్హులే.
- యావత్తు ప్రపంచాన్ని కరోనా మహమ్మారి పట్టి కుదిపేస్తోన్న అంతటి ప్రధానమైన సంకట కాలంలో టీకాలను సంపాదించడం అత్యంత కష్టమైపోయింది. భారతదేశానికి అవి దొరకవచ్చు లేదా దొరకకపోవచ్చు, ఒకవేళ టీకా మందు లభ్యమైనా అది సకాలంలో పొందుతామా? అన్నది కచ్చితంగా చెప్పలేని స్థితి. కానీ ప్రస్తుతం మనం గర్వంగా చెప్పగలం. ప్రపంచంలో కెల్లా అతి పెద్ద టీకాకరణ కార్యక్రమం మన దేశంలోనే నిర్వహించడం జరుగుతున్నది.
- ఏభై నాలుగు కోట్లకు పైగా ప్రజలు టీకా మందును తీసుకున్నారు. కోవిన్, డిజిటల్ సర్టిఫికేట్ వంటి ఆన్‌లైన్ వ్యవస్థలు ఇవాళ ప్రపంచ దృష్టిని ఆకర్షిస్తున్నాయి. ఈ మహమ్మారి కాలంలో 80 కోట్ల మందికి పైగా దేశ ప్రజలకు నెలల తరబడి నిరంతరాయంగా ఆహార ధాన్యాలను ఉచితంగా సమకూర్చింది. ఇలా పేద కుటుంబాల పొయ్యిలు చల్లారిపోకుండా చూసిన తీరు ప్రపంచానికి ఆశ్చర్యం కలిగించడమే కాకుండా చర్చనీయాంశంగా మారింది. ఇతర దేశాలతో పోల్చి చూసినప్పుడు భారత దేశంలో సంక్రమణ బారిన పడ్డ వారు తక్కువగానే ఉన్నారన్నది సత్యం. ప్రపంచంలో ఇతర దేశాల జనాభాతో పోలిస్తే మన భారత దేశంలో ఎక్కువ మంది ప్రాణాలను కాపాడగలిగామన్నది వాస్తవం. అయితే అది గర్వించవలసినటువంటి విషయమేం కాదు.

**"మహమ్మారి కాలంలో 80 కోట్ల మందికి పైగా దేశ ప్రజలకు నెలల తరబడి నిరంతరాయంగా ఆహార ధాన్యాలను ఉచితంగా సమకూర్చిన తీరును చూసి ప్రపంచానికి ఆశ్చర్యమేసింది. ఇది ప్రపంచానికి చర్చనీయాంశంగా కూడా మారింది.**

**వైద్యులు, నర్సులు, వైద్య సహాయ సిబ్బంది, శాస్త్రవేత్తలతో పాటుప్రజాసేవలో నిమగ్నమైన దేశవాసులు కూడా గౌరవ వందనాలకు అర్హులే.**



## తూర్పు భారతం, ఈశాన్యం, జమ్ము, కశ్మీర్, లద్దాఖ్ లే అభివృద్ధికి కీలకం

**తూర్పు భారతమైనా కావొచ్చు, ఈశాన్య రాష్ట్రాలైనా కావొచ్చు, జమ్ము, కశ్మీర్, లద్దాఖ్‌లైనా కావొచ్చు, మొత్తం హిమాలయ శ్రేణుల్లోని రాష్ట్రాలైనా కావొచ్చు, మన తీర ప్రాంతాలు, గిరిజన ప్రాంతాలైనా కావొచ్చు.. ఈ ప్రాంతాలన్నీ నూతన భారత అభివృద్ధి ప్రయాణంలో కీలక భూమిక పోషించేందుకు కృషి చేస్తున్నాం.**

- ఇవాళ ఈశాన్య ప్రాంతాలలో అనుసంధానానికి సంబంధించి సరికొత్త చరిత్ర రూపుదాల్చుతోంది. ఇది మనసులను కలపడంతో పాటు మౌలిక వసతుల అనుసంధానానికి బీజం వేస్తోంది. త్వరలోనే అన్ని రాష్ట్రాల రాజధానులకు ఈశాన్య భారతంతో అనుసంధానం చేసే రైలు సేవల ప్రాజెక్టు పూర్తి కాబోతుంది. యాక్ట్ ఈస్ట్ పాలసీలో భాగంగా ఇవాళ ఈశాన్య భారతం..బంగ్లాదేశ్, మయన్మార్, ఆగ్నేయాసియా దేశాలతో అనుసంధానమైంది. గత కొన్నేళ్లుగా చేస్తోన్న ప్రయత్నాల కారణంగా 'శ్రేష్ఠ భారత్' నిర్మాణం జరుగుతోంది. ఇందుకోసం ఈశాన్య ప్రాంతాల్లో శాంతిపూర్వక వాతావరణం కోసం బహుముఖ ప్రయత్నాలు కొనసాగుతున్నాయి.
- ఈశాన్య భారతంలో పర్యాటక రంగానికి, అడ్వెంచర్ స్పోర్ట్స్, సేంద్రీయ వ్యవసాయం, మూలికావైద్యం, ఆయిల్ పంప్స్ వంటి రంగాల్లో విస్తృతమైన అభివృద్ధికి ఆస్కారం ఉంది. ఈ సామర్థ్యాన్ని వెలికితీసి సద్వినియోగం చేసుకోవడం ద్వారా ఆ ప్రాంతాన్ని దేశాభివృద్ధిలో భాగస్వామ్యం చేయాలి. ఈ పనులన్నీ మనం సంకల్పించుకున్న అమృత కాలంలోనే పూర్తి చేయాలి. ప్రజాస్వామ్య స్ఫూర్తికి అనుగుణంగా అందరికీ సమానమైన అవకాశాలు కల్పించాలి. జమ్ము, కశ్మీర్‌ల్లోనూ అభివృద్ధి జరుగుతోన్న తీరు క్షేత్రస్థాయిలో స్పష్టంగా కనబడుతోంది.
- జమ్ము, కశ్మీర్‌లో నియోజకవర్గాల పునర్విభజన కోసం కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. త్వరలోనే అక్కడ ఎన్నికలు నిర్వహిస్తాం. లద్దాఖ్ కూడా తనకున్న అపరిమితమైన అభివృద్ధి అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ ముందడుగేస్తోంది. లద్దాఖ్ ఓ వైపు ఆధునిక వసతుల కల్పనతో ముందుకెళ్తుంటే.. మరోవైపు సింధ్ కేంద్రీయ విశ్వవిద్యాలయం లద్దాఖ్ ఉన్నతవిద్యా కేంద్రంగా విరాజిల్లుతోంది.



"

**భారత దేశంలోని ఏ ఒక్క సామాజిక వర్గం, ఏ ఒక్క వ్యక్తి అభివృద్ధి పథంలో వెనకబడకూడదు. అలాగే ఏ ఒక్క ప్రాంతం కూడా అభివృద్ధికి దూరం కాకూడదు.**

**అభివృద్ధి కోసం గత ఏడేళ్ల కాలంగా తీసుకున్న చర్యలు ఆ దిశగా మరింత వేగంగా పురోగమిస్తున్నాయి.**





## ఉగ్రవాదం, విస్తరణవాదం : సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకోవడంలో భారత్ సామర్థ్యం, సాధికారత

**రెండో ప్రపంచయుద్ధం తర్వాత ప్రపంచ సంబంధాల స్వభావం పూర్తిగా మారిపోయింది. కరోనా తర్వాత కాలంలో మరో కొత్త ప్రపంచం పుట్టుకొచ్చింది. కరోనా సమయంలో భారత దేశం చేసిన కృషిని చూసి యావత్తు ప్రపంచం ప్రశంసించింది. నేడు యావత్తు ప్రపంచం భారత్ వైపుకి సరికొత్త దృష్టి కోణంలో చూస్తోంది. వాటిలో అత్యంత ప్రధానమైన రెండు అంశాలు – ఉగ్రవాదం, విస్తరణ వాదం. భారత్ ఈ రెండు సవాళ్లకు వ్యతిరేకంగా శక్తివంతమైన పోరాటం చేస్తూ అదుపులో ఉంచుతోంది. భారత దేశం తనపై గల బాధ్యతలు సక్రమంగా నెరవేర్చడానికి మా రక్షణ సంసిద్ధత కూడా అంతే బలమైంది.**

- రక్షణ రంగంలో దేశాన్ని స్వయం సమృద్ధగా తయారు చేసేందుకు భారత కంపెనీలను ప్రోత్సహించేందుకు, కష్టించి పనిచేసే మన వ్యవస్థాపకులకు సరికొత్త అవకాశాలను అందించేందుకు మేము ఎల్లవేళలా కృషి చేస్తున్నాం. దేశ రక్షణలో నిమగ్నమైన మన సాయుధ దళాలను బలోపేతం చేసేందుకు దేశం ముందున్న ఎలాంటి అవకాశాన్ని వదులుకోదని నేను మీకు హామీ ఇస్తున్నా.
- గొప్ప తాత్వికవేత్త శ్రీ అరబిందో జయంతి నేడు. 2022లో ఆయన 150వ జయంతి వేడుకలు మనం నిర్వహించబోతున్నాం. భారతదేశ మహోన్నత భవిష్యత్‌ను దర్శించిన దార్శనికుడు శ్రీ అరబిందో. మనం ఇంతకు ముందెన్నడూ లేనంత బలవంతులం కావాలి అని ఆయన ఎప్పుడు చెబుతూ ఉండేవారు.
- మన అలవాట్లు మార్చుకోవాలి. మనల్ని మనం తిరిగి మేల్కొలుపుకోవాలి. శ్రీ అరబిందో చెప్పిన ఈ మాటలు మనకు మన బాధ్యతలను గుర్తు చేస్తున్నాయి. ఒక పౌరునిగా, ఒక సమాజంగా మనం దేశానికి ఏం ఇస్తున్నాం అన్నది మనం ఒకసారి ఆలోచించాలి. మన హక్కులకు మనం ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇవ్వాలి. ఆ సమయంలో వారెంతో అవసరమయ్యారు, కానీ ఇప్పుడు మన కర్తవ్యాలనే మనం ప్రధానమైనవిగా భావించి నిర్వర్తించాలి. దేశ సంకల్పాలను నెరవేర్చేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలి.

“

**విభజన సమయంలో అమానవీయ పరిస్థితులను ఎదుర్కొన్న వారి కోసం ప్రతి ఏడాది ఆగస్టు 14న విభజన ఘోరాల స్మారక దినంగా నిర్వహిస్తాము**

**నేడు దేశం నిర్దేశించుకున్న సంకల్పాలను నెరవేర్చడంలో, ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాలుపంచుకోవాలి.**



# స్వపరిపాలన మంత్రంగా సులభతర జీవనం

**ఆధునిక మౌలిక వసతులనలు సమకూర్చుకోవడంతో పాటు, మౌలిక వసతుల నిర్మాణంలో సమగ్రమైన, సంపూర్ణ విధానాలను స్వీకరించాల్సి ఉంది. అందుకోసం రానున్న రోజుల్లో, కోట్లాది మంది భారతీయుల స్వప్నాలను నెరవేర్చేందుకు ప్రధాన మంత్రి 'గతి శక్తి' పథకం మాస్టర్ ప్లాన్‌ను ఆవిష్కరించనున్నాం. 100 లక్షల కోట్ల రూపాయల విలువైన ఈ ప్రాజెక్టు ద్వారా లక్షల మంది నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పన జరుగుతుంది.**

- అంతకుముందు ప్రభుత్వమే తనకు తానుగా రథసారథిగా వ్యవహరించేది. ఆ సమయంలో డిమాండ్ అలా ఉండేది. కానీ గత ఏడేళ్లలో దేశంలో ఎన్నో మార్పులు వచ్చాయి. అవసరం లేని చట్టాలు, నిబంధనల నుంచి దేశ ప్రజలకు స్వేచ్ఛను కల్పించేందుకు ప్రభుత్వం ప్రయత్నాలను తీవ్రతరం చేసింది.
- ఇప్పటి వరకు వేల కొద్ది పాత చట్టాలను రద్దు చేశాం. కరోనా మహమ్మారి కాలంలో కూడా, ప్రభుత్వం 15 వేలకు పైగా కాంప్లియెన్స్‌ను రద్దు చేసింది.
- నేను మీకు ఒక ఉదాహరణ చెప్తాను.. ఒకసారి మీరు ఊహించుకోండి. 200 సంవత్సరాలకు పైబడి భారత్‌లో ఒక చట్టం ఉంది, 200 ఏళ్లు అంటే 1857కి ముందు కూడా ఆ చట్టం ఉంది. ఆ చట్టం ప్రకారం, దేశంలో పౌరులు మ్యాప్‌లను సృష్టించడానికి లేదు. 1857 నుంచి ఆ చట్టం ఉంది, ఇప్పుడు మీరు ఊహించండి, ఒకవేళ మ్యాప్‌ను సృష్టించాలంటే ప్రభుత్వ అనుమతి కావాలి, పుస్తకంపై మ్యాప్‌ను ముద్రించాలంటే ప్రభుత్వ అనుమతి కావాలి, ఒకవేళ మ్యాప్ పోతే చట్టాల్లోని నిబంధనల ప్రకారం అరెస్టు చేస్తారు. ఇవాళ్టి కాలంలో ప్రతి ఫోన్‌లో మ్యాప్ యాప్ ఉంటుంది.
- ప్రస్తుతం ఉపగ్రహాలకు ఎంతో శక్తి ఉంటుంది! ఇలాంటి చట్టాల భారంతో మేము దేశాన్ని ఎలా ముందుకు తీసుకెళ్తాం? ఈ కాంప్లియెన్స్‌ల భారాన్ని తగ్గించడం ఎంతో అవసరం. మ్యాపింగ్, అంతరిక్షం, ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ, బీపీఓ వంటి వివిధ రంగాల్లో పలు నిబంధనలను మేము రద్దు చేశాం. ■

# అభివృద్ధిలో నూతన శకం

ఇదే సమయం,

ఇదే సమయం.. సరైన సమయమిది!

భారతదేశానికి విలువైనటువంటి
సమయం!

ఇదే సమయం.. సరైన సమయమిది!

భారతదేశానికి విలువైనటువంటి
సమయం!

అసంఖ్యాక భుజాల శక్తి ఇది,

అసంఖ్యాక భుజాల శక్తి ఇది,

ఎటు చూసినా దేశం పట్ల భక్తి ఉంది!

అసంఖ్యాక భుజాల శక్తి ఇది, ఎటు
చూసినా దేశం పట్ల భక్తి ఉంది!

నువ్వు లేచి రావాలి.. త్రివర్ణ పతాకాన్ని
రెపరెపలాడించాలి!

నువ్వు లేచి రావాలి.. త్రివర్ణ పతాకాన్ని
రెపరెపలాడించాలి!

భారత భవితవ్యాన్ని మలుపు తిప్పాలి,

భారత భవితవ్యాన్ని మలుపు తిప్పాలి,

ఇదే సమయం, సరియైన సమయమిది,
భారత దేశానికి విలువైనటువంటి
సమయం!

ఏదీ లేదు...

చేయలేనిది అంటూ ఏదీ లేదు,

సాధించలేనిది, అంటూ ఏదీ లేదు

మీరు లేచేయండి,

మీరు లేవండి, మీరు కలిసిపోండి,

మీ సామర్థ్యాన్ని గుర్తించండి..

మీ సామర్థ్యాన్ని గుర్తించండి,

కర్తవ్యాన్ని మీరంతా గ్రహించండి,

కర్తవ్యాన్ని మీరంతా గ్రహించండి!

ఇదే సమయం, సరియైన సమయమిది!

భారత దేశానికి విలువైనటువంటి
సమయం!



## ఆహారం, జీవనంతో పాటు గౌరవం

# గౌరవప్రదమైన ఆహార భద్రతను అందిస్తోన్న అన్నయోజన

దేశంలో కరోనా మహమ్మారి విజృంభించినప్పుడు, ప్రతి ఒక్క వ్యక్తికి ఉచితంగా రేషన్‌ను అందించేందుకు ప్రభుత్వం ప్రధాన మంత్రి గరీబ్ కల్యాణ్ యోజనను ప్రవేశపెట్టింది. దేశంలో ఏ ఒక్క వ్యక్తి కూడా ఆకలితో ఉండకూడదనే లక్ష్యంతో, 80 కోట్ల మందికి పైగా ప్రజలకు రేషన్‌ను అందించేందుకు కేంద్ర ప్రభుత్వం ఇప్పటి వరకు రూ.2 లక్షల కోట్లకు పైగా వెచ్చించింది.

ఉత్తర ప్రదేశ్ వారణాసికి చెందిన బాదామి దేవి తన భర్త, ముగ్గురు పిల్లలతో కలిసి నివసిస్తోంది. జీవనోపాధి కోసం ఎంజీఎన్ఆర్ఈజీఏ పథకం కింద ఆమె ఒక కార్మికురాలిగా పనిచేస్తోంది. కోవిడ్ సమయంలో అందరికీ కలిపి నెలకు ఉచితంగా 35 కేజీల రేషన్ ప్రభుత్వం నుంచి పొందినట్టు ఆమె తెలిపింది. తన జీవితాన్ని సులభతరం చేసిన వివిధ ప్రభుత్వ పథకాలు, సౌకర్యాల నుంచి విశ్వాసాన్ని, గౌరవాన్ని పొందినట్టు బాదామి దేవి చెప్పింది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తన పిల్లల చదువు గురించి అడిగినప్పుడు, గృహ సౌకర్యం నుంచి రేషన్, ఉచిత గ్యాస్ వరకు ప్రభుత్వం కల్పిస్తోన్న వివిధ పథకాలు తమ జీవితాలలో ఎలాంటి మార్పులు తీసుకొచ్చాయో తెలుపుతూ ఆనందం వ్యక్తం చేసింది. ప్రస్తుతం తాము ఇంట్లో మరుగుదొడ్డి, విద్యుత్ సౌకర్యం, సురక్షిత మంచినీరు పొందుతున్నట్టు పేర్కొంది.

ప్రభుత్వ పథకాల నుంచి ప్రయోజనాల పొందిన బాదామి దేవి లాంటి వారు లక్షల మంది ఉన్నారు. ఖుషినగర్‌కు చెందిన అమలవతి అయినా లేదా మధ్య ప్రదేశ్‌లో కార్పెంటర్‌గా పనిచేసే చంద్రభాన్ అయినా... ప్రభుత్వం అందించే ఉచిత రేషన్, గృహ సౌకర్యం, కిసాన్ సమ్మాన్ నిది కింద పొందే రూ.6000తో సురక్షితమైన, ఎలాంటి ఒత్తిడి లేని జీవనాన్ని గడుపుతున్నారు. "కోవిడ్ మహమ్మారి సమయంలో మేము చాలా కష్టాలు పడ్డాం. ఉచిత రేషన్, కిసాన్ సమ్మాన్ నిధి నుంచి లభించిన రూ.2వేలతోనే మేము బతకగలిగాం. ఇవి లేకపోతే మాకు బతకడం చాలా కష్టమయ్యేది."అని గుజరాత్‌లోని దాహుద్‌కు చెందిన లబ్దిదారుడు, హోసంగాబాద్‌కు చెందిన మాయా ఉయికీ చెప్పారు.

కోవిడ్ మహమ్మారి సమయంలో కూడా కోట్ల మంది పేద ప్రజలు విశ్వాసంతో, గౌరవ ప్రదంగా జీవించగలిగారంటే దానికి కారణం ప్రభుత్వం పేదలకు ఇచ్చిన ప్రాముఖ్యత వల్లనే. ఆగస్ట్ తొలి వారంలో, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గుజరాత్, ఉత్తర ప్రదేశ్, మధ్య ప్రదేశ్‌లకు చెందిన లబ్దిదారులతో సమావేశయ్యారు. కరోనా కష్టసమయంలో ప్రభుత్వ పథకాలు ఎలా విజయవంతమయ్యాయో లబ్దిదారుల ముఖాలపై విరబూసిన చిరునవ్వులే సాక్ష్యాలుగా నిలిచాయి.

దేశంలో కోవిడ్ మహమ్మారి విజృంభించిన తొలి రోజు నుంచి ప్రభుత్వం పేదలకే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తూ వచ్చింది. అది వారికి ఉచితంగా రేషన్ అందించడం ద్వారానైనాలేదా ఉపాధి కల్పించడం ద్వారానైనా.

## ఆపదలో ఉన్న వారిని ఆదుకుంటోన్న ప్రభుత్వం



కోవిడ్ సమయంలో రూ.2 లక్షల కోట్లకుపైగా వ్యయంతో **80 కోట్ల** మందికి పైగా ప్రజలకు ఉచిత రేషన్

అందరికీ టీకా –ఉచితంగా **50 కోట్లకు** పైగా ప్రజలకు కోవిడ్ టీకాలు

8 కోట్లకు పైగా కుటుంబాలకు ఎల్‌పీజీ కనెక్షన్లు. **2 కోట్లకు** పైగా కుటుంబాలకు పక్కా ఇళ్లు

జన్ ధన్ ఖాతాల ద్వారా **41 కోట్ల** మందికి పైగా పౌరులకు బ్యాంకింగ్, సామాజిక భద్రతా ప్రయోజనాలు

- కోవిడ్ సమయంలో 20 కోట్ల మంది మహిళల జన్-ధన్ అకౌంట్లలోకి రూ.30 వేల కోట్లకు పైగా బదిలీ
- స్వనిధి పథకం కింద 23 లక్షలకు పైగా వీధి వర్తకులకు రూ2,300 కోట్లు
- 11 కోట్లకు పైగా ఇళ్లకు మరుగుదొడ్ల నిర్మాణం
- కిసాన్ సమ్మాన్ నిధి కింద ఇప్పటి వరకు 11.4 కోట్లకు పైగా రైతు కుటుంబాలకు రూ.1.5 లక్షల కోట్లు అందజేత
- ఆయుష్మాన్ భారత్ కింద 50 కోట్లకు పైగా ప్రజలకు రూ.5 లక్షల వరకు ఉచిత వైద్యం

## ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రసంగంలో ముఖ్యాంశాలు

- ఈ ఉచిత రేషన్ పథకం పేదలకు దుర్గతిని తగ్గించి వారిలో విశ్వాసాన్ని నింపుతుంది. ఎటువంటి విపత్తు ముంచుకొచ్చినప్పటికీ కూడా దేశం తన వెన్నంటే ఉందని పేదలు భావించాలి.
- వలస లబ్దిదారులకు ఆహార భద్రతను బలోపేతం చేసేందుకు, ఇప్పటి వరకు 33 రాష్ట్రాలలో, కేంద్ర పాలిత ప్రాంతాలలో ఒక దేశం-ఒక రేషన్ కార్డు పథకాన్ని అమల్లోకి తెచ్చాం. కొత్త టెక్నాలజీని వాడుకుంటూ ఈ వ్యవస్థ ద్వారా కోట్ల కొద్దీ నకిలీ లబ్దిదారులను ఏరివేశాం.
- దేశంలో చౌక రేషన్ పథకాల బడ్జెట్, పరిధి ప్రతేడాది పెరుగుతూ వచ్చినప్పటికీ, ఆకలి, పోషకాహార లోపం అదే దమాషాలో తగ్గలేదు. దీనికి ప్రధాన కారణం సరియైన డెలివరీ వ్యవస్థ లేకపోవడమే. ఈ పరిస్థితిని మార్చడం కోసం 2014వ సంవత్సరం నుంచి సరికొత్త కృషి మొదలైంది.
- ఈ పథకం ఆవిష్కరించిన తర్వాత, అంతకుముందు కంటే లబ్దిదారులకు రెండింతల కంటే ఎక్కువ రేషన్‌ను అందిస్తున్నాం. కరోనా మహమ్మారి సమయంలో రూ.2 లక్షల కోట్లకు పైగా వెచ్చించి 80 కోట్ల మందికి పైగా ప్రజలకు ఉచిత రేషన్ అందించాం.
- పేద ప్రజలకు సాధికారత కల్పించేందుకు, వారిని బలోపేతం









చేసేందుకు ఇటీవల కాలంలో నిజమైన, అర్థవంతమైన ప్రయత్నాలు ప్రారంభమయ్యాయి.

- విద్య, వైద్య సౌకర్యాలతో పాటు గౌరవం లభించేటట్లు చూడటానికి నిరంతర ప్రయత్నాలు అవసరం. ఆయుష్మాన్ యోజన, ఆర్థికంగా బలహీనమైన వర్గాల వారికి రిజర్వేషన్‌లు, రహదారులు, ఉచిత గ్యాస్ కనెక్షన్లు, ఉచిత విద్యుత్ సౌకర్యం, ముద్ర యోజన, స్వనిధి యోజన వంటి పథకాలు పేదలకు గౌరవ ప్రదమైనటువంటి జీవన మార్గాన్ని సూచిస్తున్నాయి.

ఉత్తర ప్రదేశ్ లబ్దిదారులతో ప్రధాన మంత్రి మాట్లాడిన పూర్తి ప్రసంగాన్ని ఈ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి వినొచ్చు

మధ్య ప్రదేశ్ లబ్దిదారులతో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జరిపిన సంభాషణలను ఈ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి వినండి.

# ఉజ్వల 2.0 కొత్త దశ ప్రారంభం




ప్రధాన మంత్రి ఉజ్వల యోజన కేవలం ఒక పథకం మాత్రమే కాదు, కాలక్రమేణా పేద ప్రజల జీవితాలలో వెలుగులు తెచ్చే ఉద్యమాల్లో ఇది ఒక భాగంగా మారింది. దీనిని గుర్తించిన కేంద్ర ప్రభుత్వం, ఉజ్వల పథకం తొలి దశలో మిగిలిపోయిన వారి కోసం ఉజ్వల 2.0ను తీసుకొచ్చింది. ఉజ్వల పథక ప్రయోజనాలు దేశంలో 99.6 శాతం జనాభాకు చేరువయ్యాయి. ప్రస్తుతం మిగిలిపోయిన ఆ 0.4 శాతం జనాభాను కూడా ప్రభుత్వం చేరుకోవాలనుకుంటోంది. ఈ సారి బడ్జెట్‌లో కొత్తగా కోటి కనెక్షన్లను ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. నగరాల్లో శాశ్వత చిరునామా లేని కారణంగా ఉజ్వల పథకం కిందకు రాని వారికి, ఈ ఏడాది బడ్జెట్‌లో కొత్తగా కోటికి పైగా కనెక్షన్లు ఇవ్వాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నట్టు ఆగస్టు 10న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రకటించారు. 2016లో ఉజ్వల యోజన 1.0 ప్రారంభమైనప్పుడు, దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న 5 కోట్ల మంది మహిళలకు ఎల్‌పీజీ కనెక్షన్లను అందించాలని లక్ష్యంగా పెట్టుకుంది.

ఆ తర్వాత, 2018 ఏప్రిల్‌లో ఈ పథకాన్ని పలు కేటగిరీలకు చెందిన మహిళలకు అంటే ఎస్సీ, ఎస్టీ, పీఎంఏవై, ఏఏవై, అత్యంత వెనుకబడిన తరగతులు, టీ కార్మికులు, అటవీ నివాసితులు, ద్వీపవాసులకూ విస్తరించింది. అంతేకాక ఎల్‌పీజీ కనెక్షన్లు అందించే లక్ష్యాన్ని కూడా 8 కోట్లకు సమీక్షించింది.

ప్రధాన మంత్రి పూర్తి ప్రసంగాన్ని, సంభాషణను వినాలంటే ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి..

## విత్తనం నుంచి మార్కెట్ వరకు స్వావలంబన సాధనకు కిసాన్ సమ్మాన్ నిధి

**ప్రతికూల వాతావరణంలో కూడా రైతులకు సాధికారత కల్పించే లక్ష్యంతో తీసుకొచ్చిన పథకం కిసాన్ సమ్మాన్ నిధి. ఆగస్ట్ 9న కిసాన్ సమ్మాన్ నిధి కింద 9వ వాయిదాను ప్రభుత్వం విడుదల చేయడంతో, ఇప్పటి వరకు దేశంలోని 11 కోట్ల మందికి పైగా రైతుల ఖాతాల్లోకి రూ.1.5 లక్షల కోట్లకు పైగా బదిలీ చేశారు. కోవిడ్ కాలంలో ప్రతి ఒక్కటి మూతపడిన సమయంలో, ప్రభుత్వం అందించిన రూ.2 వేలు నుంచి రూ.4 వేలు రైతులకు ఎంతో ఉపయోగకరంగా మారాయి.**

గ్లోబల్ మహమ్మారి కరోనాతో ప్రభావితమైన వారిని ఆదుకోవడం కోసం ఏప్రిల్ 2020న ప్రధాన మంత్రి గరీబ్ కల్యాణ్ అన్న యోజనను ప్రభుత్వం ఆవిష్కరించింది. దీని కింద 80 కోట్ల మందికి ఉచితంగా రేషన్ ఇచ్చింది. కోవిడ్‌కు ముందు, కోవిడ్ సమయంలో ప్రభుత్వం తీసుకున్న పలు చర్యల వల్ల ప్రతి ఒక్కరికీ రేషన్, పోషకాహారం అందించే లక్ష్యం సాకారమైందని ఒడిశా కటక్‌లోని నియాలికి చెందిన రైతు జోగేంద్ర నాథ్ దాస్ అన్నారు. అదేవిధంగా ప్రభుత్వం తీసుకునే కార్యక్రమాలు మధ్యవర్తులను తొలగిస్తున్నాయని రాజస్తాన్‌కు చెందిన కమలేశ్ కుమార్ మాలి తెలిపారు. విత్తనాలు, ఎరువులు కొనేందుకు నగదును ప్రభుత్వం నేరుగా రైతుల ఖాతాల్లోకే జమ చేసింది. కోవిడ్ సమయంలో, వ్యవసాయం పట్ల శ్రద్ధ వహించడమే కాకుండా, వారి ఖర్చులను కూడా ప్రభుత్వమే భరించింది. ■

ప్రధాన మంత్రి పూర్తి ప్రసంగాన్ని, సంభాషణను వినాలంటే ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి..



కేబినెట్ నిర్ణయాలు

# ప్రభుత్వ ప్రాధాన్యతలు - మహిళలకు గౌరవం, విద్య

పాఠశాల విద్యను అందరికీ సమానంగా అందించడం, మహిళల గౌరవాన్ని కాపాడటం కేంద్ర ప్రభుత్వ ప్రధాన ధ్యేయాలలో ఒకటి. ఈ యోచనతోనే, కేబినెట్ ఆగస్టు 4న పలు కీలక నిర్ణయాలు తీసుకుంది.

● **నిర్ణయం:** సార్వత్రిక విద్యను సాధించాలనే లక్ష్యంతో సమగ్ర శిక్ష యోజనను కొనసాగించేందుకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది.

● **ప్రభావం:** ఐక్యరాజ్యసమితి సుస్థిరమైన అభివృద్ధి లక్ష్యాలను చేరుకోవడం కోసం అందరికీ సమానమైన, సమ్మిళిత తరగతి గది వాతావరణాన్ని అందించడానికి నూతన విద్యా విధానం సాయం చేస్తుంది. విద్యార్థులకు నైపుణ్యాలు అందించడంపై ఇది ఎక్కువగా దృష్టిసారిస్తుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన పలు మంత్రిత్వ శాఖలు, అభివృద్ధి సంస్థల సహకారంతో సమర్థవంతమైన విధానాన్ని ఈ పథకం కలిగి ఉంటుంది. నైపుణ్యాభివృద్ధి, ఔత్సాహిక మంత్రిత్వ శాఖతో కలిసి వృత్తి విద్యా వ్యవస్థను విస్తరిస్తారు. నైపుణ్యాల అభివృద్ధికి ఇతర మంత్రిత్వ శాఖలు నిధులు అందిస్తాయి.

- ఏప్రిల్ 1,2021 నుంచి మార్చి 31, 2026 వరకు ఐదేళ్ల పాటు ఈ పథకాన్ని అమలుచేస్తారు. దీని కోసం రూ.2 లక్షల 94 వేల కోట్లు వెచ్చిస్తారు.
- 1.16 లక్షల పాఠశాలలు, 15.6 కోట్లకు పైగా విద్యార్థులు, ప్రభుత్వ పాఠశాలలకు చెందిన 57 లక్షల మంది అధ్యాపకులు ఈ పథకం కిందకు వస్తారు.
- పిల్లల ప్రయోజనాలే ప్రధానంగా చేపట్టే కార్యక్రమాలన్నింటినీ నిర్దేశిత సమయంలో ప్రత్యక్ష ప్రయోజనాల బదిలీ(డిబిటి) ద్వారా విద్యార్థులకు అందుబాటులోకి తెస్తుంది.

● **నిర్ణయం:** మహిళల గౌరవాన్ని కాపాడేందుకు కట్టుబడి ఉన్న కేంద్ర ప్రభుత్వం, ఫాస్ట్ ట్రాక్ స్పెషల్ కోర్టుల కోసం కేంద్ర ప్రాయోజిత పథకాన్ని కొనసాగిస్తున్నట్టు ప్రకటించింది.

● **ప్రభావం:** మహిళలు, పిల్లల రక్షణకు కేంద్ర ప్రభుత్వం ఎల్లవేళలా అత్యంత ప్రాధాన్యతను ఇస్తూ వస్తోంది. బాలికలకు సాధికారత కల్పించే దిశలో భాగంగా, ప్రభుత్వం 'బేటీ బచావో, బేటీ పఢావో' వంటి పలు కార్యక్రమాలను ప్రారంభించింది.

12 ఏళ్ల కంటే తక్కువ వయసున్న పిల్లలపై, 16 ఏళ్ల కంటే తక్కువ వయసున్న మహిళలపై అత్యాచారాలు జరగడం యావత్తు దేశాన్ని దిగ్భ్రాంతికి గురిచేస్తోంది. ఈ తరహా సంఘటనలు, సుదీర్ఘకాలంగా సాగుతోన్న నిందితులపై విచారణలను దృష్టిలో ఉంచుకుని, లైంగిక నేరాల బాధితులకు వెనువెంటనే ఊరట కల్పించేందుకు ఒక ప్రత్యేక న్యాయ వ్యవస్థను ఏర్పాటు చేయాల్సినవసరం ఏర్పడింది.

ఈ తరహా వ్యాజ్యాలను త్వరితగతిన విచారణ జరిపి, పరిష్కరించేందుకు మరింత కఠినమైన నిబంధనలను తీసుకురావడం కోసం కేంద్ర ప్రభుత్వం 'క్రిమినల్ లా(సవరణ) చట్టం, 2018'ను తీసుకొచ్చింది. అత్యాచారాలకు పాల్పడిన వారికి మరణ శిక్ష విధించే కఠినమైన దండనలు దీనిలో ఉన్నాయి.

- 389 ప్రత్యేక పోక్సో కోర్టులు సహా 1023 ఫాస్ట్ ట్రాక్ స్పెషల్ కోర్టులకు రెండేళ్ల పొడిగింపు కల్పిస్తుంది. మార్చి 31, 2023 వరకు ఈ పథకం కొనసాగుతుంది.
- రూ.1,572 కోట్లకు పైగా ఆర్థిక వ్యయాన్ని దీనిపై ఖర్చు చేయనున్నారు. దీనిలో కేంద్ర వాటా నిర్భయ ఫండ్ నుంచి అందుబాటులో ఉంటుంది.
- లైంగిక నేరాల బాధితులకు త్వరితగతిన న్యాయం అందించడంతో పాటు లైంగిక నేరాల కట్టడిలాగా ఇది ఉపయోగపడుతుంది.
- అత్యాచారాలకు సంబంధించిన కేసులను తగ్గించేందుకు, పోక్సో చట్టం తాలుకూ పెండింగ్ కేసుల భారాన్ని న్యాయవ్యవస్థలపై తగ్గించేందుకు సాయం చేస్తుంది. ■

కేబినెట్ నిర్ణయాలకు సంబంధించిన పూర్తి వీడియోను చూడాలనుకుంటే ఈ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి..

# ప్రజల భాగస్వామ్యంతో సామూహిక ఉద్యమం



**ఏ దేశ శ్రేయస్సు అయినా ఆ దేశ ప్రజల నుంచే వస్తుంది. ప్రజల శ్రేయస్సు వారికి సరియైన పోషకాహారం అందించడంపై ఆధారపడి ఉంటుంది. భారత దేశం పోషకాహార లోపం నుంచి విముక్తి పొందాలంటే, పోషకాహార లోపం గురించి సామూహిక ఉద్యమాలు, వాటిల్లో ప్రజల భాగస్వామ్యం తప్పనిసరి. 2018 నుంచి పోషకాహార లోపం గురించి ప్రజా ఉద్యమాలు ప్రతి ఏడాది సెప్టెంబర్ నెలలో జరుగుతున్నాయి. ఈ ఉద్యమాలు 2022 నాటికి దేశాన్ని పూర్తిగా పోషకాహార లోపం నుంచి బయటపడేయనున్నాయి.**

"సోదరి గన్వాడి నన్ను దగ్గర్లోని డిస్పెన్సరీకి వెళ్లమని సూచించింది. ఆ మందులు వాడిన తర్వాత నేను, నా బిడ్డ మంచిగా అవుతామని చెప్పింది. నన్ను ఇక్కడికి పంపినందుకు గన్వాడి సోదరికి నేను ఎంతో రుణపడి ఉంటాను"అని ఢిల్లీకి చెందిన బినో దేవి ఆనంద భాష్పాలతో కృతజ్ఞతలు చెప్పింది. ఎందుకంటే తన లాంటి మహిళలకు ఇలాంటి సౌకర్యాలు అందుబాటులో ఉంటాయనే విషయమే అసలు బినోదేవికి తెలియదు. మరో లబ్దిదారి షబ్నం ఏం చెప్పారంటే, ఎక్కడైతే తన పేరును నమోదు చేసుకుందో, ఆ అంగన్‌వాడీ కేంద్రానికి తాను వెళ్లినట్టు తెలిపింది. అక్కడ తాను మందులతో పాటు పోషకాహారం గురించి అవసరమైన సమాచారమంతా పొందినట్టు పేర్కొంది. అనుపమ కూడా ఇదే అనుభవాన్ని పంచుకుంది. అంగన్‌వాడీకి వెళ్లిన తర్వాతనే తాను, తన బిడ్డ ఏం తినాలో తమకు తెలిసిందని చెప్పింది. "అంగన్‌వాడీ సోదరి ఇచ్చిన సూచన మేరకు నేను ఆ కేంద్రాన్ని సందర్శించాను, అక్కడ నాకు ఏ మందులు వాడాలి, ఎలాంటి ఆహారం తీసుకోవాలి వంటి కీలకమైన సమాచారమంతా లభించింది" అని మరో లబ్దిదారి కుసుమ్ తెలిపింది. 2018లో జాతీయ పోషకాహార ప్రచారోద్యమం ప్రారంభమైనప్పటి నుంచి లక్షల మంది పిల్లలు, గర్భిణీలు, పిల్లలకు పాలిచ్చే తల్లులు ఈ ప్రతిష్టాత్మకమైన కార్యక్రమం వల్ల ఎంతో లబ్ది చెందారు. ప్రజల భాగస్వామ్యంతో ఇది ఇప్పుడు ఒక ప్రజా ఉద్యమంగా ప్రారంభమైంది.

2022 నాటికి దేశాన్ని పోషకాహార లోపం నుంచి బయట పడేయాలని కేంద్ర ప్రభుత్వం ఈ పోషకాహార కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. ఈ ఏడాది సెప్టెంబర్ 1 నుంచి 7వ తేదీ వరకు జాతీయ పోషకాహార వారంగా నిర్వహించనున్నారు. పోషకాహార లోపానికి సంబంధించిన సమస్యలు ప్రధానాంశంగా ప్రతి ఏడాది జాతీయ పోషకాహార వారానికి ఒక ఇతివృత్తం ఉంటుంది. 'ప్రతి జీవితం పోషకాహారం ద్వారా ప్రకాశించెను' అనే ప్రచారం దేశంలో మారుమూల ప్రాంతాలలో కూడా ప్రతిధ్వనిస్తున్నందున ఈ కార్యక్రమం విజయవంతం అయింది.

## మేధోసంపత్తి అభివృద్ధికి పోషకాహారం తప్పనిసరి

2015–16లో నిర్వహించిన జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే–4లో దేశంలో 38 శాతం మంది పిల్లల్లో ఎదుగుదల ఆగిపోయింది. అదే సమయంలో 21 శాతం మంది పిల్లలు ఎత్తుకు తగ్గ బరువు లేరు. అదేవిధంగా 35 శాతానికి పైగా పిల్లలు తక్కువ బరువున్నారు. 50 శాతానికి పైగా గర్భిణీలు, గర్భవంతులు కాని మహిళలలో రక్తహీనతను గుర్తించారు. ఈ ఆరోగ్య సమస్యలన్నింటి నుంచి గట్టెక్కించేందుకు సరికొత్త లక్ష్యాలతో నీతి ఆయోగ్ 2017లో జాతీయ పోషకాహార విధానాన్ని

రూపొందించింది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మార్చి 8, 2018న రాజస్తాన్‌లోని ఝున్‌ఝును జిల్లా నుంచి పోషణ్ అభియాన్‌ను ఆవిష్కరించారు.

దేశంలోని పిల్లలు, విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటేనే తమ పూర్తి సామర్థ్యాలను ప్రదర్శించగలుగుతారనేదే ఈ సంపూర్ణ పోషకాహార ప్రచారం వెనకున్న ఉద్దేశం. ''దేశానికి, పోషకాహారానికి చాలా దగ్గర సంబంధం ఉంది. మనకు ఒక నీతి వాక్యం ఉంది అదేమిటంటే 'యథా అన్నం తథా మన్నం' అంటే మన మానసిక, మేథో అభివృద్ధి మనం తినే ఆహారంపైనే ఆధారపడి ఉంటుంది. "అని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చెప్పారు. కడుపులో ఉన్నప్పుడు, చిన్నతనంలో బిడ్డకు మెరుగైన పోషకాహారం అందితే, ఆ బిడ్డ మానసిక అభివృద్ధి మెరుగ్గా ఉంటుందని, ఆరోగ్యంగా ఉంటారని ఆరోగ్య నిపుణులు కూడా నమ్ముతారు. పిల్లలకు, తల్లికి ఇద్దరికీ పోషకాహారం ఎంతో అవసరం. పోషకాహారం అంటే ఏం తింటున్నారు,ఎన్నిసార్లు తింటున్నామన్నది కాదు. సరియైన పోషకాలతో ఆహారం అందుతుందా లేదా అన్నది పోషకాహారం.

పోషణ్ అభియాన్ చిన్నారుల్లో ఎదుగుదల లేకపోవడం, పోషకాహార లేమి, పిల్లలు, మహిళలు, కౌమర దశ బాలికల్లో రక్తహీనత, తక్కువ బరువుతో శిశువులు పుట్టడాన్ని ప్రతి సంవత్సరం 2 శాతం, 2 శాతం, 3 శాతం, 2 శాతం నిరోధిస్తోంది. పిల్లలు ఎదుగుదల నిలిచిపోవడాన్ని 22 శాతానికి తగ్గించాలని ఇది లక్ష్యంగా పెట్టుకుంది. 10 కోట్ల మంది పిల్లలు, మహిళలకు ప్రయోజనం చేకూర్చాలనే లక్ష్యంతో రూ.9 వేల కోట్లకు పైగా బడ్జెట్‌ను కేటాయించింది. క్షేత్రస్థాయిలో ఈ ప్రచారాన్ని అమలు చేయడం కోసం అంగన్‌వాడీ కేంద్రాలు పనిచేస్తున్నాయి. దీంతో పాటు, ప్రతి జిల్లాలో పోషకాహార వనరుల కేంద్రాలు, పోషకాహార గార్డెన్లను ఏర్పాటు చేసింది.

**నూతన విద్యా విధానంలో పోషకాహార ప్రాధాన్యత తెలపడం..**

కేంద్ర ప్రభుత్వం నూతన విద్యా విధానంలో పిల్లల మానసిక ఆరోగ్యానికి కూడా అత్యంత ప్రాధాన్యత ఇచ్చింది. " పిల్లలలో 85 శాతం నుంచి 90 శాతం మంది మానసిక ఎదుగుదల 6 ఏళ్ల వయసులోనే జరుగుతుంది. ఇలాంటి సమయంలో, పిల్లలకు పోషకాహారాన్ని అందివ్వడం అత్యంత అవసరం. ప్రస్తుతం పాఠశాల మెనూలో అల్పాహారాన్ని కూడా చేర్చాం. గుడ్లు లేదా డ్రై ఫ్రూట్స్, ఫ్రూట్స్ వంటి వాటిని ఇవ్వడం తప్పనిసరి చేశాం''అని నూతన విద్యా పాలసీని రూపొందించిన కమిటీ సభ్యుడు డాక్టర్ రామ్ శంకర్ కురీల్ తెలిపారు.

**పెద్దల్ని కూడా సంరక్షించడం...**

2036 నాటికి భారత్‌లో 22.74 కోట్ల మంది పెద్ద వారు ఉంటారని తాజా నివేదికలు చెప్పాయి. అంటే మొత్తం జనాభాలో వీరు 14.9

## ప్రధాన మంత్రి మాతృ వందన యోజన

ప్రధాన మంత్రి మాతృ వందన యోజన లేదా ప్రసూతి ప్రయోజన పథకాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రారంభించింది. ఈ పథకం కింద, గర్భిణీలకు, తొలి బిడ్డకు జన్మనిచ్చిన తర్వాత పాలిచ్చే తల్లులకు పోషకాహార అవసరాలను తీర్చడానికి రూ.6 వేల ఆర్థిక సాయాన్ని అందిస్తుంది.



84 లక్షల మందికి పైగా లబ్ధిదారులకు జూన్ 30 వరకు **రూ.2900 కోట్ల** మొత్తాన్ని అందించింది.

## ఆహార భద్రత

ప్రజలకు ఆహారం, పోషక భద్రత లభించేలా సరసమైన ధరల్లో తగినంత పరిమాణంలో ఆహార ధాన్యాలను అందించడమే దీని లక్ష్యం. అత్యంత పేదవారు, మహిళలు, పిల్లల అవసరాలను తీర్చడానికి ఇది ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తుంది. పోషకాహారం కోసం ప్రపంచ ఆహార దినోత్సవం సందర్భంగా 2020లో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దేశానికి 17 రకాల బయో కల్చర్డ్ విత్తనాలను అందించారు.



కోవిడ్ సమయంలో 80 కోట్ల మంది పేద ప్రజలకు ఉచితంగా **రూ.2 లక్షల కోట్లకు** పైగా విలువైన ఆహార ధాన్యాలను పంపిణీ చేశారు.

## జల్ జీవన్ - పారిశుద్ధ్య మిషన్

ప్రతి ఇంటికి స్వచ్ఛమైన మంచినీటిని అందించాలని జల్ జీవన్ మిషన్ కోరుతోంది. అంతేకాక పరిశుభ్రత మిషన్ కింద యుద్ధ ప్రాతిపదికన మరుగుదొడ్ల నిర్మాణం జరుగుతోంది.

## మధ్యాహ్న భోజన పథకం..

పిల్లలలో పోషక స్థితిని మెరుగుపరిచేందుకు మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించింది. దీని కింద, ప్రతి ప్రభుత్వం, ప్రభుత్వ గుర్తింపు ఉన్న ప్రాథమిక పాఠశాల, ప్రాథమిక ఉన్నత పాఠశాలలు కనీసం 200 రోజుల పాటు రోజుకు కనీసం 300 కేలరీల ప్రొటీన్, 8 నుంచి 12 గ్రాముల చొప్పున ఎనర్జీని పిల్లలకు ఇస్తున్నాయి.

"

**పిల్లలకు, గర్భిణీలకు, పాలిచ్చే తల్లులకు అవసరమైన పోషకాహారం అందివ్వడానికి ఎల్లవేళలా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రాధాన్యత ఇస్తారు. పోషకాహార లోపాన్ని నిర్మూలించడంలో 2018లో ప్రధాని మోదీ ఆవిష్కరించిన పోషణ్ అభియాన్ అసాధారణమైన పాత్ర పోషిస్తోంది.**

**అమిత్ షా, హోమ్ మంత్రి**

# పోషణ్ ప్రచారం యొక్క పురోగతి

2015–16 జాతీయ ఆరోగ్య సర్వే ప్రకారం, 5 ఏళ్ల లోపు ఉన్న పిల్లలలో సన్నగా, బక్కచిక్కిపోయి ఉన్న పిల్లలు 21 శాతంగా ఉండేవారు. 2019–20 సర్వే నాటికి ఈ సంఖ్య 17.3 శాతానికి తగ్గింది. అదేవిధంగా ఇదే కాలంలో తీవ్రంగా పోషకాహార లోపంతో బాధపడే వారి సంఖ్య 7.4 శాతం నుంచి 4.9 శాతానికి తగ్గిపోయింది.

- ఈ కార్యక్రమం దశల వారీగా అన్ని రాష్ట్రాలు, జిల్లాలలో అమలైంది. 2017–18లో 315 జిల్లాలు, 2018–19లో 235 జిల్లాలు, 2019–20లో మిగిలిన జిల్లాల్లో అమల్లోకి వచ్చింది.
- సెప్టెంబర్ 2018లో పోషణ్ మాహ్‌లో భాగంగా జరిగిన 22 లక్షలకు పైగా కార్యక్రమాల్లో 25 కోట్ల మందికి పైగా ప్రజలు పాల్గొన్నారు.
- మార్చి 2019లో పోషణ్ పఖ్వాడాలో భాగంగా జరిగిన 82.75 లక్షల కార్యక్రమాల్లో 44.8 కోట్ల మంది ప్రజలు పాల్గొన్నారు. సెప్టెంబర్ 2019 పోషణ్ మాహ్‌లో ప్రజా ఉద్యమాలకు సంబంధించి 3.6 కోట్లకు పైగా కార్యక్రమాలు జరిగాయి.
- పోషకాహార లోపాన్ని నిర్మూలించేందుకు అన్ని మంత్రిత్వ శాఖలు కలిసి పనిచేస్తున్నాయి. మూడు నెలలకు ఒకసారి రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులు, జిల్లాల కలెక్టర్లు పోషకాహారంపై ప్రత్యేక సమీక్ష చేపడతారు.
- 22 రాష్ట్రాలలో 50కి పైగా ప్రాజెక్టులను నిర్వహించారు. సంబంధిత కార్యక్రమాలను నిర్వహించేందుకు ప్రతి జిల్లాకు రూ.27.85 లక్షలు కేటాయించారు.

## 01 అక్టోబర్ 2020 - 15 మార్చి 2021

| 10.9 లక్షల | 51.7 లక్షల మంది | 75.5 లక్షల మంది |
| --- | --- | --- |
| కార్యక్రమాలు నిర్వహణ | వయోజన పురుషులు | వయోజన స్త్రీలు |






### మిషన్ పోషకాహారం 2.0 : పోషకాహార లోపాన్ని కూకటి వేళ్లతో సహా నిర్మూలించడమే లక్ష్యం

కోవిడ్ సమయంలో అన్ని కార్యక్రమాలు ఎక్కడికక్కడ స్తంభించినప్పుడు, పోషకాహార ప్రచారంపై కూడా ప్రభావం చూపింది. అయినప్పటికీ, పోషకాహార ప్రచారానికి సంబంధించిన కార్యక్రమాలను పర్యవేక్షించేందుకు న్యూట్రిషన్ ట్రాకర్ యాప్‌తో దేశవ్యాప్తంగా పోషకాహార సంబంధిత వంటకాల పోటీలు నిర్వహించారు. "భారతీయ కృషి కోష్" రూపంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. దీంతో స్థానిక ఆహారం, పండ్లు, కూరగాయల ప్రకారం పోషక ప్రణాళికను సిద్ధం చేసుకోవచ్చు. లక్ష్యాలను చేరుకునేందుకు అవసరమైన మార్పును తీసుకొచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం మిషన్ పోషణ్ 2.0ను ఆవిష్కరించింది. 2021–22 బడ్జెట్‌లో ఈ పథకాన్ని ప్రకటించిన ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, "పోషకాలను పెంచడంతో పాటువాటి సరఫరాను, అందుబాటును మెరుగుపర్చేందుకు, అనుబంధ పోషకాహార కార్యక్రమం, పోషణ్ అభియాన్, మిషన్ పోషణ్ 2.0ను ప్రభుత్వం ఆవిష్కరిస్తుంది"అని తెలిపారు.

మహిళా, శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖకు కేటాయించిన రూ.24,435 కోట్లలో సాక్షం అంగన్‌వాడీలు, పోషణ్ 2.0కి రూ.20,105 కోట్లను అందించారు. దేశవ్యాప్తంగా 112 జిల్లాలో ఈ పథకం ప్రారంభమైంది.

శాతంగా ఉంటారని అంచనా. దేశంలో అన్ని వయసుల వారికి మెరుగైన జీవితాన్ని అందించాలని కేంద్ర ప్రభుత్వం నిర్దేశించుకుంది. పోషకాహార లోపం ఉన్న వృద్ధులకు, అవసరమైన వయోవృద్ధులకు సాయం చేసేందుకు కీలకమైన చర్యలు తీసుకుంది. వయోవృద్ధుల కోసం కేంద్ర ప్రభుత్వం పోషకాహార ప్రచార పథకాన్ని ప్రారంభించింది. ఈ పథకం కింద, తీవ్ర పోషకాహార లోపంతో బాధపడుతోన్న వయో వృద్ధులకు పోషక ఆహారాన్ని అందించనుంది. లక్షల మంది వయో వృద్ధులకు పోషకాహారాన్ని సరఫరా చేసేందుకు కేంద్ర ప్రభుత్వం 55 వేల కేంద్రాలను ఏర్పాటు చేయాలనుకుంటోంది. దీనిలో వచ్చే మూడు లేదా నాలుగేళ్లలో వెయ్యి మున్సిపాలిటీలు, 10 వేల గ్రామ పంచాయతీలు పాలుపంచుకోవాలని ఈ పథకం ప్రతిపాదించింది. వయో వృద్ధులకు పోషకాహారాన్ని అందించే ప్రచారానికి తొలి దశలో ప్రభుత్వం రూ.39.60 కోట్లను ఇప్పటికే కేటాయించింది.

పోషకాహార లోపంతో కేవలం భారత్ మాత్రమే కాక, ప్రపంచంలోని చాలా దేశాలు ఈ సమస్యతో బాధపడుతున్నాయి. 17 సమ్మిళిత అభివృద్ధి లక్ష్యాలలో(ఎస్‌డీజీల్లో) రెండు లక్ష్యాలు.. ఒకటి ప్రజల ఆకలిని తీర్చడం, రెండు ఆరోగ్యకరమైన జీవనాన్ని, సంక్షేమాన్ని ప్రోత్సహించడం. ఎస్‌డీజీ గోల్ 2.2 ప్రకారం అన్ని రకాల పోషకాహార లోపాలను 2030 నాటికి నిర్మూలించాల్సి ఉంది. దీనిలో 2025నాటికి 5 ఏళ్ల లోపు ఉన్న పిల్లలో తక్కువ ఎత్తు, ఎత్తుకు తగ్గ బరువు లేకపోవడాన్ని తగ్గించడం, యుక్త వయసు బాలికలకు, గర్భిణీలకు, పాలిచ్చే తల్లులకు, వయో వృద్ధులకు పోషకాహార అవసరాలను అందివ్వడం చేయాలని అంతర్జాతీయంగా నిర్దేశించుకున్న లక్ష్యాలలో ఉన్నాయి. మిషన్ పోషణ్ 2.0 ద్వారా 2018లో భారత్‌లో తొలిసారి ప్రారంభమైన జాతీయ పోషకాహార మిషన్ దిశగా ప్రస్తుతం భారత్ వేగంగా ముందుకు పయనిస్తోంది. ■

# అందరితో కలిసి, అందరి వికాసానికీ... కొత్త కోణం

**సమాజంలో అన్ని వర్గాల ప్రజలకు సమాన న్యాయం చేకూరుస్తూ, వారిని ప్రధాన ఆర్థిక స్రవంతిలోకి తీసుకురావాలనే లక్ష్యంతో, కేంద్ర ప్రభుత్వం ఇతర వెనుకబడిన తరగతుల సాధికారతకు సరికొత్త కార్యక్రమాన్ని చేపట్టింది. ఇది వెనుకబడిన తరగతుల జాబితాను నిర్ణయించే హక్కును రాష్ట్రాలకు కల్పిస్తుంది. సమాఖ్య విధానాన్ని బలోపేతం చేసేందుకు పార్లమెంట్ ఉభయ సభలు రాజ్యాంగ సవరణ బిల్లుకు ఆమోదం తెలిపాయి.**

సామాజిక న్యాయ సమస్యలను తొలగిస్తూ చట్టాలను చేయడంలో ఈ పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు చారిత్రాత్మకంగా నిలిచాయి. వర్షాకాల సమావేశాలు చివరి రోజు రాజ్యసభ ఇతర వెనుకబడిన తరగతుల రిజర్వేషన్(127వ రాజ్యాంగ సవరణ) బిల్లును ఆమోదించింది. ఈ బిల్లు ఆమోదం పొందడంతో, సామాజికంగా, విద్యాపరంగా వెనుకబడిన తరగతుల జాబితాను ఇక ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వాలే రూపొందిస్తాయి. 2018కి ముందు వరకు కూడా రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలే తమ సంబంధిత ఓబీసీ జాబితాను సిద్ధం చేసుకునేవి, కానీ ఆ తర్వాత అది ఆగిపోయింది. కానీ ప్రస్తుతం 127వ రాజ్యాంగ సవరణ బిల్లు అవసరం పడటంతో, ఇతర వెనుకబడిన తరగతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని, కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగానికి సవరణ చేయాల్సి వచ్చింది.

### సామాజిక న్యాయానికే అత్యంత ప్రాధాన్యత

ఇటీవల చేపట్టిన కేబినెట్ విస్తరణలో, 27 మంది ఓబీసీ మంత్రులను కొత్తగా చేర్చుకుంది ప్రభుత్వం. దీంతో మొత్తంగా ప్రస్తుత కేబినెట్‌లో ఉన్న మంత్రుల్లో 35 శాతం మంది ఓబీసీ వర్గానికి చెందినవారే. తన కొత్త కేబినెట్‌లో అన్ని కులాల వారికి సమాన ప్రాతినిధ్యం కల్పించేందుకు ప్రయత్నించిన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, ప్రాంతీయ-సామాజిక సమతుల్యత చేపట్టారు. దానికి ముందు, ఓబీసీ కమిషన్‌కు రాజ్యాంగపరమైన హోదాను ప్రభుత్వం కల్పించింది. ఇతర వెనుకబడిన తరగతులలో క్రీమీ లేయర్ కోసం వార్షికాదాయం పరిమితిని రూ. 6 లక్షల నుంచి రూ. 8 లక్షలకు పెంచింది.

### 22 బిల్లులు ఆమోదం

ఈ వర్షాకాల సమావేశాలకు ప్రతిపక్షాలు ఎంత అంతరాయం సృష్టించినప్పటికీ, రాజ్యసభలో ఓబీసీ రిజర్వేషన్లకు సంబంధించిన రాజ్యాంగ సవరణతో పాటు 19 బిల్లులను ప్రభుత్వం ఆమోదించింది. జూలై 19, 2021న ప్రారంభమైన సమావేశాలు, ఆగస్టు 11న నిరవధికంగా వాయిదా పడ్డాయి. ఈ సమావేశాల జరిగిన 24 రోజులలో 17 సమావేశాలు జరిగాయి. పార్లమెంట్‌లో ఉభయ సభలు 22 బిల్లులను ఈ సమావేశాలలో ఆమోదించాయి. ■



> **పార్లమెంట్ ఉభయ సభలు రాజ్యాంగ(127 సవరణ) బిల్లును ఆమోదించడం దేశానికి చారిత్రాత్మకమైన సందర్భం. సామాజిక సాధికారతకు ఈ బిల్లు మరింత బలాన్ని చేకూర్చనుంది. అణగారిన వర్గాలకు కూడా న్యాయం, అవకాశం, గౌరవాన్ని కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందనే దానికి ఈ బిల్లు ఆమోదమే నిదర్శనం.**
>
> **- నరేంద్ర మోదీ, ప్రధాన మంత్రి**

UN Security Council






## యూఎన్ఎస్‌సీ సదస్సుకు అధ్యక్షత వహించిన

# తొలి భారత ప్రధాని నరేంద్ర మోదీ

**ఐక్యరాజ్యసమితి భద్రతా మండలికి నెల రోజుల పాటు అధ్యక్షత వహించేందుకు భారత్ ఆగస్టు 1న బాధ్యతలు స్వీకరించింది. భారత్ నుంచి ఈ ప్రపంచ అత్యున్నత సంస్థకు అధ్యక్షత వహించిన తొలి ప్రధాని నరేంద్ర మోదీనే కావడం విశేషం. తాత్కాలిక సభ్య దేశంగా ఉన్న భారత్ గత ఏడాది, ప్రపంచంలోని 184 దేశాల అపూర్వమైన మద్దతుతో అత్యున్నత స్థానంలో నిలిచింది. ప్రస్తుతం భారత్ అధ్యక్షత స్థానం వహిస్తూ కీలక పాత్ర పోషిస్తోంది.**

అంతర్జాతీయ వేదికపై భారత్ చరిత్ర సృష్టించింది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ యూఎన్ భద్రతా మండలి అత్యంత కీలక సమావేశానికి అధ్యక్షత బాధ్యతలు స్వీకరించిన ఆగస్టు 9నే, 1942లో స్వాతంత్ర్య సమరంలో అత్యంత ముఖ్య ఘట్టం క్విట్ ఇండియా ఉద్యమం ప్రారంభమైంది. ప్రస్తుతం ఈ రోజు నవ భారత నిర్మాణ ఆకాంక్షలతో ముడిపడి ఉంది. భారత్ స్వాతంత్ర్య అమృత్ మహోత్సవాలను జరుపుకుంటోన్న తరుణంలో ఈ ఘనత సాధించింది. గత కొన్నేళ్లుగా భారత్ సాధిస్తోన్న మహోన్నతలకు యూఎన్ఎస్సీ అధ్యక్షత దక్కడం నిదర్శనంగా నిలుస్తోంది. వసుదైవ కుటుంబకమ్ అనే విజన్‌తో అంతర్జాతీయ వేదికపై భారత్ చేపట్టిన ఈ సరికొత్త బాధ్యతలు దేశ గౌరవాన్ని, ఉన్నతిని పెంచాయి.

ఐక్యరాజ్య సమితి భద్రతా మండలి(యూఎన్ఎస్సీ) ఉన్నత స్థాయి బహిరంగ చర్చకి అధ్యక్షత వహించిన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ 'సముద్ర భద్రతను పెంపొందించడం : అంతర్జాతీయ సహకారం అవసరం ' అనే అంశంపై వీడియో కాన్ఫరెన్సింగ్ నిర్వహించారు. ఈ సమావేశానికి దేశాధినేతలు, ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో సభ్య దేశాల ప్రభుత్వాధికారులు, యూఎన్ సిస్టమ్‌కు చెందిన ఉన్నత స్థాయి నిపుణులు, ముఖ్యమైన ప్రాంతీయ సంస్థలు పాల్గొన్నాయి. ఈ సమావేశంలో ప్రధాన నరేంద్ర మోదీ సముద్ర మన ఉమ్మడి వనరుని, మన సముద్ర మార్గాలే అంతర్జాతీయ వాణిజ్యానికి జీవనాడి అని పేర్కొన్నారు. కానీ నేడు సముద్ర భద్రతకు సంబంధించి ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటున్నామని తెలిపారు. పైరసీ, ఉగ్రవాదం కోసం సముద్ర మార్గాలు దుర్వినియోగమవుతున్నాయన్నారు. అనేక దేశాల మధ్య సముద్ర వివాదాలు ఉన్నాయి. వాతావరణ మార్పు, ప్రకృతి వైపరీత్యాలు కూడా సముద్రానికి సంబంధించిన అంశాలే. మన ఉమ్మడి సముద్ర సంపదను కాపాడేందుకు పరస్పర అవగాహన, సహకార విధానాన్ని రూపొందించాల్సి ఉంది.

"

"ఆగస్టు నెలకు యూఎన్ఎస్సీ అధ్యక్షత బాధ్యతలను మేము చేపట్టాం. ఇతర సభ్యులతో కలిసి పనిచేస్తూ ముందుకు సాగుతాం. అంతర్జాతీయ చట్టాలకు అనుగుణంగా భారత్ ఎల్లవేళలా సంయమనంతో, సంభాషణల ద్వారా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుంది."

**– ఎస్ జైశంకర్, విదేశీ వ్యవహారాల మంత్రి**

## భద్రతకే కట్టుబడి ఉన్న భారత్

సముద్ర భద్రత అనేది భారత్ ముఖ్యమైన ప్రాధాన్యతలో ఒకటి. అదేవిధంగా ఉగ్రవాదానికి అడ్డుకట్ట వేసేందుకు నిరంతరాయంగా పనిచేయడంతో పాటు, శాంతిపరిరక్షకుల భద్రతపై కూడా భారత్ దృష్టిపెట్టింది. భారత్ ఆకాంక్షలు నేడు ప్రపంచానికి మార్గదర్శకంగా, ముందుండి నడిపిస్తున్నాయని ప్రపంచం గుర్తిస్తోంది. "ఆగస్టు నెలకు యూఎన్ఎస్సీ అధ్యక్షత బాధ్యతలను మేము చేపట్టాం. ఇతర సభ్యులతో కలిసి పనిచేస్తూ ముందుకు సాగుతాం. అంతర్జాతీయ చట్టాలకు అనుగుణంగా భారత్ ఎల్లవేళలా సంయమనంతో, సంభాషణల ద్వారా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుంది. "అని యూఎన్ఎస్సీ సమావేశంలో భారత విదేశీ వ్యవహారాల మంత్రి ఎస్. జైశంకర్ తెలిపారు. "భారత్ ఉగ్రవాదాన్ని అన్ని వైపుల నుంచి వ్యతిరేకిస్తోంది. ఉగ్రవాదాన్ని ఏ సమయంలోనూ సమర్థించకూడదని మేము నమ్ముతున్నాం. అంతకుముందు వ్యవహరించిన మాదిరి మండలి లోపల,వెలుపల కూడా మేము ఉగ్రవాదంపై పోరాడుతున్నాం."అని ఐక్యరాజ్య సమితికి భారత్ శాశ్వత ప్రతినిధి అయిన టి.ఎస్ తిరుమూర్తి తెలిపారు. భారత దేశం ఎప్పటికీ కూడా జాతి ప్రయోజనాల విషయంలో అసలు రాజీపడబోదని విషయాన్ని ప్రపంచం గుర్తించేలా చేసింది. ఎందుకంటే, నేడు భారతీయ యువత పూర్తి సామర్థ్యంతో, సాంకేతిక నైపుణ్యాలను, నిపుణతను, సంకల్ప బలంతో ఉన్నారు.

### ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రపంచం ముందు ఉంచిన ఐదు 'ఎస్' సూత్రాలు




ప్రధాన మంత్రి పూర్తి ప్రసంగాన్ని వినాలంటే ఈ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి..

# సాగర జలాల్లో సహకారంపై భద్రతా మండలిలో నరేంద్ర మోదీ ప్రతిపాదించిన ఐదు మంత్రాలు

**1** **సూత్రం :** న్యాయబద్ధమైన సముద్ర వాణిజ్యంలో అవరోధాలు మనం తొలగించాలి. సముద్ర వాణిజ్యంలో లోటుపాట్లు యావత్ ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు పెద్ద సవాలు. గుర్తించడానికి కూడా వీలు లేనంత ప్రాచీన కాలం నుంచి మనుగడలో ఉన్న భారత నాగరికత కాలానికి స్వేచ్ఛా సముద్ర వాణిజ్యం ముడిపడి ఉంది. వేలాది సంవత్సరాల క్రితమే సింధు లోయ నాగరికత కాలం నాటి లోథాల్ పోర్టు సముద్ర వాణిజ్యంలో ప్రధాన భూమిక పోషించింది. ప్రాచీన కాలం నాటి స్వేచ్ఛ సాగర వాతావరణంలోనే గౌతమ బుద్ధుని శాంతి సందేశం ప్రపంచంలో ప్రచారం అయింది. ఇతరుల నావికుల హక్కులను సంపూర్ణంగా గౌరవించడమే స్వేచ్ఛా వాణిజ్యంలో అత్యంత కీలకం.

**2** **సూత్రం :** సాగర వివాదాలను అంతర్జాతీయ చట్టాలు ఆధారంగా శాంతియుతంగా పరిష్కరించుకోవాలి. పరస్పర నమ్మకానికి ఇది అత్యంత ప్రధానం. దీని ద్వారా మాత్రమే మనం ప్రపంచ శాంతి, సుస్థిరత సాధించగలుగుతాం. ఇదే అవగాహన, పరిణతితో భారతదేశం పొరుగుదేశం బంగ్లాదేశ్ తో సాగర వివాదం పరిష్కరించుకుంది.

**3** **సూత్రం :** ప్రకృతి వైపరీత్యాలను, ప్రభుత్వేతర శక్తుల ద్వారా వచ్చే ముప్పును అందరం ఉమ్మడిగా ఎదుర్కోవాలి. ఈ విషయంలో ప్రాంతీయ సహకారం విస్తరించుకునేందుకు భారతదేశం పలు చర్యలు తీసుకుంది.

**4** **సూత్రం :** సాగర పర్యావరణం, వనరులు మనం పరిరక్షించుకోవాలి. వాతావరణంపై సముద్ర ప్రత్యక్ష ప్రభావం ఉంటుంది. అందుకే మనం సముద్ర పర్యావరణాన్ని ప్లాస్టిక్, చమురు తెట్టు వంటివి లేకుండా కాపాడుకోవాలి. భారతదేశం ఆకాంక్షాపూరితమైన డీప్ సీ మిషన్ ప్రారంభించింది.

**5** **సూత్రం :** మనం బాధ్యతాయుతమైన సాగర అనుసంధానను ప్రోత్సహించాలి. సముద్ర వాణిజ్యం పెంచడానికి మౌలిక వసతుల కల్పన అత్యంత ప్రధానం అన్నది సుస్పష్టం.

## భద్రతా మండలికి భారత అధ్యక్షత దేశ హోదా పెరిగిందనేందుకు చిహ్నం

ఇప్పటివరకు భారతదేశం అత్యున్నతమైన ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో స్థానం సంపాదించి ఉండకపోవచ్చు. కాని నాన్ పెర్మనెంట్ సభ్యదేశంగా ఉన్న భారతదేశం సామర్థ్యాలను ప్రపంచం గుర్తించింది. ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో శాశ్వత సభ్య దేశంగా తమను ప్రకటించాలన్న భారతదేశం వాదనికి ఇది బలం చేకూర్చింది. రెండో ప్రపంచ యుద్ధం అనంతరం శాంతి, సుస్థిరత్వం, దేశాల మధ్య స్నేహపూర్వక బంధం నెలకొల్పడం ఈ సంస్థ ఏర్పాటు ప్రధాన లక్ష్యం. ఐక్యరాజ్య సమితిలోని ఆరు ప్రధాన భాగాల్లో భద్రతా మండలి ఒకటి. ప్రపంచంలో శాంతి నెలకొల్పడంలో ఈ సంస్థ పాత్ర కీలకం. ఈ సంస్థలో ప్రస్తుతం 15 సభ్యదేశాలున్నాయి. వాటిలో 5 శాశ్వత సభ్యదేశాలు. అవి అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్, రష్యా, చైనా. వీటికి మాత్రమే వీటో హక్కు ఉంటుంది. మిగతా 10 దేశాలను ప్రాంతీయ ప్రాతిపదికన ఎంపిక చేశారు. భారతదేశం ఎనిమిదో సారి రెండు సంవత్సరాల కాలానికి ఐక్యరాజ్యసమితి నాన్ పెర్మనెంట్ సభ్యదేశంగా ఎన్నికయింది. ఇందుకోసం భారతదేశం దౌత్య మార్గంలో శక్తివంతమైన ప్రచారం నిర్వహించింది. భారతదేశం సభ్యత్వానికి ఐక్యరాజ్యసమితిలోని 192 సభ్యదేశాల్లో 184 దేశాలు మద్దతు పలికి సభ్యదేశంగా ఎన్నిక చేశాయి. ప్రస్తుత అధికార కాలంలో భారతదేశం ఈ ప్రముఖ సంస్థకు రెండు సార్లు అధ్యక్షత వహించే అవకాశం టెక్నికల్ గా పొందింది. ■

## భారతదేశంలో టెలివిజన్ ప్రసారాల ప్రారంభానికి నాంది పలికిన

# దూరదర్శన్

**62 సంవత్సరాల ఉజ్వలమైన ప్రయాణంలో దూరదర్శన్ తాను ప్రసారం చేసే వినోద కార్యక్రమాలు, ప్రజా ప్రయోజనాల దృష్ట్యా ఎలాంటి తప్పులకు తావు లేని సమాచారం ప్రసారం చేయడం ద్వారా ప్రతీ ఒక్కరి జీవితంలో విడదీయరాని బంధంగా మారింది. దేశంలో టెలివిజన్ ప్రసారాలు దూరదర్శన్ తోనే ప్రారంభమయ్యాయి. ప్రస్తుతం అది జనాభాలో 90 శాతానికి చేరువయింది. దూరదర్శన్ ప్రసారం చేసే వార్తా సంబంధిత కార్యక్రమాలు, కళా-సాంస్కృతిక కార్యక్రమాలు దాని ప్రాచుర్యాన్ని పెంచాయి. వాస్తవంగా దూరదర్శన్ ఏక్ భారత్, శ్రేష్ఠ భారత్ కల సాకారం కావడానికి దోహదపడుతోంది.**

గత ఏడాది కోవిడ్ మహమ్మారి దేశంలో విస్తరించి సంపూర్ణ లాక్ డౌన్ ప్రకటించిన సమయంలో రామాయణం, మహాభారతం వంటి సీరియల్స్ దూరదర్శన్ లో తిరిగి ప్రసారం చేయాలనే డిమాండు దేశంలోని అన్ని ప్రాంతాల నుంచి వెలువడింది. ప్రజల కోర్కెను మన్నించిన కేంద్ర ప్రభుత్వం దూరదర్శన్ లో వాటి ప్రసారాలను ప్రారంభింపచేసింది. ప్రజల ఇళ్లలోకి టివిలు ప్రవేశిస్తున్న సమయంలో దూరదర్శన్ సువర్ణాధ్యాయం లిఖించింది. అప్పటి నుంచి దూరదర్శన్ విశ్వసనీయతను కాపాడుకుంటూ బ్రాడ్ కాస్టింగ్ సర్వీసులకు మూలస్తంభంగా నిలిచింది. 1959 సెప్టెంబర్ 15వ తేదీన ఒక చిన్న ట్రాన్స్ మిటర్, ఎక్కడకి కావాలంటే అక్కడకి తరలించుకుపోగల స్టూడియోతో ప్రయోగాత్మకంగా దూరదర్శన్ నిరాడంబర ప్రయాణం ప్రారంభమయింది. అప్పట్లో దూరదర్శన్ ప్రసారాలు రెగ్యులర్ గా ఉండేవి కావు. 1965 ఆగస్టు 15వ తేదీన 5 నిముషాల రోజువారీ న్యూస్ బులెటిన్ ప్రారంభమయింది. దూరదర్శన్ లో తొలి న్యూస్ రీడర్ గా ప్రతిమా పురీ ప్రత్యేక గుర్తింపు, గౌరవం పొందారు. ప్రారంభం నుంచి దూరదర్శన్ కుటుంబ నేపథ్యం గల కార్యక్రమాలు ప్రసారం చేస్తూ వీక్షకులతో అనుసంధానత ఏర్పరచుకుంది. దేశంలోని బహుళ చానెళ్ల నడుమ కూడా నిష్పాక్షిక, ఆధారనీయ ప్రసారాల ద్వారా దూరదర్శన్ ప్రత్యేక గుర్తింపు సాధించింది. దేశంలోని సుదూర ప్రాంతాలకు కూడా విస్తరించిన దూరదర్శన్ జాతీయ చానెల్ తో పాటు పలు ప్రాంతీయ చానెళ్లతో జనాభాలో 90 శాతం ప్రజలకు చేరువయింది. మారుతున్న కాలంతో పాటుగా తనను తాను మార్చుకుంటూ సగటు ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలందించగలుగుతోంది. ■

### దూరదర్శన్ దివస్ ప్రధాన వాస్తవాలు

- 1959 సెప్టెంబర్ 15వ తేదీన దూరదర్శన్ ప్రారంభమయింది. 1965 ఆగస్టు 15వ తేదీన రోజువారీ 5 నిముషాల న్యూస్ బులెటిన్ ప్రారంభమయింది. అమిత ప్రాచుర్యం పొందిన వ్యవసాయాధారిత కార్యక్రమం కృషి దర్శన్ 1967లో మొదలయింది. తదుపరి 1972లో దూరదర్శన్ ముంబై, అమృతసర్ కేంద్రాలుగా ప్రసారాలు ప్రారంభించింది.
- 1975 వరకు దూరదర్శన్ ప్రసారాలు దేశంలో 7 నగరాలకే పరిమితం.1976 ఏప్రిల్ 1వ తేదీన ఆకాశవాణి నుంచి దూరదర్శన్ ను వేరు చేశారు.
- 1982లో దేశంలో కలర్ టెలివిజన్ల ప్రవేశం జరిగింది. హమ్ లోగ్, బునియాద్, మాల్గుడి డేస్, రజని, నుక్కడ్, చిత్రహార్ వంటి ప్రసారాల ద్వారా దూరదర్శన్ ప్రత్యేక స్థానం సముపార్జించుకుంది.
- 1987లో ప్రారంభమైన రామాయణ, 1989లో ప్రారంభమైన మహాభారత దూరదర్శన్ ప్రాచుర్యాన్ని కొత్త శిఖరాలకు చేర్చాయి. 1997 నవంబర్ 23వ తేదీన ప్రసార భారతి ఏర్పాటయింది. అప్పటి నుంచి దూరదర్శన్ దాని పర్యవేక్షణలోనే ప్రసారం అవుతోంది.
- 24 గంటల ప్రసారాలతో 2003లో డిడి-న్యూస్ చానెల్ ప్రారంభమయింది. డిడి డైరెక్ట్ పేరిట ఉచిత డిటిహెచ్ సర్వీసు 2004లో ప్రారంభమయింది.

వ్యవసాయాధారిత కార్యక్రమాలు ప్రత్యేకంగా ప్రసారం చేయడం కోసం 2015 మే 26వ తేదీన డిడి కిసాన్ ప్రారంభమయింది. డిడి రెట్రో వంటి చానెళ్లు దూరదర్శన్ బ్రాండ్ విలువను మరింత పెంచాయి.

104 ఉచిత డిటిహెచ్ సర్వీస్ ప్రొవైడర్లతో 34 ఉపగ్రహ చానెళ్లు గల నెట్ వర్క్ ఆపరేటింగ్ వ్యవస్థగా దూరదర్శన్ ఎదిగింది. ప్రస్తుతం దేశంలోని వివిధ నగరాలు, రాష్ట్రాల్లో 66 దూరదర్శన్ స్టూడియోలు పని చేస్తున్నాయి.










# ఆత్మనిర్భర్ భారత్ తో బ్రాండ్ ఇండియా పటిష్ఠం

కోవిడ్ మహమ్మారి కాలంలో పారిశ్రామిక రంగం ఎంతో నిబ్బరం ప్రదర్శించి భారత ఆర్థిక వ్యవస్థ స్వయం సమృద్ధి బాటలో పయనించేందుకు సహాయపడింది. భారత పరిశ్రమలు దేశ పురోగతికి అద్భుతమైన సహాయం అందించాయి. భారత పరిశ్రమల సమాఖ్య (సిఐఐ) వార్షిక సమావేశంలో కూడా ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఈ విషయం ప్రముఖంగా ప్రస్తావించారు. “75వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు, స్వాతంత్ర్యోద్యమ అమృత్ మహోత్సవ్ మధ్యలో ఈ సమావేశం జరుగుతోంది. భారత పారిశ్రామిక రంగం కొత్త సంకల్పం, కొత్త లక్ష్యాలు నిర్దేశించుకునేందుకు ఇది అతి పెద్ద అవకాశం” అన్నారు.

**భారత ప్రభుత్వం చేపట్టిన స్వయంసమృద్ధి విజయవంతం కావడంలో భారత పారిశ్రామిక రంగం ప్రదర్శించిన కీలక పాత్ర నుంచి కేంద్ర ప్రభుత్వం పరిశ్రమల ప్రోత్సాహానికి చేస్తున్న కృషి వరకు ఎన్నో ప్రధానాంశాలను ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ప్రముఖంగా ప్రస్తావించారు. ప్రధానమంత్రి ప్రసంగంలోని ముఖ్యాంశాలు :**

### ఆత్మనిర్భర్ భారత్ పై

75వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు, భారత స్వాతంత్ర్య అమృత్ మహోత్సవ్ నడుమ ఈ సిఐఐ సమావేశం జరుగుతోంది. భారత పారిశ్రామిక రంగం కొత్త లక్ష్యాలు, కొత్త సంకల్పాలు చేసుకునేందుకు ఇది పెద్ద అవకాశం. ఆత్మనిర్భర్ భారత్ విజయవంతం చేయాల్సిన బాధ్యత భారత పరిశ్రమల పైనే ఉంది.

### ప్రభుత్వ కృషి

దేశాభివృద్ధి కోసం ప్రస్తుతం కల్పించిన అనుకూల వాతావరణాన్ని, వారి సామర్థ్యంపై ఉంచిన విశ్వాసాన్ని ఉపయోగించుకుని భారత పారిశ్రామిక రంగం పూర్తిగా లాభం పొందాలి. గత కొద్ది సంవత్సరాల కాలంలో భారతదేశంలో వచ్చిన మార్పులను మీరు స్వయంగా చూసి, అనుభూతి చెంది, అనుభవించవచ్చు. నేడు నవ భారతదేశం కొత్త ప్రపంచంలోకి అడుగు పెట్టేందుకు సిద్ధంగా ఉంది. ఒకప్పుడు విదేశీ పెట్టుబడుల పట్ల ఆందోళన చెందిన భారత్ ఇప్పుడు అన్ని రకాల పెట్టుబడులను ఆహ్వానిస్తోంది.

### నవభారత వైఖరిలో మార్పు

విదేశాల నుంచి వచ్చినది ఏదైనా సరే మెరుగైనది అనే ఆలోచన ఒకప్పుడుండేది. ఎన్నో సంవత్సరాల కఠోర శ్రమతో మనం నిర్మించుకున్న సొంత బ్రాండ్ లు కూడా విదేశీ పేర్లతో ప్రచారం చేసుకోవలసివచ్చేది. కాని ఈ రోజు పరిస్థితి ఎంతో వేగంగా మారుతోంది. భారతదేశంలో తయారైన వస్తువుల పట్ల భారతీయుల్లో సానుకూల సెంటిమెంట్ ఏర్పడింది. కంపెనీ భారత్ దేనా, కాదా అనే అంశంతో సంబంధం లేదు, భారతదేశంలో ఉత్పత్తి అయిన వస్తువేనా అనేదే భారతీయులు చూస్తున్నారు. దేశం తన ఆలోచనా ధోరణిని మార్చుకుంది. పారిశ్రామిక రంగం కూడా అందుకు అనుగుణంగా తన విధానాలు,

### మేక్ ఇన్ ఇండియాపై

మన పారిశ్రామిక రంగంపై ఏర్పడిన విశ్వాసం ఫలితమే ఈ రోజు మనం చూస్తున్న వ్యాపారానుకూలత, జీవనానుకూలత. కంపెనీల చట్టంలో చేసిన సవరణలే ఇందుకు పెద్ద ఉదాహరణ. అలాగే ఎంఎస్ఎంఇ రంగాన్ని పరిమితుల నుంచి విముక్తం చేసి తగు ప్రోత్సాహం అందించేందుకు పలు చర్యలు తీసుకోవడం జరిగింది. రాష్ట్రాలను కూడా ఇందులో భాగస్వాములను చేయడం జరిగింది. మేక్ ఇన్ ఇండియాతో సమాంతరంగా ఉపాధి అవకాశాలు, ఎగుమతులు పెంచేందుకు సమర్థవంతమైన పిఎల్ఐ విధానాల అమలు కూడా ప్రారంభమయింది. ఇటీవలే పాత తేదీ నుంచి పన్నులు విధించే రెట్రో టాక్స్ విధానాన్ని రద్దు చేయడం ద్వారా గతంలో చేసిన పొరపాట్లను కూడా సరిదిద్దడం జరిగింది.

## భారత అభివృద్ధి యానంలో కీలక మైలురాయి తుక్కు విధానం : ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ

పర్యావరణ ప్రయోజనాల పరిరక్షణ, కాలుష్య నివారణ లక్ష్యంగా దేశానికి చెందిన తొలి తుక్కు విధానం ఇటీవల విడుదల చేయడం జరిగింది. ఆగస్టు 13న గుజరాత్ ఇన్వెస్టర్ల సదస్సును ఉద్దేశించి ప్రసంగించిన సమయంలో ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ దీన్ని విడుదల చేశారు. భారతదేశ అభివృద్ధి యానంలో ఈ తుక్కు విధానం ఒక కీలకమైన మైలురాయి అని చెబుతూ "దేశ ఆర్థిక వ్యవస్థ అందుకుంటున్న వేగంతో పాటుగా ఆటోమొబైల్ రంగంలో సానుకూల మార్పును ఇది తీసుకువస్తుంది" అని ప్రధానమంత్రి అన్నారు.



### కొత్త తుక్కు విధానంతో లాభాలు

**01** కోట్ల పాత వాహనాలు రోడ్ల నుంచి దూరం అవుతాయి.

పాత వాహనాల తొలగింపు కాలుష్యాన్ని తగ్గిస్తుంది. ఆయిల్ వినియోగం కూడా తగ్గుతుంది. నిర్వహణ భారం సైతం తక్కువే.

వాహనం తుక్కు విలువను యజమాని అందుకోవచ్చు. దీనికి తోడు కొత్త వాహనం కొనుగోలుపై డిస్కౌంట్, రోడ్ టాక్స్, రిజిస్ట్రేషన్ చార్జీల్లో భారీ డిస్కౌంట్ అందుకోవచ్చు.

రూ.10 వేల కోట్ల కొత్త పెట్టుబడులు అందుతాయి. 50 వేల మంది ఉపాధి పొందుతారు.

### అక్టోబర్ 1 నుంచి కొత్త నిబంధనలు

ఫిట్ నెస్ పరీక్షలు, తుక్కు కేంద్రాలకు వర్తించే కొత్త నిబంధనలు 2021 అక్టోబర్ ఒకటో తేదీ నుంచి అమలులోకి వస్తాయి. ప్రభుత్వం, పిఎస్ యులకు చెందిన 15 సంవత్సరాల జీవిత కాలం పూర్తయిన పాత వాహనాలకు 2022 ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి నిబంధనలు వర్తిస్తాయి. వాణిజ్య వాహనాలకు ఫిట్ నెస్ పరీక్షల నిబంధనలు 2023 ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి అమలు జరుగుతాయి. ఇతర వాహనాలకు సంబంధించిన నిబంధనలు 2024 జూన్ ఒకటో తేదీ నుంచి దశలవారీగా అమలులోకి వస్తాయి.

### ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ప్రసంగంలో ముఖ్యాంశాలు

- వ్యర్థాల నుంచి సంపద సృష్టికి కొత్త తుక్కు విధానం అత్యంత కీలకం. ఈ రోజు నుంచి రాబోయే 25 సంవత్సరాలు దేశానికి అత్యంత కీలకం. వాతావరణ మార్పులకు సంబంధించిన సవాళ్లను మనం ప్రతీ రోజూ అనుభవిస్తూనే ఉన్నాం. భారతదేశం స్వప్రయోజనాలు, పౌరుల ప్రయోజనాలు దృష్టిలో ఉంచుకుని పెద్ద అడుగులు వేయాల్సి ఉంది.
- సాధారణ కుటుంబాలకు ఈ విధానం ఎంతో ప్రయోజనకరంగా ఉంటుంది. వాహనం తుక్కుగా మార్చినందుకు లభించే సర్టిఫికెట్ తొలి ప్రయోజనం. ఈ సర్టిఫికెట్ ఉన్న వ్యక్తి కొత్త వాహనం కొనుగోలు సమయంలో రిజిస్ట్రేషన్ కు ఒక్క పైసా కూడా చెల్లించాల్సిన అవసరం ఉండదు.
- దీనికి తోడు రోడ్ టాక్స్ లో కూడా ఆ వ్యక్తికి డిస్కౌంట్ లభిస్తుంది. పాత వాహనాల నిర్వహణ, మరమ్మత్తు వ్యయాలు ఆదా అవుతాయి. ఇంధన సామర్థ్యానికి కూడా హామీ లభిస్తుంది.

వ్యూహాలు రచించుకోవాలి.

**యువతలో పెరుగుతున్న విశ్వాసం**

ఇటీవల ఒలింపిక్స్ క్రీడోత్సవాల్లో మీరు దాన్ని అనుభవించారు. ఈ రోజున మైదానంలో అడుగు పెట్టేందుకు యువత భయపడడంలేదు. వారు కఠినంగా శ్రమించి, రిస్క్ లను ఎదుర్కొని ఫలితాలు తేవాలని భావిస్తున్నారు.

**దేశంలో సంస్కరణలు**

టెక్నాలజీ పట్ల దేశంలో ఏర్పడిన ఉత్సుకత వేగవంతంగా సంస్కరణలు చేపట్టడంలో ప్రభుత్వానికి స్ఫూర్తిగా ఉంది. మేం ప్రవేశపెట్టిన సంస్కరణలు అంత తేలికైన నిర్ణయాలు గాని, అంత తేలికైన మార్పు గాని కాదు. ఎన్నో దశాబ్దాలుగా ఇలాంటి సంస్కరణల రావాలనే ప్రగాఢమైన కోర్కె ఉండేది. ఎంతో చర్చ కూడా జరిగేది, కాని ఈ మార్పులు తేవడం చాలా కష్టం అనే భావంతో నిర్ణయాలు మాత్రం తీసుకునే వారు కాదు. అందుకు భిన్నంగా మేం పూర్తి సంకల్పశుద్ధితో అవే నిర్ణయాలు ఏ విధంగా తీసుకున్నదీ మీరంతా చూశారు. కరోనా మహమ్మారి కాలంలో కూడా సంస్కరణలు కొనసాగాయి. ఈ నిర్ణయాలకు మద్దతుగా దేశం యావత్తు ఎలా నిలిచిందో మీరందరూ వీక్షిస్తున్నారు. వాణిజ్యపరంగా బొగ్గు తవ్వకాలకు అనుమతించాం. ప్రయివేటు రంగం భాగస్వామ్యాన్ని బహిరంగంగా ప్రోత్సహిస్తున్నాం. రక్షణ, అంతరిక్షం, అణుఇంధన రంగాల్లో చేపట్టిన భారీ సంస్కరణలు ప్రయివేటు రంగానికి ద్వారాలు తెరిచాయి.

**ప్రతిబంధకాల రద్దు**

జాతి ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని అతి పెద్ద రిస్క్ అయినా తీసుకోగల ప్రభుత్వం ఈ రోజు ఉంది. ఇందుకు జిఎస్ టి చక్కని ఉదాహరణ. జిఎస్ టి అమలు చేయడమే కాదు, రికార్డు స్థాయి జిఎస్ టి వసూళ్లు ఈ రోజు మనం చూస్తున్నాం.

**శక్తివంతమైన బ్రాండ్ ఇండియాకు సమాంతరంగా పరిశోధన, అభివృద్ధిపై**

జాతీయ విద్యా విధానం ద్వారా భారతదేశం పెద్ద అడుగేసింది. పాఠశాలలు, నైపుణ్యాల నుంచి పరిశోధన వరకు అన్నింటా కొత్త వాతావరణం కల్పించేందుకు ఒక ప్రణాళికను అది ఆవిష్కరించింది. అందులో పారిశ్రామిక రంగానికి కూడా క్రియాశీల పాత్ర ఉంది. ఆత్మనిర్భర్ భారత్ కోసం ఆర్ అండ్ డిలో పెట్టుబడులు కొన్ని రెట్లు పెంచాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వ కృషి మాత్రమే ఇందుకు చాలదు. పెద్ద ఎత్తున పారిశ్రామిక భాగస్వామ్యం అవసరం. బ్రాండ్ ఇండియాను పటిష్ఠం చేయడమే మన లక్ష్యం. ■

ప్రధాన మంత్రి పూర్తి ప్రసంగాన్ని వినాలంటే ఈ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి






# నీలి విప్లవంతో ఆక్వా కల్చర్ కు పునరుజ్జీవం

ఎంతో కాలంగా అభివృద్ధికి నోచుకోకుండా విస్మరించిన రంగాల్లో మత్స్య రంగం ఒకటి. అద్భుత సామర్థ్యం ఉన్నప్పటికీ గతంలోని ప్రభుత్వాలు ఈ రంగంపై అతి తక్కువగా దృష్టి కేంద్రీకరించాయి. 2014 లో తన ప్రభుత్వం ఏర్పాటు కాగానే ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ 2022 నాటికి రైతుల ఆదాయాలు రెట్టింపు చేయాలనే సంకల్పం ప్రకటించారు. ఆయన చేపట్టిన పలు పథకాల్లో హరిత విప్లవం, శ్వేత విప్లవాలకు సముచిత స్థానం లభించింది. కాని ఏ ప్రభుత్వం అనుసరించని విధంగా నీలి విప్లవానికి అత్యంత ప్రాధాన్యం ఇవ్వడం మాత్రం ఇదే తొలిసారి. ఐదు సంవత్సరాల కాలపరిమితిలో రూ.20,000 కోట్లతో అమలు జరిగే స్వతంత్ర భారతంలో అతి పెద్దదైన "ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకం" 2020 సెప్టెంబర్ 10వ తేదీన ప్రకటించారు.

గత ఏడాది కోవిడ్ పేరిట అతి పెద్ద మహమ్మారి ప్రపంచాన్ని తాకినప్పుడు పలు విడతలుగా ప్రకటించిన సుదీర్ఘ లాక్ డౌన్ల ప్రభావం వల్ల అన్ని దేశాల ఆర్థిక వ్యవస్థలూ పట్టాలు తప్పాయి. భారతదేశం అందుకు అతీతం కాదు. కాని పలు అస్థిరతల నడుమ భారతదేశం ఆత్మనిర్భర్ భారత్ సంకల్పం చేసుకుంది. ఇందులో భాగంగా దేశాభివృద్ధికి అంటే జిడిపికి అధిక వాటా అందించే ప్రతీ ఒక్క రంగం పైన ప్రత్యేకంగా దృష్టి కేంద్రీకరించడం జరిగింది. అలా ప్రభుత్వ ప్రాధాన్యతను ఆకర్షించిన రంగాల్లో నిరుపమాన సామర్థ్యం కలిగి ఉన్నప్పటికీ గతంలో ఏ ప్రభుత్వ రాడార్ పై కనిపించని మత్స్య రంగం ఒకటి. దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిన నాటి నుంచి 2014 వరకు ఆ రంగంపై కేవలం రూ.3682 కోట్లు

> "అశోకచక్రంలో నీలి విప్లవానికి గుర్తుగా నీలి రంగును వేయాల్సిన సమయం ఇది.
>
> - శ్రీ నరేంద్ర మోదీ, ప్రధానమంత్రి

# అలా మొదలయింది...

దేశంలో మత్స్య రంగంపై ఆధారపడి 2.5 కోట్ల మంది మత్స్యకారులు, రైతులు జీవనం సాగిస్తున్నారు. 2018-19 సంవత్సరంలో భారత ఆర్థిక వ్యవస్థకు చేపల ఉత్పత్తి రంగం 1.24 శాతం వాటా అందించింది.మొత్తం వ్యవసాయోత్పత్తిలో ఈ రంగం వాటా 7.28 శాతం. అంతే కాదు, ప్రపంచ చేపల ఉత్పత్తిలో భారతదేశం వాటా 7.58 శాతం ఉంది. 2009 నుంచి 2014 సంవత్సరాల మధ్య కాలంలో భారత ఫిషరీస్ రంగం సగటు వృద్ధిరేటు 5.27 శాతం ఉండగా 2015 నుంచి 2019 సంవత్సరాల మధ్య కాలంలో నీలి విప్లవం ప్రభావంతో ఈ సగటు వృద్ధిరేటు 10.87 శాతానికి చేరింది.

**2020 సెప్టెంబర్ 10వ తేదీన బిహార్ నుంచి ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ప్రారంభించిన మత్స్య సంపద యోజనతో ఏర్పడిన నీలి విప్లవం అపార అవకాశాలను ఆవిష్కరించింది. ఆ ప్రణాళికలోని ఐదు ప్రధాన లక్ష్యాలు :**

1

దేశంలో మత్స్య కారులు, మత్స్య రైతుల ఆదాయం రెట్టింపు చేయడం

2

రాబోయే 5 సంవత్సరాల కాలంలో చేపల ఉత్పత్తిని ఏడాదికి 220 లక్షల టన్నులకు పెంచడం

3

రాబోయే 5 సంవత్సరాల కాలంలో చేపల ఎగుమతులను రూ.1 లక్ష కోట్లకు పెంచడం

4

చేపల ఉత్పత్తిలో నష్టాల రేటును 20 శాతం నుంచి 10 శాతానికి తగ్గించడం

5

మత్స్య రంగంలో 55 లక్షల కొత్త ఉపాధి అవకాశాల కల్పన



## నేటి వరకు గరిష్ఠ పెట్టుబడులు




ఖర్చు చేయడమే గత ప్రభుత్వాలు చూపిన నిర్లక్ష్యానికి నిదర్శనం.

**మత్స్య రంగంలో కొత్త అవకాశాల కల్పన**

నీలి విప్లవం ద్వారా ఐదేళ్ల కాలపరిమితిలో (2020-2025) మత్స్య రంగం సుస్థిర అభివృద్ధికి చర్యలు తీసుకోవడం, తద్వారా 55 లక్షల మందికి ఉపాధి కల్పించడం లక్ష్యంగా ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన (పిఎంఎంఎస్ వై) పథకం ప్రకటించారు.

మత్స్య పరిశ్రమ పూర్తి సామర్థ్యాలను వినియోగంలోకి తెస్తూ స్థిరమైన, బాధ్యతాయుతమైన, సమ్మిళిత, సమాన వృద్ధికి దోహదపడే రీతిలో ఫిషరీస్, అక్వాకల్చర్ రంగాలను అభివృద్ధి చేయడం పిఎంఎంఎస్ వై ప్రధాన లక్ష్యం. చేపల వేటకు ఉపయోగించే పడవలు/ బోట్ల స్థాయి పెంపు, బయో మరుగుదొడ్ల నిర్మాణం, బ్రీడింగ్ సెంటర్ల ఏర్పాటు; ఫిషరీస్, అక్వాకల్చర్ రంగాల్లో స్టార్టప్ లను ప్రోత్సహించడం, అక్వా పార్కుల ఏర్పాటు, కోస్తా మత్స్య గ్రామాల అభివృద్ధి, అక్వాటిక్ లాబరేటరీల నెట్ వర్క్ ఏర్పాటు, మత్స్య రంగంలో కొత్త సాంకేతిక పరిజ్ఞానాల అమలు వంటివన్నీ ఇందులో ఉన్నాయి. బయోఫ్లాక్, కేజ్ కల్చర్ పెంపొందించడం,

# మౌలిక వసతుల పటిష్ఠత

చేపల పెంపకం, ఉత్పత్తి, వాణిజ్య సంబంధిత మౌలిక వసతుల పటిష్ఠతకు ప్రాధాన్యం ఇస్తారు. శీతలీకరణ వసతుల అభివృద్ధి, మెరుగైన రవాణా సదుపాయాల కల్పన, విలువ ఆధారిత వ్యవస్థ ఆధునీకరణ, ఫిషింగ్ పోర్టుల నిర్మాణం, ఫిష్ లాండింగ్ సెంటర్ల ఏర్పాటు, మార్కెట్ మౌలిక వసతుల పటిష్ఠత ఇందులో ఉన్నాయి. గత ఏడాదిలోనే 85 శీతలీకరణ కేంద్రాలు, 31 ఫిష్ సర్వస్ కేంద్రాల ఏర్పాటు జరిగింది. మత్స్య దాణా కోసం 248 కొత్త ప్లాంట్లు ఏర్పాటు చేశారు. చేపలు, సముద్ర ఆహార వాణిజ్యం ప్రోత్సాహానికి ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన కింద 720 మత్స్య రైతు ఉత్పత్తి సంఘాలను ఏర్పాటు చేశారు.




**626**

రిటైల్ చేపల మార్కెట్లు, కియోస్క్ ల ఏర్పాటు

**200**

తొలిసారిగా ప్రవేశపెట్టిన చేపలు, రొయ్యల ఉత్పత్తి కేంద్రాలు

## రాష్ట్రాలకు ప్రయోజనం

- ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన దేశంలోని 34 రాష్ట్రాలు/ కేంద్రపాలిత ప్రాంతాల్లో అమలు
- 2021 ఆగస్టు 5వ తేదీ నాటికి ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన కింద రూ.3,000 కోట్లకు పైబడిన విలువ గల ప్రతిపాదనలకు ఆమోదం
- ఇప్పటి వరకు చేపల పెంపకం సంబంధిత విభాగాల్లో 8,00,000 మందికి ప్రయోజనం

## ఫిషింగ్ పోర్టుల సంఖ్య




## పిఎంఎంఎస్ వై ఉపయోగించుకోవడానికి కావలసిన పత్రాలు

- ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన నుంచి లబ్ధి పొందడానికి కొన్ని పత్రాలు తప్పనిసరి. ఫిషరీస్ నిర్మాణ ప్రాంత సర్టిఫికెట్, చేపల పెంపకం నీటి వనరు సర్టిఫికెట్ వీటిలో ప్రధానం.
- దరఖాస్తులో వీటికి తోడుగా ఆధార్ కార్డు, పాన్ కార్డు కాపీ, శాశ్వత నివాస సర్టిఫికెట్, బ్యాంకు పాస్ బుక్ ప్రతులు జోడించడం తప్పనిసరి.
- ఇవన్నీ సిద్ధం చేసుకున్న తర్వాత ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన శాఖ నుంచి పొందిన దరఖాస్తును సరైన సమాచారంతో నింపాలి. పూర్తిగా నింపిన దరఖాస్తు ఫారంను మత్స్య శాఖకు లేదా మీకు సమీపంలోని సంబంధిత శాఖకు పంపాలి. మత్స్య సేతు యాప్, dof.gov.in/pmmsy వెబ్ సైట్ నుంచి అవసరమైన అదనపు సమాచారం పొందవచ్చు.

ఇ-ట్రేడింగ్, ఫిషరీస్ మేనేజ్ మెంట్ కు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తారు. ఫిషరీస్ రంగంలో కొత్త అవకాశాల కల్పనే దీని ప్రధాన ధ్యేయం. 122 కొత్త డీప్ సీ ఫిషింగ్ పడవల కొనుగోలు, 267 పడవల స్థాయి పెంపునకు నిధులు అందుబాటులో ఉంచారు. 2,755 పడవల్లో బయో టాయ్ లెట్ల ఏర్పాటు జరిగింది. మత్స్యకారులకు 1956 కొత్త పడవలు, ఆధునిక చేపల వలలు అందించారు. 1,033 బయో ఫ్లాక్ లు, 4 వేలకు పైబడి ఫిష్ కేజ్ ల కొనుగోలుకు సహాయం అందించారు. సముద్ర మొక్కల పెంపకానికి 53,000కు పైబడిన రాఫ్ట్ లు, మోనోలైన్లను ఇప్పటికే కేటాయించారు. చేపల ఉత్పత్తిని పెంచడం నిస్సందేహంగా ఈ స్కీమ్ లక్ష్యం. దానికి తోడు చేపల పెంపకంతో అనుసంధానమైన ప్రజల సంక్షేమంపై కూడా ప్రభుత్వం దృష్టి పెట్టింది. 2018-19 సంవత్సరంలో కిసాన్ క్రెడిట్ కార్డుల సదుపాయాన్ని మత్స్యకారులకు కూడా విస్తరించడమే ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనం. దీనికి తోడు మత్స్యకారులకు పిఎంఎంఎస్ వై కింద రూ.5 లక్షల గ్రూప్ యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ సదుపాయం కూడా కల్పించారు. నీలి విప్లవం ఫిషరీస్ రంగం వేగవంతమైన వృద్ధికి పునాది వేసినట్టయితే 2025 నాటికి ఈ రంగంపై ఆధారపడిన వారి ఆదాయాలు రెట్టింపు అవడం, ప్రపంచ మార్కెట్లో భారతదేశం వాటా పెరగడం కూడా సాధ్యపడుతుంది. ■

# కర్ణాటక భగీరథ



మానవ కేంద్రీకృత సాంకేతిక దృక్పథం సమతూకమైన అభివృద్ధికి అవకాశాలు తెరుస్తుంది. భారతదేశం బ్రిటిష్ వలస రాజ్యంగా ఉన్న కాలంలోనే తన ఇంజనీరింగ్ నైపుణ్యాలతో మోక్షగుండం విశ్వేశ్వరయ్య ప్రజాసంక్షేమానికి పాటు పడ్డారు. బ్రిటిష్ పాలకులు కూడా ఆయన కృషిని ప్రశంసించారు. ఆయన జయంతిని పురస్కరించుకుని ఆయన స్మృతికి నివాళి, కృతజ్ఞతగా దేశం ప్రతీ ఏడాది సెప్టెంబర్ 15వ తేదీని ఇంజనీర్ల దినోత్సవంగా పాటిస్తుంది.

బ్రిటిషర్లు రాజ్యం చేస్తున్న కాలంలో పూర్తిగా ఆంగ్ల ప్రయాణికులతో నిండి ఉన్న కంపార్ట్ మెంట్ లో ఆలోచనాత్మకంగా కనిపించిన ఒక భారతీయుడు ప్రయాణిస్తున్నాడు. అతను ఒక మోస్తరు శరీరంతో గోధుమరంగు వర్ణంలో ఉన్నాడు. నిరక్షరాస్యుడుగా భావించిన బ్రిటిష్ ప్రయాణికులు అతనిని ఎగతాళి చేశారు. ఉన్నట్టుండి ఆ వ్యక్తి కూచున్న చోటు నుంచి లేచి కంపార్ట్ మెంట్ లోని చెయిన్ లాగాడు. క్షణాల్లో రైలు ఆగింది. ఇతర ప్రయాణికులు అతనిని దూషించడం ప్రారంభించారు. కొద్ది సేపట్లో గార్డు వచ్చి చెయిన్ లాగిందెవరు అని ప్రశ్నించాడు. దానికి "నేనే లాగాను" అని ఆ వ్యక్తి సమాధానం ఇచ్చాడు. కారణం ఏమిటని అడిగితే "ఇక్కడ నుంచి కొద్ది దూరంలో రైల్వే ట్రాక్ తొలగించి ఉంది అని నేను భావిస్తున్నాను" అని సమాధానం చెప్పాడు.

"నువ్వెలా గుర్తు పట్టావు" అని గార్డు అడిగాడు. "రైలు సహజసిద్ధమైన వేగంలో ఏదో మార్పు గమనించాను. నేను ఒక ఇంజనీర్ ను. రైలు నడుస్తున్నప్పుడు వచ్చే శబ్దంలో నాకేదో ప్రమాదం ధ్వనించింది" అని చెప్పాడు. గార్డు ఆ వ్యక్తితో కలిసి కొంత దూరం నడిచి వెళ్లగా రైలు మార్గంలో ఒక చోట జాయింట్లు తొలగించి ఉండడం, దాని నట్లు, బోల్టులు చెల్లాచెదరుగా పడి ఉండడం చూసి ఆశ్చర్య పోయాడు.

ఆ వ్యక్తి ఎవరో కాదు, మోక్షగుండం విశ్వేశ్వరయ్య. కర్ణాటకలోని ప్రస్తుత చిక్కబళ్లాపూర్ జిల్లాలో 1861 సెప్టెంబర్ 15న ఆయన జన్మించారు. ఆయన తండ్రి ప్రముఖ సంస్కృత విద్వాంసుడు. విశ్వేశ్వరయ్య 12 సంవత్సరాల వయసులోనే తండ్రి మరణించాడు. కుటుంబం ఆర్థిక కష్టాలు ఎదుర్కొంటోంది. ఈ కారణంగా ఆయన గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలోనే విద్యాభ్యాసం కొనసాగించారు. బెంగళూరులోని సెంట్రల్ కాలేజీలో బిఏ పూర్తి చేసిన తర్వాత కొంత కాలం పాటు ఆయన ఉపాధ్యాయుడుగా పని చేశారు. ఆయనలోని ప్రతిభను గుర్తించిన మైసూర్ ప్రభుత్వం స్కాలర్ షిప్ మంజూరు చేయడంతో 1883లో పూణెలోని సైన్స్ కాలేజీలో సివిల్ ఇంజనీర్ సీటు సాధించారు. 1883లో ఆయన ఇప్పట్లో బిఇ డిగ్రీతో సమాన గుర్తింపు గల ఎల్ సిఇ, ఎఫ్ సిఇ పరీక్షల్లో ఉత్తీర్ణుడై తొలి స్థానంలో నిలిచారు. వెనువెంటనే మహారాష్ట్ర ప్రభుత్వం ఆయనను నాసిక్ జిల్లాలో అసిస్టెంట్ ఇంజనీర్ గా నియమించింది.

> కఠోర శ్రమ, అంకిత భావానికి ఇంజనీర్లు చిహ్నంగా నిలుస్తారు. వారికే ప్రత్యేకమైన ఉత్సాహం కొరవడితే మానవ పురోగతి అసంపూర్తిగా ఉండిపోతుంది. ఇంజనీర్ల దినోత్సవం సందర్భంగా దేశంలో శ్రమించి పని చేసే ఇంజనీర్లందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు. జయంతి సందర్భంగా డాక్టర్ ఎం విశ్వేశ్వరయ్యకు హృదయపూర్వక నివాళి.
>
> **- ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ**

పూణె లోని ఖడక్ వస్ల డామ్ ఎత్తు పెంచకుండానే నీటి నిల్వ సామర్థ్యం పెంచడంతో ఆయనకు ఇంజనీర్ గా ప్రత్యేక గుర్తింపు లభించింది. పూణె ద్వారా ప్రవహించే ముథ కాల్వలో వరద నీటిని అదుపు చేస్తూ ఖడక్ వస్ల డామ్ లో నీటి నిల్వ సామర్థ్యం పెంచడానికి ఆటోమేటిక్ వాటర్ గేట్లు ఉపయోగించిన తొలి వ్యక్తి విశ్వేశ్వరయ్య. విశ్వేశ్వరయ్య సమర్థుడైన పాలనా దక్షుడు. 1909 సంవత్సరంలో ఆయన మైసూర్ స్టేట్ చీఫ్ ఇంజనీర్ గా నియమితులయ్యారు. దీనికి తోడు ఆయన రైల్వే కార్యదర్శిగా కూడా ఉన్నారు. కృష్ణరాజసాగర్ డామ్ నిర్మాణం పూర్తయిన అనంతరం మోక్షగుండం విశ్వేశ్వరయ్య అంతర్జాతీయ గుర్తింపు పొందారు.

దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించడానికి 40 సంవత్సరాల ముందు దాన్ని నిర్మించారు. 1912లో ఆయనను మైసూర్ స్టేట్ దీవాన్ గా నియమించారు. ఆయన సమర్థవంతమైన సారథ్యంలోనే కావేరి డామ్ నిర్మాణం జరిగింది. బెంగళూరులోని ఇండియన్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ లో మెటలర్జీ, ఏరోనాటిక్స్, ఇండస్ట్రియల్ కంబుస్టన్ అండ్ ఇంజనీరింగ్ వంటి కొత్త శాఖలు ప్రారంభం కావాలని కలలు గన్న తొలి వ్యక్తుల్లో ఆయన ఒకరు. ప్రజా సంక్షేమానికి ఆయన చేసిన సేవలకు గుర్తింపుగా 1955లో ఆయనకు భారతదేశ అత్యున్నత పురస్కారం భారతరత్న అందచేశారు. ఆయనకు నూరు సంవత్సరాలు నిండిన సందర్భంగా ప్రభుత్వం గౌరవసూచకంగా ఒక పోస్టల్ స్టాంప్ విడుదల చేసింది. 1962 ఏప్రిల్ 14వ తేదీన ఆయన కన్ను మూశారు. ■

# సత్యాగ్రహం

దేశానికి స్వాతంత్ర్యం అందించడంలో కీలక పాత్ర పోషించిన "సత్యాగ్రహం" పదాన్ని తొలిసారిగా 1906 సెప్టెంబర్ 11వ తేదీన దక్షిణాఫ్రికాలో వినియోగించారు. సత్యం చెప్పాలని పట్టుబట్టడం, సత్యానికే కట్టుబడడం అని దాని అర్థం. అలా దక్షిణాఫ్రికాలో మహాత్మా గాంధీ చేపట్టిన సత్యాగ్రహం తదుపరి దశలో భారతదేశ స్వాతంత్ర్య సముపార్జనకు చక్కని వేదిక కల్పించింది. ఈ ఏడాది ఆగస్టు 15వ తేదీన భారతదేశం స్వాతంత్ర్యం సాధించిన 75వ సంవత్సరంలో అడుగుపెట్టిన సమయంలో ఎవరికీ బాధ కలిగించకుండా, ఎలాంటి ఏహ్యతకు తావు లేకుండా నిరసన తెలియజేయడానికి, దౌర్జన్య కాండ లేకుండా స్వేచ్ఛ కోసం పోరాడడానికి ఓర్పునకు చిహ్నమైన "సత్యాగ్రహ" ప్రక్రియ గురించి తెలుసుకోవడం అవసరం.

బాపూజీ అభిప్రాయంలో అహింస లేదా నిష్క్రియాత్మక ప్రతిఘటన కన్నా శక్తివంతమైనది సత్యాగ్రహం. 1906 సంవత్సరంలో ప్రత్యేకంగా తమ దేశంలో నివశిస్తున్న భారతీయులను కించపరిచే ఒక ఆర్డినెన్సును దక్షిణాఫ్రికా ప్రభుత్వం జారీ చేసింది. ఇందుకు నిరసనగా 1906లో గాంధీజీ నాయకత్వంలో భారతీయులు జోహాన్నెస్ బర్గ్ లో ఒక ప్రత్యేక బహిరంగ సభ నిర్వహించారు. ఆర్డినెన్సును ఉల్లంఘించి శిక్షను అనుభవించాలని ప్రతిన బూనారు. అక్కడే సత్యాగ్రహం అనే పదం ఆవిర్భవించింది. సత్యాగ్రహులు 7 సంవత్సరాలకు పైగా అన్యాయానికి వ్యతిరేకంగా పోరాడారు. ఇందులో ఎన్నో ఎగుడుదిగుడులు ఏర్పడినప్పటికీ మహాత్మాగాంధీ నాయకత్వంలో స్వల్పసంఖ్యాకులైన భారతీయులు శక్తివంతులైన ప్రత్యర్థులకు వ్యతిరేకంగా పోరాటాన్ని కొనసాగించారు. తమ ఆత్మగౌరవానికి, నైతికతను దిగజార్చుతున్న చట్టం ముందు తల వంచడానికి బదులు తమ జీవనోపాధిని త్యాగం చేయడానికి సిద్ధపడ్డారు. ఈ పోరాటం దక్షిణాఫ్రికా ప్రభుత్వ విశ్వసనీయతను, ప్రతిష్ఠను విశేషంగా దెబ్బ తీసింది. దాంతో భారత, బ్రిటిష్ ప్రభుత్వాల ఒత్తిడుల నడుమ తమను తాము కాపాడుకునే ఒక ఒప్పందానికి అంగీకరించింది. ఆ రకంగా అక్కడ నుంచే గాంధీజీ భారత స్వాతంత్ర్యానికి అనుకూలమైన వాతావరణం కల్పించారు. భారతదేశానికే కాదు, తదుపరి కాలంలో దక్షిణాఫ్రికా స్వాతంత్ర్య సాధనలో ఇది విజయవంతమైన సాధనంగా నిరూపించుకుంది. ఈ సత్యాగ్రహ మౌలిక మంత్రమే భారత స్వతంత్రతా బాటలో ఎదుర్కొంటున్న అన్యాయానికి వ్యతిరేకంగా పోరాడే కొత్త మార్గాన్ని చూపింది. జాతిపిత మహాత్మాగాంధీ సత్యం, అహింస మార్గం అనుసరిస్తూ శాసనోల్లంఘన, దండి సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమం వంటి ఎన్నో ప్రధాన ఉద్యమాలు నిర్వహించారు. ఎవరైనా సత్యాగ్రహం ఆచరించవచ్చునని మహాత్మాగాంధీ చెప్పారు. ఆయన దృష్టిలో సత్యాగ్రహం అనేది శాఖోపశాఖలు గల ఒక పెద్ద మర్రిచెట్టు. గాంధీజీ నాయకత్వంలోని సత్యాగ్రహులు అసమాన త్యాగాలతో బ్రిటిష్ బానిసత్వ శృంఖలాల నుంచి మా భారతికి విముక్తి కలిగించారు.

సత్యాగ్రహులు స్వాతంత్ర్యోద్యమంలో క్రియాశీలంగా పాల్గొనడమే కాదు దేశంలో సామాజిక దురాచారాలకు వ్యతిరేకంగా ఎన్నో ఉద్యమాలు సాగించారు. 2018 ఏప్రిల్ 10వ తేదీన ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ స్వచ్ఛాగ్రహీల జాతీయ సమ్మేళనంలో మాట్లాడుతూ "పవిత్ర చంపారన్ కు చెందిన ఈ ప్రదేశం నుంచి దేశంలో నలుమూలలా పని చేస్తున్న స్వచ్ఛాగ్రహి సోదర, సోదరీమణులకు మేం అభివాదం చేస్తున్నాం. ఈ పవిత్ర చంపారన్ భూమి నుంచే బాపూజీ సత్యాగ్రహం ప్రారంభించారనే విషయం మీ అందరికీ తెలుసు. బ్రిటిష్ బానిసత్వ శృంఖలాల నుంచి దేశాన్ని విముక్తం చేసిన శక్తివంతమైన అహింసాయుత ఆయుధం సత్యాగ్రహం. వంద సంవత్సరాలు గడిచిపోయినా ఇప్పటికీ సత్యాగ్రహం సమర్థవంతమైన సాధనం. అది ఏ కాలంలో అయినా సమర్థవంతమైన ఆయుధంగానే ఉంటుంది. చంపారన్ సత్యాగ్రహం సమయంలోనే మహాత్మాగాంధీ ఈ ప్రాంతంలోని బార్హర్వా లఖన్ సేన్ నుంచి స్వచ్ఛతా ప్రచారోద్యమం ప్రారంభించారు. బాపూజీ స్వచ్ఛతా ఉద్యమాన్ని మరింత ముందుకు నడుపుతూ ఇప్పుడు మనం సత్యాగ్రహం నుంచి స్వచ్ఛాగ్రహంగా పాటిస్తున్నాం" అన్నారు.

> "
> మహాత్మాగాంధీ దేశానికి సత్యం, అహింస, సత్యాగ్రహం, స్వయంసమృద్ధి మార్గాన్ని చూపారు. ఈ రోజున అదే బాటలో పయనిస్తూ మనందరం స్వచ్ఛమైన, ఆరోగ్యవంతమైన, సుసంపన్నమైన, శక్తివంతమైన భారత నిర్మాణానికి కృషి చేస్తున్నాం.
>
> – శ్రీ నరేంద్ర మోదీ, ప్రధానమంత్రి

# వినోబా భావే : భూదానోద్యమానికి ఆద్యుడు, మహాత్మా గాంధీ తొలి సత్యాగ్రహి



**వినోబా భావే**

జననం - సెప్టెంబర్ 11, 1895

మరణం - నవంబర్ 15, 1982

**వినోబా సర్వోదయ ఉద్యమం, గ్రామ్ దాన్ కార్యక్రమం మహాత్మా గాంధీ ప్రతిపాదించిన గ్రామ పునర్నిర్మాణం, గ్రామీణ అభ్యున్నతి సూత్రాలకు సజీవ ఉదాహరణలు.**

మహాత్మా గాంధీ జీవనంలో ఆధ్యాత్మికతకు ఎంతో ప్రాధాన్యం ఉంది. అదే సత్యాగ్రహానికి మార్గదర్శంగా నిలిచింది. మహాత్మా గాంధీ ఆధ్యాత్మిక వారసత్వానికి నిజమైన వారసుడు వినోబా భావే. మహారాష్ట్రలోని కొంకణ్ ప్రాంతానికి చెందిన గగోడా గ్రామంలో ఆయన 1895 సెప్టెంబర్ 11వ తేదీన జన్మించారు. ఆయన అసలు పేరు వినాయక్ నరహరి భావే. దేశంలో భూదానోద్యమానికి ఆయనే బీజం వేశారు. స్వాతంత్ర్య యోధుడు, సామాజిక కార్యకర్త, గాంధేయవాదిగా ఆయన ప్రముఖుడు. వినోబా అంకిత భావాన్ని గమనించిన గాంధీజీ వార్ధా ఆశ్రమ నిర్వహణను ఆయనకు అప్పగించారు. 1940 సంవత్సరం వరకు వినోబా భావే పేరు ప్రఖ్యాతులేవీ లేని ఒక సాధారణ నాయకుడు. 1940 అక్టోబర్ 5వ తేదీన మహాత్మా గాంధీ ఆయనను దేశానికి పరిచయం చేశారు. ఆయనను తొలి సత్యాగ్రహిగా పేర్కొంటూ గాంధీజీ ఒక ప్రకటన చేశారు. సత్యాగ్రహోద్యమానికి మహాత్మా గాంధీ ఎంపిక చేసిన తొలి వ్యక్తి భావే.

మహాత్మా గాంధీ చింతనకు ప్రభావితుడైన వినోబా భావే స్వాతంత్ర్యోద్యమంలో చురుకైన పాత్ర నిర్వహించారు. సహాయ నిరాకరణోద్యమంలో చేరారు. స్వాతంత్ర్య పోరాటంలో వినోబా భావే క్రియాశీల భాగస్వామ్యం పట్ల బ్రిటిష్ పాలకులు ఆగ్రహం చెంది బ్రిటిష్ పాలనకు వ్యతిరేకిగా ఆయనపై అభియోగం మోపారు. ప్రభుత్వం ఆయనను ఆరు నెలల పాటు ధూలియా జైలులో పెట్టింది. తన నిర్బంధ సమయంలో జైలులోని ఖైదీలకు ఆయన భగవద్గీత బోధించారు. చరఖాపై తాను నూలు వడుకుతూ ఇతరులను కూడా అలా చేయమని ప్రోత్సహించే వారు. సామాజిక నాయకత్వానికి గుర్తింపుగా రామన్ మెగసెసే అవార్డు పొందిన తొలి వ్యక్తి వినోబా భావే. ఆయనకు సంస్కృతం, కన్నడ, ఉర్దూ, మరాఠీ సహా 7 భాషలపై అవగాహన ఉంది. ఆత్మ నియంత్రణ చేసుకున్న ఏ వ్యక్తి అయినా ప్రపంచాన్ని నియంత్రించగలడని ఆయన చెప్పారు.

వినోబాజీ పిలుపు మేరకు 100 ఎకరాలు విరాళంగా ఇచ్చిన మొదటి వ్యక్తి పోచంపల్లికి చెందిన శ్రీ వెదిరే రాంచంద్రా రెడ్డి. వినోబా సర్వోదయ ఉద్యమం, గ్రామ్ దాన్ కార్యక్రమం గాంధీజీ ప్రతిపాదించిన గ్రామ పునర్నిర్మాణం, గ్రామీణ అభ్యున్నతి సూత్రాలకు సజీవ ఉదాహరణలు. గ్రామాల సామాజిక, ఆర్థిక అభ్యున్నతి కోసం ఏర్పాటు చేసిన సహకార వ్యవస్థ అది.

ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ 2020 సెప్టెంబర్ 11వ తేదీన ఆచార్య వినోబా భావేకు శ్రద్ధాంజలి ఘటిస్తూ "నిన్ను ఎలా పొగడాలో నాకు తెలియడంలేదు. నీ వ్యక్తిత్వం, నీ ప్రేమ, నీ స్వయం విమర్శ నన్ను ఆకర్షిస్తున్నాయి. అందుకే ని విలువను మదింపు చేయడానికి నేను సరైన వాడను కాను" అంటూ 1918లో మహాత్మా గాంధీ ఆయన గురించి రాసిన వాక్యాలు ఉటంకించారు. "మహాత్మా గాంధీ విశ్వాసపాత్రులైన మద్దతుదారుల్లో వినోబా భావే ఒకరు. సామాజిక జీవనం, విద్య, గో రక్షణ రంగాల్లో ఆయన చేసిన అసాధారణమైన సేవ ఇతరులకు ఆదర్శం. ఆయన ప్రసంగాల్లోని ముఖ్యాంశాలు చదవాలని నేను యువతను కోరుతున్నాను" అని ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ అన్నారు.

# యుకె పార్లమెంటుకు ఎన్నికైన తొలి భారతీయుడు దాదాభాయ్ నౌరోజీ



**దాదాభాయ్ నౌరోజీ**
జననం - సెప్టెంబర్ 4, 1825
మరణం - జూన్ 30, 1917

**బాలికల విద్యకు ఆయన గట్టి మద్దతు ఇచ్చారు. 1940లో కేవలం బాలికల కోసం ఆయన ఒక పాఠశాల ప్రారంభించారు. దేశంలోని సాంప్రదాయవాద శక్తుల నుంచి ఆయన తీవ్ర వ్యతిరేకత ఎదుర్కొన్నారు. కాని తన పోరాటాన్ని ఏ నాడూ నీరు గార్చలేదు.**

**1892లో బ్రిటిష్ పార్లమెంటుకు ఎన్నికైన తొలి భారతీయుడు దాదాభాయ్ నౌరోజీ. మహాత్మా గాంధీ జాతీయ స్థాయిలో తిరుగులేని నాయకుడుగా ఎదగడానికి ముందు అత్యంత ప్రముఖ నాయకుడు నౌరోజీ.**

బాలగంగాధర్ తిలక్, గోపాలకృష్ణ గోఖలే, మహాత్మా గాంధీ కూడా ప్రగాఢమైన జాతీయవాది అయిన నౌరోజీ నుంచి రాజకీయాల్లో తొలి పాఠాలు నేర్చుకున్నట్టు విశ్వసిస్తారు. ఆయన భారత జాతీయ కాంగ్రెస్ వ్యవస్థాపక సభ్యుల్లో ఒకరు మాత్రమే కాదు, బ్రిటిష్ పాలనను సవాలు చేసిన, విదేశాల్లో భారత ప్రయోజనాల రక్షణ కోసం కృషి చేసిన ప్రముఖుడు. భారత్ కు స్వరాజ్యం కావాలని కోరిన తొలి వ్యక్తి ఆయన. 1906లో జరిగిన కలకత్తా కాంగ్రెస్ మహా సభల్లో స్వరాజ్ అంటే భారతదేశంలో స్వయంపాలన కాంగ్రెస్ లక్ష్యం అని ప్రకటించిన వ్యక్తి దాదాభాయ్ నౌరోజీ. బ్రిటిషర్లు భారతదేశాన్ని దోచుకుంటున్నారని ఆయన తొలి దశలోనే గుర్తించారు. ఈ దోపిడీని అరికట్టడానికి ఆయన అవిశ్రాంతంగా కృషి చేశారు. భారత పౌరులకు వారు దోపిడీకి ఎలా గురవుతున్నది వివరించేందుకు శ్రమించారు. బ్రిటిషర్ల దోపిడీపై భారత పౌరులను విద్యావంతులను చేయడం లక్ష్యంగా పలు వ్యాసాలు రాశారు. ప్రసంగాలు చేశారు. క్రమంగా రాజకీయాల్లో చురుకైన పాత్ర పోషించారు. ఆయన రాజకీయ క్రియాశీలత భారతదేశానికి నవోదయం అయింది. కులతత్వ, వలసవాద వ్యతిరేక వాదిగా ఆయన ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందారు. 1825 సెప్టెంబర్ 4వ తేదీన పేద పార్శీ కుటుంబంలో జన్మించిన నౌరోజీ చిన్న వయసులోనే ప్రగతిశీల ఆలోచనలు అలవరచుకున్నారు.

బాలికల విద్యకు ఆయన గట్టి మద్దతుదారుడు. 1840లో బాలికల కోసం ఆయన ప్రత్యేక పాఠశాల ప్రారంభించారు. దేశంలోని సాంప్రదాయవాదుల నుంచి గట్టి వ్యతిరేకత ఎదురైనా ఆయన తన సంకల్పాన్ని నీరుగార్చలేదు. ఐదు సంవత్సరాల కాలంలోనే బొంబాయి బాలికల పాఠశాల అత్యధిక విద్యార్థుల నమోదును సాధించి ఆయన సంకల్పానికి మరింత బలం చేకూర్చింది. ఆయన లింగసమానత్వాన్ని డిమాండు చేశారు. మహిళలు, పురుషులకు సమాన చట్టాలుండాలని వాదించారు. భారత్ పై బ్రిటిష్ ఆర్థిక దోపిడీపై ఆయన చేసిన పరిశోధన ప్రముఖమైనదిగా నిలిచిపోయింది. భారతదేశం నుంచి బ్రిటన్ కు "సంపద తరలింపే" భారతదేశ పేదరికానికి ప్రధాన కారణమని "పోవర్టీ అండ్ అన్ బ్రిటిష్ రూల్ ఇన్ ఇండియా" అనే పుస్తకంలో ఆయన నొక్కి చెప్పారు. ఆయనను "భారతదేశానికి చెందిన గౌరవనీయుడైన వృద్ధుడు"గా కూడా ఎంతో ఆదరంగా పిలిచే వారు. "పిల్లవాడు తండ్రి వైపు ఎలా చూస్తారో భారతీయులు మీ వైపు అలాగే చూస్తారు. భారతదేశంలో మీ పట్ల గల వాస్తవ సెంటిమెంట్ ఇదే" అని మహాత్మాగాంధీ ఆయనకు రాసిన ఒక లేఖలో చేసిన ప్రస్తావనే దేశ స్వాతంత్ర్యానికి ఆయన అందించిన అద్భుతమైన సేవకు గుర్తింపు. ఈ మహోన్నత దేశం ఆయనను అంత గౌరవించడానికి ఇదే కారణం.

# అంకిత భావం గల దేశభక్తుడు గోవింద్ వల్లభ్ పంత్

**రెండో ప్రపంచ యుద్ధ కాలంలో మహాత్మా గాంధీ, సుభాష్ చంద్ర బోస్ వర్గాలు రెండింటి మధ్య రాజీకి పంత్ మధ్యవర్తిత్వం చేయడానికి ప్రయత్నించారని చెబుతూ ఉంటారు.**



**గోవింద్ వల్లభ్ పంత్**
జననం - సెప్టెంబర్ 10, 1887
మరణం - మార్చి 7, 1961

దేశ స్వాతంత్ర్యం కోసం వెన్ను చూపని పోరాటం సాగించడమే కాదు, ప్రజల మనసుల్లో విప్లవ భావం ప్రజ్వరిల్లింపచేసిన ఎందరో యోధులున్నారు. భారత స్వాతంత్ర్య పోరాటంలో ఉన్నత స్థానంలో నిలిచిన అలాంటి నాయకుల్లో భారతరత్న గోవింద్ వల్లభ్ పంత్ ఒకరు. ప్రస్తుతం ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని అల్మోరాలో పంత్ 1887 సెప్టెంబర్ 10వ తేదీన జన్మించారు. ఆయన అలహాబాద్ విశ్వవిద్యాలయానికి చెందిన మురీ కాలేజిలో న్యాయశాస్త్రంలో పట్టా తీసుకున్నారు. విద్యలో అద్భుత ప్రతిభ కనబరిచినందుకు ఆయన లుమ్స్ డెన్ మెడల్ కూడా బహుమతిగా పొందారు. కాకోరి కేసులో ఆయన ఒక ప్రముఖ న్యాయవాదిగా గుర్తింపు, పేరు ప్రఖ్యాతులు గడించారు. ఆయన అత్యంత ప్రముఖుడైన స్వాతంత్ర్య సమర యోధుడే కాదు పెద్ద మానవతావాది. ఆయన గోపాలకృష్ణ గోఖలే, మదన్ మోహన్ మాలవీయ ఇద్దరూ ఆదర్శంగా భావించే వారు. వారి నుంచి పొందిన స్ఫూర్తితో 18 సంవత్సరాల చిన్న వయసులోనే భారత జాతీయ కాంగ్రెస్ లో వలంటీర్ గా పని చేశారు. 1921లో ఆయన కాంగ్రెస్ లో చేరి వెంటనే సహాయ నిరాకరణోద్యమంలో పాల్గొనడం ప్రారంభించారు.

మహాత్మాగాంధీ చర్యలతో స్ఫూర్తి పొందిన పంత్ ఉప్పు సత్యాగ్రహం నిర్వహించారు. అందుకు ఆయన 1930లో జైలుపాలయ్యారు. రెండో ప్రపంచ యుద్ధ సమయంలో మహాత్మాగాంధీ, సుభాష్ చంద్ర బోస్ వర్గాల మధ్య సఖ్యత కుదిర్చేందుకు మధ్యవర్తిగా కూడా పంత్ వ్యవహరించినట్టు చెబుతారు. మహాత్మాగాంధీ, ఆయన మద్దతుదారులు ఆ యుద్ధంలో బ్రిటన్ కు మద్దతుగా నిలవాలని వాదించగా సుభాష్ చంద్రబోస్‌వర్గం మాత్రం బ్రిటిష్ రాజ్ అంతానికి పరిస్థితిని ఒక సాధనంగా వాడుకోవాలని వాదించారు. 1942లో క్విట్ ఇండియా తీర్మానంపై సంతకం చేసినందుకు అరెస్టయిన పంత్ 1945 వరకు మూడు సంవత్సరాల పాటు కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ ఇతర సభ్యులతో పాటు అహ్మద్ నగర్ జైలులో గడిపారు. కాని అనారోగ్య కారణాలపై పంత్ విడుదలయ్యారు. భారతరత్న పండిట్ గోవింద్ వల్లభ్ పంత్ యునైటెడ్ ప్రావిన్సుల ప్రెసిడెంట్ గా (1937-1939). ఉత్తరప్రదేశ్ తొలి ముఖ్యమంత్రిగా (1946-1954), కేంద్ర హోం మంత్రిగా (1955-1961) పని చేశారు. ఆయనకు 1957లో దేశంలో అత్యున్నత పౌర పురస్కారం భారతరత్న బహూకరించారు. రాజ్యసభలో నాయకుడుగా కూడా ఆయన పని చేశారు. గొప్ప దేశభక్తుడు, సమర్థుడైన పాలకుడు, అద్భుత వాదనా పటిమ గల వాడు, తార్కికమైన, స్వేచ్ఛావాద ఆలోచనా ధోరణులు గలవాడు అయిన పంత్ జమీందారీ వ్యవస్థ రద్దు, అడవుల సంరక్షణ, మహిళా హక్కులు, ఆర్థిక స్థిరత్వం, సమాజంలో నిరాదరణకు గురవుతున్నవర్గాలకు జీవనోపాధి భద్రత కల్పన వంటి ప్రధాన సంస్కరణలు తీసుకురావడంలో కీలక పాత్ర పోషించారు. ఆ తర్వాత ఆయన కేంద్ర హోం మంత్రిగా కూడా తన బాధ్యతలు ఎంతో సమర్థవంతంగా నిర్వహించారు. భారత పౌరుల ప్రజాస్వామ్య సాధికారతకు ప్రధానంగా కృషి చేశారు. హిందీని జాతీయ భాషగా చేయాలన్న ప్రయత్నాలకు కూడా ఆయన మద్దతు ఇచ్చారు.

**గోపాలకృష్ణ గోఖలే, మదన్ మోహన్ మాలవీయలను తనకు ఆదర్శంగా పంత్ భావించారు. వారి నుంచి స్ఫూర్తిని పొందారు.**

# గాంధీజీ అహింసా సిద్ధాంతం ఆయుధంగా వైకం సత్యాగ్రహాన్ని ముందుకు నడిపిన టికె మాధవన్

**టికె మాధవన్ భారతదేశానికి చెందిన సంఘసంస్కర్తే కాదు, జర్నలిస్టు, విప్లవకారుడు, స్వాతంత్ర్య సమర యోధుడు. గాంధీజీకి గట్టి మద్దతుదారైన ఆయన గాంధీజీ చూపిన అహింసా మార్గం ఆయుధంగా అస్పృశ్యతకు వ్యతిరేకంగా పోరాడి వైకం సత్యాగ్రహాన్ని విజయవంతం చేయడానికి శ్రమించారు. కేరళలోని కార్తిక్ పల్లి లో ఒక సంపన్న కుటుంబంలో 1885 సెప్టెంబర్ 2వ తేదీన ఆయన జన్మించారు. ఆయనను ప్రజలు ఎంతో ఆదరంగా టికె అని పిలుచుకునే వారు.**



**టికె మాధవన్**

జననం - సెప్టెంబర్ 2, 1885

మరణం - ఏప్రిల్ 27, 1930

**తాను వైకం వెళ్లడానికి ఆయన మహాత్మాగాంధీ సహాయం కోరి అంగీకరింపచేశారు. కేరళలో వెనుకబడిన తరగతుల వారి పోరాటమే వైకం సత్యాగ్రహం.**

మాధవన్ తండ్రి పేరు కేశవన్ చన్నార్ కాగా తల్లి పేరు ఉమ్మిని అమ్మ. దేశ స్వాతంత్ర్యోద్యమం ఒక రాజకీయ పోరాటమే కాదు, జాతి పునరుజ్జీవం, సామాజిక-సాంస్కృతిక చైతన్య ఉద్యమం. ఇలాంటి వాతావరణంలో అస్పృశ్యత దురాచారానికి వ్యతిరేకంగా మాధవన్ వైకం సత్యాగ్రహం (1924-25) ప్రారంభించారు. కేరళలోని తిరునల్వేలిలో ఆయన మహాత్మాగాంధీని కలిశారు.

వైకం వెళ్లడానికి ఆయన మహాత్మాగాంధీ సహాయం కోరడమే కాకుండా అందుకు ఆయనను అంగీకరింపచేశారు. కేరళలో బలహీన వర్గాల పోరాటమే వైకం సత్యాగ్రహం. దక్షిణ కేరళలోని ఓ చిన్న పట్టణంలో దేవాలయ వీధుల్లో నడిచేందుకు తమకు గల హక్కు కోసం బలహీనవర్గాల వారు పోరాటం సాగించారు. టికె మాధవన్ గట్టిగా పట్టు పట్టడం వల్లనే మహాత్మాగాంధీ వైకం ఉద్యమాన్ని భారత జాతీయ కాంగ్రెస్ అజెండాలో చేర్చి దానికి వ్యక్తిగతంగా మద్దతు ఇవ్వడం కూడా సాధ్యమయింది. వైకం సత్యాగ్రహంలో పాల్గొన్నందుకు మాధవన్ 1924లో అరెస్టయ్యారు. ఆయనతో పాటు ఎందరో సత్యాగ్రహులు కూడా అరెస్టు కావడంతో దేశం నలుమూలల నుంచి సత్యాగ్రహులు ఆ పోరాటానికి మద్దతు పలికేందుకు వైకం తరలి వచ్చారు. దేశం మొత్తంలో వైకం సమస్య చర్చనీయాంశం అయింది. ఆ పోరాటానికి మద్దతు పలికేందుకు దూర ప్రాంతాల వారు కూడా తరలిరావడం ప్రారంభించారు. ఎట్టకేలకు 1925 మార్చిలో గాంధీజీ నాయకత్వంలో ట్రావెంకోర్ రాణికి, నిరసనకారులకు మధ్య ఒక అంగీకారం కుదిరింది. వాస్తవానికి మాధవన్ నిపుణుడైన ఒక నాయకుడు, గొప్ప వక్త, రచయిత. తన భావాలను సుస్పష్టంగా తెలియచేయగల చతురుడు.

ప్రజలకు వారి హక్కులపై చైతన్యం కలిగించేందుకు దేశాభిమాని పేరిట ఆయన ఒక వార్తాపత్రిక ప్రారంభించారు. 1925 జరిగిన కాన్పూర్ కాంగ్రెస్ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. చెట్టికులంగరలో ఆయన గౌరవార్థం ఒక స్మారకం నిర్మించారు. 1964లో నంగైర్ కులంగరలో ఆయన పేరు మీద ఒక కళాశాల కూడా ప్రారంభించారు. ■

# చారిత్రక స్థాయిని దాటిన కోవిడ్ 19 వ్యాక్సినేషన్

ప్రపంచ స్థాయి కోవిడ్ మహమ్మారి నుంచి మనని కాపాడే సమర్థవంతమైన మార్గం వ్యాక్సినేషన్. దీన్ని గుర్తించిన భారత ప్రభుత్వం పరీక్ష చేయడం, గుర్తించడం, చికిత్స చేయడం (టెస్ట్, ట్రేస్, ట్రీట్ మెంట్) మంత్రంతో పాటుగా ప్రపంచంలోని అతి పెద్ద వ్యాక్సినేషన్ కార్యక్రమం ద్వారా ప్రతీ ఒక్కరూ వ్యాక్సినేషన్ చేయించుకోవాలని ఒత్తిడి చేస్తోంది. ఇప్పటికే మొత్తం కోవిడ్-19 వ్యాక్సినేషన్ కవరేజి చారిత్రక గరిష్ఠ సంఖ్య 58 కోట్లు దాటింది. ఈ వ్యాక్సినేషన్ కార్యక్రమంలో దేశం కొత్త శిఖరాలను చేరుతోంది.




**కోవిడ్-19పై పోరాటం ఇప్పటికీ అసంపూర్తిగానే ఉంది. దీన్ని గుర్తించిన కేంద్రప్రభుత్వం కోవిడ్ నిబంధనావళిని కఠినంగా పాటిస్తూనే జాతీయ స్థాయి టీకా ఉద్యమంలో భాగంగా రాష్ట్రప్రభుత్వాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు ఉచితంగా కోవిడ్ వ్యాక్సిన్లు అందిస్తోంది. మన దేశవాసులు, శాస్త్రవేత్తలు, ఎంటర్ ప్రెన్యూర్ల బలం, దృఢవైఖరితోనేఈ వ్యాక్సినేషన్ కార్యక్రమం సాధ్యమయింది. కోవిన్ వంటి ఆన్ లైన్ పోర్టల్లు, డిజిటల్ సర్టిఫికెట్ల జారీ వ్యవస్థ ప్రపంచం మొత్తాన్ని ఆకర్షిస్తున్నాయి. కోవిడ్ మహమ్మారి కాలంలో భారతీయులు ప్రదర్శించిన ఓర్పు, దృఢవైఖరిని ఆగస్టు 15వ తేదీన ఎర్రకోట బురుజుల నుంచి చేసిన ప్రసంగంలో ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ప్రశంసించారు.**

**58** కోట్లు - ఆగస్టు 23వ తేదీ నాటికి ఇచ్చిన మొత్తం వ్యాక్సినేషన్ డోసులు





“

మన శాస్త్రవేత్తలు, ఎంటర్ ప్రెన్యూర్లు ప్రదర్శించిన శక్తి ఫలితంగానే ఈ రోజున వ్యాక్సిన్ కోసం ఏ ఇతర దేశం మీద ఆధారపడే అవసరం లేకుండా పోయింది. భారతదేశానికి సొంత వ్యాక్సిన్ లేకపోయి ఉంటే ఏం జరిగి ఉండేదో ఒక్క క్షణం ఊహించుకోండి, ఆలోచించండి. పోలియో వ్యాక్సిన్ రావడానికి ఎన్ని సంవత్సరాలు పట్టింది?

- శ్రీ నరేంద్రమోదీ, ప్రధానమంత్రి

## ఈ రోజు దేశంలో వ్యాక్సినేషన్ చేయించుకునేందుకు విదేశీయులూ అర్హులే

కోవిడ్-19 నుంచి అందరికీ రక్షణ కల్పించాలనే చారిత్రకమైన చొరవతో కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ దేశంలో నివశిస్తున్న విదేశీ జాతీయులందరూ కోవిన్ పోర్టల్ లో కోవిడ్-19 వ్యాక్సిన్ వేయించుకోవడానికి రిజిస్టర్ చేసుకునేందుకు అనుమతించాలని నిర్ణయించింది. కోవిన్ పోర్టల్ లో రిజిస్టర్ చేసుకునేందుకు విదేశీయులు తమ పాస్ పోర్ట్ ను గుర్తింపుగా చూపవచ్చు. ఈ చొరవతో భారతదేశంలో నివశిస్తున్న విదేశీ జాతీయుల భద్రతకు హామీ లభిస్తుంది. అంతే కాదు, దేశంలో వ్యాక్సినేషన్ పొందని వారికి ఈ వ్యాధి వ్యాప్తిని అదుపు చేయడానికి కూడా సహాయకారి అవుతుంది. కోవిడ్-19 వైరస్ మరింత వ్యాప్తి చెందడం నుంచి కూడా సంపూర్ణ రక్షణ లభిస్తుంది.

వాస్తవానికి భారతదేశంలో ప్రత్యేకించి మెట్రోపాలిటన్ ప్రాంతాల్లో భారీ సంఖ్యలో విదేశీ జాతీయులు నివశిస్తున్నారు. దీని వల్ల కోవిడ్-19 వ్యాప్తి అవకాశాలు కూడా అధికంగానే ఉంటాయి. ఇన్ఫెక్షన్ వ్యాప్తి ప్రమాదాన్ని పరిగణనలోకి తీసుకునే అర్హులైన వారందరికీ వ్యాక్సినేషన్ చేయించడం తప్పనిసరి అయింది.

## స్వైన్ ఫ్లూ కోవిడ్ గా భావించవద్దు

నేడు జ్వరం, శ్వాస తీసుకోవడంలో కష్టం, తలనొప్పి వంటి కోవిడ్ తరహా లక్షణాలతో చాలా కేసులు వస్తున్నాయి. వైద్య పరీక్షల్లో కరోనా నెగెటివ్ అని వస్తోంది. అలాంటి రోగులు కోవిడ్ కు బదులు స్వైన్ ఫ్లూ లక్షణాలు కలిగి ఉండవచ్చు. అలాంటి సందర్భంలో రోగులు భయపడి పరీక్షలు చేయించుకోవద్దు. వాస్తవానికి కోవిడ్, స్వైన్ ఫ్లూ రెండూ ఒక వ్యక్తి నుంచి మరొకరికి వ్యాపించేవే. అందువల్ల అలాంటి వ్యాప్తిని అరికట్టాలంటే ప్రతీ ఒక్కరూ ఇన్ఫెక్షన్ గల వ్యక్తికి దూరంగా ఉండడం, రక్షణకు మాస్క్ ధరించడం తప్పనిసరి. ■



**ప్రధాన మంత్రి కార్యాలయం** @PMOIndia

కరోనా రెండవ వేవ్ సమయంలో ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం తీసుకున్న పటిష్టమైన చర్యల వల్ల కరోనా వ్యాప్తిని నిరోధించగలిగారు. వారణాసిలో, రాష్ట్రంలోని మిగతా ప్రాంతాలలో ఇందుకు కృషి చేసిన వారిని అభినందిస్తున్నాను.



**రక్షణ మంత్రి కార్యాలయం** RMO India

దేశాన్ని అత్యంత శక్తిశాలిగా తీర్చిదిద్దాలని సంకల్పించాము. భారత్ ముందుగా ఏ దేశం పైనా యుద్ధం ప్రకటించదు, కానీ మన జోలికి వచ్చే ఏ దేశమైనా, తగిన సమాధానం ఇచ్చే శక్తి కలిగి ఉంది.



**అమిత్ షా** @AmitShah

ప్రధాని నేతృత్వంలో దేశ ప్రగతి కొత్త పుంతలు తొక్కుతోంది. దేశ ప్రజలందరూ ప్రగతి ఫలాలను అనుభవిస్తున్నారు. స్వాతంత్ర్య అమృత మహోత్సవాలు జరుపుకొంటున్న వేళ, అందరం కలిసి ప్రధాని మోదీ స్వప్నమైన 'ఆత్మనిర్భర్ భారత్' కోసం కృషి చేద్దాము.



**నితిన్ గడ్కరీ** @nitin_gadkari

ప్రధాన మంత్రి దేశ ఆర్థిక ప్రగతికి తీసుకొనే చర్యలలో భాగంగా కాలం చెల్లిన వాహనాలకు సంబంధించిన ఒక విధానాన్ని ప్రవేశపెడుతున్నాము. దీనివల్ల ఆటోమొబైల్ పరిశ్రమలో లక్షల మంది ఉపాధి పొందుతారు.



**డాక్టర్ ఎస్. జై శంకర్** @Dr...

మొదటిసారిగా భారత ప్రధాని అధ్యక్షతన తీర ప్రాంతాల భద్రతకు సంబంధించి ఐక్యరాజ్య సమితిలో చర్చ జరిగింది. రెండు దేశాల అధ్యక్షులూ, ఒక దేశ ప్రధాని, పది మంది మంత్రులు ఇందులో పాల్గొన్నారు.



**భూపేందర్ యాదవ్** @byadav...

మోదీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 127 రాజ్యాంగ సవరణ బిల్లు అందరికీ సామాజిక, ఆర్థిక, రాజకీయ సమానత్వాన్ని కల్పిస్తుంది. రాజ్యాంగ నిర్మాతలు ఈ విధమైన సమానత్వాన్నే కోరుకున్నారు.

# PM spells out vision for Independent India@100

**HT Correspondent**
letters@hindustantimes.com

**NEW DELHI:** In a speech that began with an acknowledgment of the contribution of India's freedom fighters including Jawaharlal Nehru, outlined recent steps India had taken to ensure the "ease of living" and "ease of doing business", highlighted current governance challenges including the pandemic and the climate crisis, and laid out a future vision for India at 100 in 2047, Prime Minister Narendra Modi said that no obstacle could stop the country from achieving its dreams in the 21st century and declared that India now has the political will to undertake major reforms. Importantly, he said everyone has to do their bit to achieve all this, adding "sabka prayas" (everyone's effort) to his government's slogan.

Addressing the nation from the ramparts of the Red Fort on India's 75th Independence Day, PM Modi unveiled a national blueprint with limited State interference in the everyday life of citizens; a focus on small farmers and rural economy; energy independence with the announcement of a National Hydrogen Mission; a boost to manufacturing, technology, infrastructure and start-ups; employment generation for the young with a ₹100 lakh crore PM Gati Shakti master plan; equity for women and vulnerable sections of society; and balanced regional development with a focus on Jammu and Kashmir, Ladakh and the Northeast.

In a reference to national

continued on →13



Prime Minister Narendra Modi inspects a guard of honour at Red Fort on Sunday. ANI

India doesn't need to be dependent on others for vaccines. Imagine what would have happened if India didn't have its own vaccine?

India's east, Northeast, Jammu and Kashmir, Ladakh, coastal areas, the tribal belt will become the basis of India's development...

{ 'AZADI KA AMRIT MAHOTSAV' }

# 75 new Vande Bharat trains to connect all parts of India: PM

**HT Correspondent**
letters@hindustantimes.com

**NEW DELHI:** Prime Minister Narendra Modi on Sunday announced that 75 new Vande Bharat Express trains will be launched to connect different parts of the country in 75 weeks to mark the ongoing 'Azadi ka Amrit Mahotsav.'

"...The country has resolved that 75 Vande Bharat trains will be connecting every corner of the country in 75 weeks of Amrit Mahotsav of Independence," he told the crowd during his Independence Day speech from the ramparts of the Red Fort.

The Indian Railways had floated a revised tender in September last year for procuring 44 semi-high speed Vande Bharat trains from companies registered only in India. The government had earlier scrapped three global tenders for the ambitious project.

Hyderabad-based engineering firm Medha, which in February secured the contract to supply the electrical systems for the 44 trains, has now been told to advance its production plan so that at least two prototypes can be rolled out by next March following all trials.

The indigenous semi-high speed train set, also known as Train 18, is being given a boost with the Railways gearing to roll out at least 10 of them, linking around 40 cities by August 2022, according to officials aware of the development.

The maiden run of a Vande Bharat train was flagged off by Modi on the New Delhi-Varanasi route on February 15, 2019. The second such train service between New Delhi and Shri Mata Vaishnodevi Katra was flagged off by Union home minister Amit Shah on October 3 in the same year.

Besides this, the Prime Minister also talked about boosting rail connectivity in the northeast region, saying it is significant for the entire country. "Today, we are in the process of writing a new history as far as connectivity to the northeast is concerned. This connectivity is both between hearts and infrastructure. Very soon the job of connecting the capital cities of the northeastern states by rail will be completed," Modi said.

As of today, except Sikkim, all northeastern states are connected to the rail network. The capital cities of Assam, Tripura and Arunachal Pradesh are already connected, while the work to link the capital cities of Manipur, Mizoram, Nagaland and Meghalaya is underway.

Referring to the regional connectivity scheme in the aviation sector, Modi said it is unprecedented the way UDAN scheme was connecting far-flung areas of the country and the speed at which new airports are being built.

(With agency inputs)



PM Narendra Modi flags off Vande Bharat Express at New Delhi Railway Station on February 15, 2019. SANJEEV VERMA/HT PHOTO

# 'India only G20 nation to meet climate goals'

**Jayashree Nandi**
letters@hindustantimes.com

**NEW DELHI:** Prime Minister Narendra Modi on Sunday announced that India has already installed 100 GW of renewable energy, adding that India is the only country among G20 nations that is progressing rapidly to meet its climate goals.

India has a target of achieving 40% of electric power installed capacity from non-fossil fuel sources by 2030 in its nationally determined contribution under the Paris Agreement. One of the means to achieve the target is installing 175 GW of renewable energy by 2022.

"Today, India is the only country in the group of G20 countries, which is moving fast towards achieving its climate goals. India has set a target of 450 GW of renewable energy by the end of this decade - 450 GW by 2030. Of this, the target of 100 GW has been achieved by India ahead of schedule," Modi said.



A farmer works near solar panels installed in the field to help pump water for irrigation purposes, in Gujarat's Dhundi. AFP

reduced by 24% between 2005 and 2016. India is therefore on track to meet its voluntary declaration to reduce the emission intensity of GDP by 20-25% from 2005 levels by 2020.

"India's annual renewable energy addition has been exceeding that of coal based thermal power since 2017 and in the last six years, India's installed renewable energy tweeted on Thursday.

During his speech PM Modi said Railways already has a target of becoming a net-zero emission sector by 2030. "We are giving equal emphasis to environmental security as to national security....," PM Modi said. "We should realise that India is not energy independent. It spends over ₹12 lakh crores on importing energy. As we celebrate 75

# Modi sees Amrit Kaal in 25 years

## Moots ambitious growth plan till 2047

DC CORRESPONDENT
with agency inputs
NEW DELHI, AUG. 15

In his eighth consecutive Independence Day address to the nation from the ramparts of the historic Red Fort, Prime Minister Narendra Modi on Sunday proposed an ambitious development plan for the country for the next 25 years till India's centenary of Independence in 2047, terming it as 'Amrit Kaal' (a period for emancipation), and announced a slew of development programmes, including a landmark ₹100 lakh crore 'Gati Shakti' initiative to boost



Prime Minister Narendra Modi addresses the nation from the Red Fort on Sunday. —PTI

by praising India's athletes who took part in the Tokyo Olympics and were in attendance at Red Fort, freedom fighters and all those who helped the country in its fight against coronavirus

remember our great freedom fighters... The athletes who have made us proud at the Tokyo Olympics are here amongst us today. I urge the nation to applaud their achievement today. They have not only won our hearts but also inspired future generations," Modi said.

During his nearly 90-minute speech, Mr Modi outlined the roadmap for a new and assertive India and added weight to his oft-quoted slogan "Sabka Saath, Sabka Vikas", by adding a new call -- "Sabka Prayas" (everyone's effort), saying this would be very important for the achievement of all

■ Major brands now making in India

# Mobile exports now worth $3 billion: PM

**New Delhi, Aug. 15:** India used to import mobile phones worth $8 billion seven years ago and now the country is exporting such devices worth $3 billion while reducing imports significantly, Prime Minister Narendra Modi said on Sunday.

Addressing the nation



RNI No. :
DELTEL/2020/78829
September: 1-15, 2021

న్యూ ఇండియా సమాచార్ పక్షపత్రిక

RNI Registered No DELTEL/2020/78829, Delhi Postal License No DL(S)-1/3546/2020-22, WPP NO U (S)-94/2020-22, posting at BPC, Meghdoot Bhawan, New Delhi - 110 001 on 26-30 advance Fortnightly (Publishing Date August 23, 2021, Pages - 56)

# ప్రాచ్యం, పాశ్చాత్యం కలిసిన రోజు

## స్వామి వివేకానంద చికాగో ప్రసంగం 128వ వార్షికోత్సవ స్మృతికి ఘన నివాళి



సమున్నతమైన భారతీయ సంస్కృతిని ప్రపంచ మత సమ్మేళనంలో స్వామి వివేకానంద యావత్ ప్రపంచానికి చాటి చెప్పిన 1893 సెప్టెంబర్ 11 భారత చరిత్రలో సువర్ణాక్షర లిఖితమైన రోజు. మహోన్నతమైన భారతీయ సంస్కృతితత్వశాస్త్రం ప్రపంచానికి పరిచయం అయిన రోజు అది. చికాగోలో జరిగిన ఆ మత సమ్మేళనంలో స్వామి వివేకానంద భారత వేద తత్వాన్ని ప్రపంచానికి వివరించారు. భారతదేశ సుసంపన్న చారిత్రక వైభవం, అసాధారణ సామర్థ్యం గురించి ప్రపంచ ప్రజలకు గుర్తు చేశారు. మనం కోల్పోయిన విశ్వాసం, ఆత్మ గౌరవాన్ని ఆయన పునరుద్ధరించారు. ఆయన ప్రపంచ మత సమ్మేళనంపై చెరగని ముద్ర వేయడమే కాదు, భారతదేశ స్వాతంత్ర్యోద్యమాన్నిపునరుజ్జీవింపచేసి కొత్త జీవం పోశారు.

"ప్రపంచానికి సహనాన్ని బోధించి సర్వ ఆమోదనీయత సాధించిన మతానికి చెందిన వాడను కావడాన్ని నేను గర్వంగా భావిస్తున్నాను. మేం కేవలం సార్వజనీన సహనం సూత్రాన్ని బోధించడమే కాదు, మతాన్ని వాస్తవంగా అంగీకరిస్తాం" అని స్వామి వివేకానంద చారిత్రక చికాగో ప్రసంగంలో అన్నారు.

> మేం చేయగలం, మాకు ఆ సామర్థ్యం ఉంది - ఈ భావంతోనే ఆయన దేశ ప్రజలను మేల్కొలిపారు. అదే ఆత్మవిశ్వాసం. ఆ యువ సన్యాసిలోని ప్రతీ రక్తపు బొట్టులో ఉన్న విశ్వాసం. అదే ఆత్మవిశ్వాసాన్ని ఆయన దేశానికి తీసుకువచ్చారు. "మిమ్మల్ని మీరు విశ్వసించండి, దేశాన్ని ప్రేమించండి" అన్నదే ఆయన మంత్రం. స్వామి వివేకానందుని ఈ భవిష్యత్ దృక్కోణం ఆదర్శంగా తీసుకుని దేశం సంపూర్ణ ఆత్మ విశ్వాసంతో ముందుకు సాగుతోంది. మనని మనం నమ్మి శ్రమించి పని చేయగలిగిన నాడు మనం సాధించలేనిది ఏముంటుంది? స్వామి వివేకానందుడు అందించిన స్ఫూర్తితో మనం నవ భారతాన్ని నిర్మించాలి.
>
> **- ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ**

**Editor**
**Jaideep Bhatnagar**,
Principal Director General,
Press Information Bureau, New Delhi

**Published & Printed by:**
**Satyendra Prakash**, Principal Director General, BOC on behalf of Bureau of Outreach and Communication

**Published from**
**Room No–278, Bureau of Outreach and Communication, 2nd Floor, Soochna Bhawan, New Delhi -110003**

**Printed at Address:** Infinity Advertising Services Pvt. Ltd. FBD-one Corporate Park, 10th Floor, New Delhi- Faridabad Border, NH-1, Faridabad- 121003 (Haryana)

Telugu Vol. 2
Issue 5